Standard - 6 పాఠము - 1.

# దావీదు మరియు గొల్యాతు [I సమూ 17:1-54]

**I. కంఠత వాక్యము:**

**కీర్తనలు 18:17,18**:- బలవంతులగు పగవారు నన్ను ద్వేసించువారు నా కంటే బలిష్టులైయుండగా వారి వశమునుండి ఆయన నన్ను రక్షించెను.ఆపత్కాలమందు వారు నామీదికి రాగా, యెహోవా నన్ను ఆదుకొనెను.

**II. జతపరచుము:**

1. గొల్యాతు - ఫిలిష్తీయుడు [I సమూ 17:4]
2. గొల్యాతు - గాతువాడైన [I సమూ 17:4]
3. యెష్షయి - ఎఫ్రాతీయుడు [I సమూ 17:12]
4. యెష్షయి - ముసలివాడు [I సమూ 17:12]
5. ఇశ్రాయేలీయులు - జీవముగల దేవుని సైన్యము[I సమూ 17:26]
6. ఫిలిష్తీయుడు - సున్నతిలేనివాడు [I సమూ 17:26]
7. దావీదు - ఐదు నున్నని రాళ్లు [I సమూ 17:40]

**III. ఖాళీలను పూర్తిచేయుము:**

1. ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులకు విరోధముగా యుద్ధము చేయుటకు శోకోలో కూడి ____________దగ్గర దిగిరి. [ఏఫెస్ధమ్మీము]
2. ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులకు విరోధముగా యుద్ధము ఛేయుటకు ________________ దిగి యుద్ధపంక్తులు తీర్చిరి. [ఏలా లోయలో]
3. ఫిలిష్తీయుడైన గొల్యాతు __________ దినములు తన్నుతాను అగపరచుకొనుచు వచ్చెను [నలువది]
4. దావీదుయొక్క పెద్దన్న__________________ .. [ఏలీయాబు]
5. దావీదు తన తండ్రియొక్క గొర్రెలను కాయుచుండగా ___________________ను ____________________యును వచ్చెను. [సింహము, ఎలుగుబంటి]

6. యెహోవా _________ చేతను, ఈటె చేతను రక్షించువాడు కాడు. [కత్తి]

7. ____________ యెహోవాదే. [యుద్ధము]

**IV. ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము:**

1. ఇశ్రాయేలీయుల సైన్యమును నింధించిన ఫిలిష్తీయుని పేరేమి?

   గొల్యాతు. [I సమూ 17:4]

2. గొల్యాతు ఎత్తు ఎంత?

   ఆరుమూరల జానెడు. [I సమూ 17:4]

3. దావీదును దేనికొరకు దండులోనున్న సహోదరుల యుద్దకు యెష్షయి పంపెను?

   క్షేమ సంగతులు తెలుసుకొనుటకు [I సమూ 17:8]

4. దావీదు రాయి యొకటి తీసి వడిసెలలో పెట్టి గొల్యాతును ఏ స్థలమందు కొట్టెను?

   నుదుట [I సమూ 17:49]

5. దావీదు గొల్యాతు తలను తెగవేసి ఎచ్చటికి తీసుకొని వచ్చెను?

   యెరుషలేము [I సమూ 17:54]

**V. ఎవరు? ఎవరితో చెప్పిరి?**

1. [a] "యుద్ధ పంక్తులు తీర్చుటకై మీరెందుకు బయలుదేరి వచ్చితిరి?"

   [b] "నేను ఫిలిష్తీయుడనుకానా? మీరు సౌలు దాసులుకారా? మీ పక్షమున యొకనిని ఏర్పరచుకొని అతనిని నా యొద్దకు పంపుడి"

   [c] "అతడు నాతో పోట్లాడి నన్ను చంపినయెడల మేము మీకు దాసులమగుదుము. నేనతనిజయించి చంపినయెడల మీరు మాకు దాసులై మాకు దాస్యము చేయుదురు"

   [d] "ఈ దినమున నేను ఇశ్రాయేలీయుల సైన్యములను తిరస్కరించుచున్నాను"

   [e] "ఒకని నియమించినయెడల వాడును నేనును పోట్లాడుదుము" [I సమూ 17:8,9,10]

   **ఎవరు** : ఫిలిష్తీయుడైన గొల్యాతు **ఎవరితో** :ఇశ్రాయేలీయుల సైన్యమును చూచి

2. ఈ ఫిలిష్తీయుని చంపి ఇశ్రాయేలీయునుండి ఈ నింద తొలగించిన వానికి బహుమతి ఏమి ఇవ్వబడును? [I సమూ 17:26]

   **ఎవరు** : దావీదు **ఎవరితో** : తన యొద్ద నిలచియున్న ఇశ్రాయేలీయులతో

3. [a] "నీవిక్కడికెందుకు వచ్చితివి?"

[b] "అరణ్యములోని ఆ చిన్న గొర్రె మందను  ఎవరి వశము చేసితివి?"

[c] "నీ గర్వమును నీ హృదయపు చెడుతనమును నేనెరుగుదును. యుద్ధము చూచుటకేగదా నీవు వచ్చితివి." [I సమూ 17:28] **ఎవరు** : దావీదు పెద్దన్నయగు ఏలీయాబు **ఎవరితో** : దావీదుతో

4. "నేనేమి చేసితిని? మాటమాత్రము పలికితిని"[I సమూ 17:29]

**ఎవరు** : దావీదు **ఎవరితో** : తన పెద్దన్నయైన ఏలీయాబుతో

5. ఈ ఫిలిష్తీయునిబట్టి ఎవరి మనస్సును క్రుంగ నిముత్తములేదు. మీ దాసుడైన నేను వానితో పోట్లాడుదును" [I సమూ 17:32]

**ఎవరు** : దావీదు **ఎవరితో** : సౌలుతో

6. "ఈ ఫిలిష్తీయుని ఎదుర్కొని వానితో పోట్లాడుటకు నీకు బలము చాలదు. నీవు బాలుడవు. వాడు బాల్యమునుండి యుద్ధాభ్యాసము చేసినవాడు" [I సమూ 17:33]

**ఎవరు** : సౌలు **ఎవరితో** : దావీదుతో

7. "మీ దాసుడనైన నేను  ఆ సింహమును ఎలుగుబంటిని చంపితినే"

"ఈ సున్నతిలేని ఫిలిష్తీయుడు వాటిలో ఒకదానివలె అగును"

"సిహముయొక్క బలమునుండియు, ఎలుగబంటియొక్క బలమునుండియు నన్ను రక్షించిన యెహోవా ఈ ఫిలిష్తీయుని చేతిలోనుండియు నన్ను విడిపించును" [I సమూ 17:36, 37]

**ఎవరు** : దావీదు **ఎవరితో** : సౌలుతో

8. "పొమ్ము, యెహోవా నీకు తోడుగానుండును గాక" [I సమూ 17:37]

**ఎవరు** : సౌలు **ఎవరితో** : దావీదుతో

9. "కర్ర తీసుకొని నీవు నా మీదికి వచ్చుచున్నావే, నేను కుక్కనా?"

"నా దగ్గరకు రమ్ము, నీ మాంసము ఆకాశపక్షులకును భూమృగములకును ఇచ్చివేతును" [I సమూ 17:43,44]

**ఎవరు** : గొల్యాతు **ఎవరితో** : దావీదుతో

10. [a] "నీవు తిరస్కరించిన ఇశ్రాయేలీయుల  సైన్యాధిపతియగు యెహోవా పేరట నేను నీమీదికి  వచ్చుచున్నాను"

[b] "ఈ దినమున యెహోవా నిన్ను నా చేతికి అప్పగించును"

[c] "నీవు కత్తియు ఈటెయు బల్లెమును ధరించుకొని నామీదికి వచ్చుచున్నావు"

[d] "ఇశ్రాయేలీయుల దేవుడున్నాడని లోకనివాసులందరును తెలుసుకొందురు"

[e] "యెహోవా కత్తిచేతను ఈటెచేతను రక్షించువాడుకాడని ఈ దండువారందరు తెలిసికొందురు"

[f] "యుద్ధము యెహోవాదే, ఆయన మిమ్మును మా చేతికి అప్పగించును" [I సమూ 17:46,47]

**ఎవరు** : దావీదు **ఎవరితో** = గొల్యాతుతో

## VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>:

1. యుద్ధవీరుడైన గొల్యాతుతో వచ్చిన ఫిలిష్తీయులు, ఇశ్రాయేలీయులకు విరోధముగా యుద్ధము చేయుటకు ఎచ్చట సమకూడి, ఎచ్చట దండు దిగిరి ?

   ఫిలిష్తీయులు యూదా దేశములోని శోకోలోకూడి ఏఫెస్దమ్మీము దగ్గర దండు దిగిరి. [I సమూ 17:1].

2. సౌలును ఇశ్రాయేలీయులు, ఫిలిష్తీయులతో యుద్ధము చేయుటకు ఎచ్చట దండు దిగిరి ?

   సౌలును ఇశ్రాయేలీయులు ఏలా లోయలో దండు దిగిరి, [I సమూ 17:2]

3. ఇశ్రాయేలీయులకు విరోధముగా యుద్ధమునకు వచ్చిన ఫిలిష్తీయుని పేరేమి ? అతని ఊరు పేరేమి ?

   ఇశ్రాయేలీయులకు విరోధముగా యుద్ధమునకు వచ్చిన ఫిలిష్తీయుడు గొల్యాతు. అతని ఊరు గాతు. [I సమూ 17:4].

4. గొల్యాతుయొక్క మాటలువిని బహుభీతులైనవారెవరు ?

   సౌలును, ఇశ్రాయేలీయులందరును. [I సమూ 17:11]

5. ఫిలిష్తీయులకు విరోధముగా యుద్ధమునకు వెళ్లిన దావీదు సహోదరులు ఎంతమంది ? వారెవరు ?

   ముగ్గురు. ఏలీయాబు, అబీనాదాబు, శమ్మ. [I సమూ 17:13]

6. గొల్యాతు ఇశ్రాయేలీయులను ఎన్ని దినములు నింధించెను ?

   ఉదయము, సాయంత్రమునను నలువది దినములు నింధించెను. [I సమూ 17:16]

7. యెష్షయి దావీదుతో ఏమి ఇచ్చి, దండులోయున్న అతని సహోదరులయొక్క క్షేమములు తెలుసుకొనివచ్చుటకు పంపెను ?

   వేయించిన తూమెడు గోదుమలు, ఫది రొట్టెలను అతని సహోదరులకు ఇవ్వమని, పది జున్ను గడ్డలు సహస్రాధిపతికిచ్చి వారి యొక్క క్షేమ సమాచారములు తెలుసుకొని రమ్మని పంపెను. [I సమూ 17:17,18]

8. యెష్షయి దావీదును ఎందుకు యుద్ధరంగమునకు పంపెను ?

యుద్ధరంగములోయున్న తన సహోదరుల క్షేమ సమాచారము తెలుసుకొని వారియొద్దనుండి ఆనవాలొకటి తీసుకొని వచ్చుటకు యెష్షయి దావీదును పంపెను.. [I సమూ 17:18]

9. దావీదు గొల్యాతుకు విరోధముగా ఏవిధముగా యుద్ధమునకు వెళ్లెను ?

దావీదు తన కర్రను చేతపట్టుకొని యేటి లోయలోనుండి ఐదు నున్నని రాళ్లను ఏరుకొని తన యొద్దనున్న చిక్కములో నుంచుకొని వడిసెల చేత పట్టుకొని గొల్యాతుకు విరోధముగ యుద్ధమునకు వెళ్లెను. [I సమూ 17:40]

10. గొల్యాతు దావీదును తృణీకరించుటకు కారణమేమి

దావీదు ఇతర యుద్ధ వీరులవలె కాక, బాలుడై యెఱ్ఱటివాడును రూపసియై యుండుట చూచి అతని తృణీకరించెను. [I సమూ 17:42]

11. గొల్యాతు మరణించిన తరువాత ఫిలిష్తీయులను తరిమినది ఎవరు ?

ఇశ్రాయేలీయులును యూదావారును ఫిలిష్తీయులను తరిమిరి. [I సమూ 17:52]

12. దావీదు గొల్యాతు తలను, ఆయుధములను ఏమి చేసెను ?

దావీదు గొల్యాతు తలను యెరుషలేముకు తెచ్చెను. ఆయుధములను తన డేరాలో ఉంచుకొనెను. [I సమూ 17:54]

13. దావీదుయొక్క ఏ రెండు గుణములు అతనికి జయమును నిచ్చెను ?

దావీదు యెహోవా కొరకు ఆసక్తి కలిగినవాడుగాను, ఆయనయందు సంపూర్ణ విశ్వాసముగలవాడుగాను ఉండెను. ఈ రెండు గుణములు [స్వభావములు] అతనికి గొల్యాతుపై జయమును ఇచ్చెను. [నీతిబోధ]

**VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. గొల్యాతు ఇశ్రాయేలీయుల సైన్యమును ఏ విధముగా నింధించెను ?

గొల్యాతు ఇశ్రాయేలీయుల సైన్యమును చూచి, యుద్ధపంక్తులు తీర్చుటకై మీరెందుకు బయలుదేరివచ్చితిరి? నేను ఫిలిష్తీయుడను కానా? మీరు సౌలు దాసులుకారా? మీ పక్షమున ఒకనిని ఏర్పరచుకొని నా యుద్ధకు పంపుడి, అతడు నాతో పోట్లాడి నన్ను చంపగలిగిన యెడల మేము మీకు దాసులమగుదుము. నేనతనిని జయించి

చంపినయెడల మీరు మాకు దాసులై మాకు దాస్యము చేయురు అని నింధించెను. [I సమూ 17:8,9]

2. ఫిలిష్తీయుడైన గొల్యాతును చంపి, ఇశ్రాయేలుకు ఏర్పడిన నిందను తొలగింపజేయువానికి ఏమి చేయబడునని రాజైన  సౌలు ప్రకటించెను ? ఇశ్రాయేలు నిందను తొలగించినది ఎవరు ?

   [1]. ఫిలిస్తీయుడైన గొల్యాతును చంపి ఇశ్రాయేలు కు ఏర్పడిన నింద తొలగించిన వానికి రాజు బహుగా ఐశ్వర్యము కలుగజేసి తన కుమార్తెను ఇచ్చి పెండ్లి చేసి వాని తండ్రి ఇంటివారిని ఇశ్రాయేలులో స్వతంత్రులుగా చేయుదునని ప్రకటించెను.

   [2] దావీదు గొల్యాతును చంపి ఇశ్రాయేలుకు ఏర్పడిన నిందను తొలగించెను. [I సమూ 17:25,50]

3. యుద్ధము జరుగు స్థలమునందు జనులతో మాట్లాడుచున్న దావీదును చూచి కోపగించిన పెద్దన్న ఎవరు ? అతడు ఏమి చెప్పెను ?

   [1] దావీదును చూచి కోపగించినది అతని పెద్దన్నయైన ఏలీయాబు.

   [2] ఏలీయాబు దావీదును కోపగించుకొని, నీ విక్కడికెందుకొచ్చితివి ? అరణ్యములోని ఆ చిన్న గొర్రె మందను ఎవరి వశము చేసితివి ? నీ గర్వమును నీ హృదయపు చెడుతనమునునేనెరుగుదును అని చెప్పెను.

**VIII.** <u>**వివరించి వ్రాయుము**</u>:

1. గొల్యాతుయొక్క రూపము, అతని ఆయుధములను గురించి వ్రాయుము.
   గాతువాడైన గొల్యాతు ఆరుమూరల జేనెడు ఎత్తు మనిషి. అతని తలమీద  రాగి శిరస్త్రాణము, యుద్ధ కవచము ధరించియుండెను. ఆ కవచము ఐదు వేల తులముల రాగి యెత్తుగలది. అతని కాళ్లకు రాగి కవచమును అతని బుజముల మధ్యను రాగి బల్లెయొకటి యుండెను.
   అతని ఈటె నేతగాని దోనె అంత పెద్దది. అతని ఈటె కొన ఆరు వందల తులముల ఇనుము ఎత్తుగలది. ఒకడు డాలును మోయుచు అతని ముందర పోవుచుండెను. [I సమూ 17:4-7]

2. గొల్యాతుతో యుద్ధము చేయుటకు ముందు దావీదునకును, సౌలుకు మధ్య జరిగిన సంభాషణను వ్రాయుము.

దావీదు సౌలును చూచి, ఫిలిష్తీయుడైన గొల్యాతునుబట్టి ఎవరి మనస్సును క్రుంగ నిమిత్తములేదు. మీ దాసుడనైన నేను వానితో పోట్లాడుదును అని చెప్పెను. అందుకు సౌలు, ఈ ఫిలిష్తీయునితో పోట్లాడుటకు నీకు బలము చాలదు. నీవు బాలుడవు, వాడు బాల్యము
నుండి యుద్ధాభ్యాసము చేసినవాదని దావీదుతో అనెను.. అందుకు దావీదు సౌలుతో ఇట్లనెను,  మీ దాసుడనైన నేను నా తండ్రియొక్క గొర్రెలు కాయుచుండగా సింహమును ఎలుగుబంటి వచ్చి మందలోని ఒక గొర్రె పిల్లను ఎత్తుకొనిపోవుచుండగా, నేను దానిని తరిమి చంపి దాని నోటినుండి ఆ గొర్రెను విడిపించితిని. అది నామీదికి రాగా దాని గడ్డము పట్టుకొని దానిని కొట్టి చంపితిని. మీ దాసుడనైన నేను ఆ సింహమును ఎలుగుబంటిని చంపితినే, జీవముగల దేవుని సైన్యములను తిరస్కరించిన ఈ సున్నతిలేని ఫిలిష్తీయుడు వాటిలో ఒకదానివలె అగును. సింహముయొక్క బలమునుండియు ఎలుగుబంటియొక్క బలమునుండియు నన్ను రక్షించిన యెహోవా ఈ ఫిలిష్తీయుని చేతిలోనుండికూడను నన్ను రక్షించునని చెప్పెను.

అందుకు సౌలు, పొమ్ము యెహోవా నీకు తోడుగాయుండునుగాక  అనెను, [I సమూ  172-37]

3. గొల్యాతుతో యుద్ధమునకు బయలుదేరిన దావీదును, సౌలు ఏ విధముగా సిద్ధపరచ ప్రయాసపెడెను ? దానికి దావీదు ఏమి చేసెను ?

సౌలు దావీదును తన యుద్ధ వస్త్రములను ధరింపజేసి, రాగి శిరస్త్రాణమొకటి కట్టి, యుద్ధకవచము తొడిగించెను. తన కత్తి అతనికిచ్చి, అతనిని యుద్ధమునకు పంపుటకు ప్రయాసపడెను. దావీదు సౌలు యొక్క ఆయుధములు ధరించుకొని, అవి వాడుకలేనందున వాటితో నేను వెళ్లలేనని సౌలుతో చెప్పి వాటిని తీసివేసెను. తన కర్రను చేత పట్టుకొని యేటి లోయలోనుండి ఐదు నున్నని రాళ్లను ఏరుకొని తన యొద్దనున్న చిక్కములో నుంచుకొని, వడిసెల చేతపట్టూకొని ఆ ఫిలిష్తీయుని చేరువకు పోయెను. [I సమూ 17:38-40]

4. గొల్యాతుకు, దావీదుకు మధ్య జరిగిన సంభాషణను వివరించుము.

ఫిలిష్తీయుడైన గొల్యాతు దావీదుతో, కర్ర తీసుకొని నీవు నామీదికి వచ్చుచున్నావే, నేను కుక్కనా ? అని దావిదుతో చెప్పి. తన దేవతల పేరట దావీదును శపించెను. నా దగ్గరకు రమ్ము నీ మాంసమును ఆకాశ పక్షులకును భూమృగములకు ఇచ్చివేతునని

దావీదుతో అనగా, దావీదు నీవు కత్తియు ఈటెయు బల్లెమును ధరించుకొని నామీదికి వచ్చుచున్నావు, అయితే నీవు తిరస్కరించిన ఇశ్రాయేలు సైన్యములకు అధిపతియైన యెహోవా పేరట

నేను నీమీదికి వచ్చుచున్నాను. ఈ దినమున యెహోవా నిన్ను నా చేతికి అప్పగించును. నేను నిన్ను చంపి నీతల తెగవేతును. ఇశ్రాయేలీయులలో దేవుడున్నాడని లోకనివాసు లందరు తెలుసుకొనునట్లు నేను ఈ దినమున ఫిలిష్తీయులయొక్క కళేబరములను ఆకాశ పక్షులకును భూమృగములకును ఇత్తును. అప్పుడు యెహోవా కత్తి చేతను ఈటె చేతను రక్షించువాడుకాడని ఈ దండువారందరు తెలుసుకొందురు. యుద్ధము యెహోవాదే. ఆయన మిమ్మును  మా చేతికి అప్పగించుననెను. ఇదే దావీదుకు గొల్యాతుకు మధ్య జరిగిన సంభాషణ. [I సమూ 17:43-47]

5. దావీదుకు గొల్యాతుకు మధ్య జరిగిన యుద్ధమును గూర్చియు, దావీదుయొక్క జయమును గురించి వ్రాయుము. [లేక] గొల్యాతును దావీదు ఏవిధముగా చంపెను ?

గొల్యాతు దావీదును కలియుటకై అతనికి ఎదురుపోగా, దావీదు వానిని ఎదుర్కొనుటకు సైన్యముల తట్టు  త్వరగాపోయి తన సంచిలో చెయ్యివేసి అందులోనుండి రాయి యొకటి తీసి వడిసెలతో విసిరి ఆ ఫిలిష్తీయుని నొదుట కొట్టెను.ఆ రాయి వాని నుదుట చొచ్చినందున వాడు నేలను బోర్లపడెను. దావీదు చేతిలో ఖడ్గములేనందున దావీదు పరుగెత్తిపోయి ఫిలిష్తీయుని మీద నిలుచుండి వాని కత్తివర దూసి దానితో వాని చంపి వాని తలను తెగవేసెను. ఈ విధముగా దావీదు వడిసెలతోను ఒక రాయితోను గొల్యాతును చంపెను. [I సమూ 17:48-50]

**IX.** **<u>నీతిబోధ</u>: దావీదువలె మనముకూడ దేవుని కొరకు ఆసక్తి కలిగియుండి, ఆయనను విశ్వసించినయెడల,  ఆయన మన్ను సమస్తములో జయము ననుగ్రహించును.**

– – – – –

Standard - 6 పాఠము - 2

## దావీదు మరియు యోనాతాను

[I సమూ 18:1-9;  19: 15,18; 20:12-42; 23:15-18; 31:1,2;  II సమూ 1:17-27]

**I.** **<u>కంఠత వాక్యము</u>:**

**II తిమోతి 2:11,12**:- ఈ మాట నమ్మదగినది, ఏదనగా - మనమాయనతో కూడ చనిపోయిన వారమైతే ఆయనతో కూడ బ్రతుకుదుము. సహించినవారమైతే ఆయనతో కూడ ఏలుదుము. ఆయనను ఎరుగమంటే మనలను ఆయన ఎరుగననును.

II. **జతపరచుము:**

| | | | |
|---|---|---|---|
| 1. | అబీనాదాబు | - సౌలు కుమారుడు | [I సమూ 23:16] |
| 2. | యోనాతాను | - సౌలు కుమారుడు | [I సమూ 31:2] |
| 3. | యెల్కీషూవ | - సౌలు కుమారుడు | [I సమూ 31:2] |
| 4. | జీఫు | - అరణ్యము | [I సమూ 23:15] |
| 5. | ఏసెలు | - బండ | [I సమూ 20:19] |
| 6. | పనివాడు | - బాణములు | [I సమూ 20:35,36] |
| 7. | గిల్బోవ | - పర్వతము | [I సమూ 31:1] |
| 8. | యాషూరు | - గ్రంథము | [II సమూ 1:18] |

III. **ఖాళీలను పూర్తిచేయుము**:

1. యోనాతాను హృదయము దావీదు హృదయముతో______________________. వారిరువరు _______________చేసుకొనిరి. [కలిసిపోయెను, నిబంధన]
2. __________ఇశ్రాయేలీయులకు దేవుడైన యెహోవాకు సాక్షి అని దావీదుతో నిబంధన చేసెను .[యోనాతాను]
3 నాటనుండి ____________ దావీదు మీద విషపు చూపు నిలిపెను. [సౌలు]
4. పనివాడు వెళ్లిన వెంటనే దావీదు బయటకు వచ్చి____________మారులు సాష్టాంగ నమస్కారము చేసెను. [మూడు]
5. దావీదు సౌలుయొద్దనుండి పారిపోయి జీఫు అరణ్యములో నివసించునప్పుడు _______________దావీదును సంధించి, దేవునిబట్టి అతనిని బలపరెచెను. [యోనాతాను]
6. ______________ వనములో నిలిచెను. యోనాతాను తన ఇంటికి వెళ్లెను. [దావీదు]
7.. ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయుల యెదుటనుండి పారిపోయి ____________ పర్వతము వరకు ఫిలిస్తీయులు వారిని హతము చేసిరి. [గిల్బోవ]

.8. __________________ సౌలును, అతని కుమారుడైన యోనాతానును, అబీనాదాబు, మెల్కీషూవను హతము చేసిరి. [ఫిలిష్తీయులు]

9. దావీదు సౌలును గూర్చియు యోనాతానును గూర్చియు__________________ సలిపెను. [విలాపము]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము**:

1. యోనాతాను తన ప్రాణ స్నేహితునిగా ఎవరిని భావించెను ?

   దావీదును

2. దావీదును చంపునట్లుగా మంచముతో అతనిని తీసుకొనిరండని సేవకులను పంపినదెవరు ?

   సౌలు

3. రాజు బోజన పంక్తిలో దావీదు స్థలము ఖాళీగాయున్న దినము ఏది ?

   అమావాస్య

4. సౌలును అతని కుమారులు హతమార్చబడిన స్థలము ఏది ?

   గిల్బోవ పర్వతము

5. సౌలును గూర్చియు, యోనాతానును గూర్చియు విలాపము సలిపిన [పాడిన] దెవరు ?

   దావీదు

6. బలాఢ్యుల డాళ్లు ఎచ్చట అవమానముగా పారవేయబడెను ?

   గిల్బోవ

7. తైలము చేత అభిషేకింపబడినవాడు ఎవరు ?

   సౌలు

8. ఎవరి కత్తి ఎవరిని హతము చేయకుండ వెనుతీసినదికాదు ?

   సౌలు

9. పక్షిరాజులకంటె వడిగలవారు సింహములకంటె బలముగలవారు ఎవరు ?

   సౌలు, యోనాతాను

V. **ఎవరు ? ఎవరితో చెప్పిరి** ?

1. "సౌలు వేలకొలదియు, దావీదు పదివేల కొలదియు" [I సమూ 18:7]

**ఎవరు** : స్త్రీలు గాన ప్రతిగానములు చేయుచు పాడినది. **ఎవరితో** : తమలో తాము చెప్పుకొనిరి.

2. "రాజ్యము తప్ప మరి ఏమి అతడు తీసికొన గలడు" [I సమూ 18:8]

**ఎవరు** : సౌలు **ఎవరితో** : తనలో అనుకొనెను.

3, "యెహోవా నా తండ్రికి తోడుగా ఉండినట్లు నీకును తోడుగా ఉండును గాక" [I సమూ 20:13]

**ఎవరు** : యోనాతాను **ఎవరితో** : దావీదుతో

4. "యెష్షయి కుమారుడు భోజనమునకు రాకపోవుట ఏమి ?" [I సమూ 20:27]

**ఎవరు** : సౌలు **ఎవరితో** : యోనాతానుతో

5. [a] "యెష్షయి కుమారుని స్వీకరించిన సంగతి నాకు తెలిసినది" [I సమూ 20:30]

[b] "వర్తమానము పంపి అతనిని నా దగ్గరకు రప్పించుము. అతడు మరణమునకు అర్హుడు." [I సమూ 20:31]

**ఎవరు** :సౌలు **ఎవరితో** : యోనాతానుతో

6. "అతడెందుకు మరణ శిక్ష నొందవలెను ? అతడు ఏమి చేసెను ? [I సమూ 20:32]

ఎవరు : యోనాతాను **ఎవరితో** : సౌలుతో

7. "నీవు పరుగెత్తికొనిపోయి నేను వేయు బాణములను వెదకుము" [I సమూ 20 : 36]

**ఎవరు** : యోనాతాను **ఎవరితో** : పనివానితో

8, "నీవు ఆలశ్యము చేయక దబ్బున రమ్ము" [I సమూ 20:38]

**ఎవరు** : యోనాతాను **ఎవరితో** : పనివానితో

9. [a] "యెహోవా నీకును నాకును మధ్యను నీసంతతికిని నాసంతతికిని మధ్యను ఎన్నటెన్నటికి సాక్షిగా యుండును గాక."

[b] "మనస్సులో నెమ్మది గలిగి పొమ్ము." [I సమూ 20:42]

**ఎవరు** : యోనాతాను **ఎవరితో** : దావీదుతో

10, "నీవు భయపడవద్దు" [I సమూ 23:16]

**ఎవరు** : యోనాతాను **ఎవరితో** : దావీదుతో

11. "ఈ సమాచారము గాతులో తెలియజేయకుడి, అష్కెలోను వీదులలో ప్రకటన చేయకుడి" [II సమూ 1:20]

**ఎవరు** : దావీదు **ఎవరితో** : సౌలును గూర్చియు యోనాతాను గూర్చియు విలాపము పాడినప్పుడు చెప్పినది."

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:

1. యోనాతాను హృదయము ఎవరి హృదయముతో కలిసెను ? ఇద్దరు నిబంధన చేసికొనుటకు కారణమేమి ?

   యోనాతాను హృదయము దావీదు హృదయముతో కలిసెను. యోనాతాను దావీదును తన ప్రాణ స్నేహితునిగా భావించికొనినందున ఇద్దరు నిబంధన చేసుకొనిరి. [I సమూ 18:3]

2. దావీదును తన ప్రాణమువలె ప్రేమించినదెవరు ? దావీదుపై పగ పట్టినదెవరు ?

   దావీదు తన ప్రాణమువలె యోనాతానును ప్రేమించెను. సౌలు దావీదుపై పగ పట్టెను. [I సమూ 18:9]

3. యోనాతాను దావీదును ప్రేమించుటకు గుర్తుగా వేటిని అతనికిచ్చెను ?

   యోనాతాను తన దుప్పటిని, తన కత్తిని, తన విల్లును, నడి కట్టును తీసి దావీదు కిచ్చెను.[Iసమూ18:4]

4. సౌలు, ఎందుకు దావీదును యోధులమీద అధికారిగా నియమించెను ?

   సౌలు తనను పంపిన చోట్లకెల్లను దావీదు పోయి, సుబుద్ధిగలిగి పనిచేసుకొని వచ్చెను గనుక సౌలు యోధుల మీద అతనిని నియమించెను. [I సము 18:5]

5. దావీదు ఎవరెవరి దృష్టికి అనుకూలుడుగాయుండెను ?

   దావీదు జనులందరి దృష్టికిని, సౌలు సేవకుల దృష్టికిని అనుకూలుడైయుండెను. [I సమూ 18:5]

6. దావీదు ఫిలిష్తీయుడిని [గొల్యాతును] చంపి తిరిగి వచ్చినప్పుడు స్త్రీలు ఏమని పాడిరి ?.

   సౌలు వేలకొలదియు, దావీదు పదివేలకొలదియు హతమార్చెనని పాడిరి. [I సమూ 18:7]

7. దావీదు, యోనాతాను రెండవసారి ఎప్పుడు నిబంధన చేసుకొనిరి ?

   దావీదు సౌలుయొద్దనుండి నాయోతుకు పారిపోయినప్పుడు, దావీదు యోనాతాను రెండవ మారు నిబంధన చేసుకొనిరి. [I సమూ 20:1,16]

8. యోనాతాను గుర్తుగా ఉపయోగించిన ఆయుధమేది ? ఏ దినమందు ఎన్నిమారులు దానిని ఉపయోగించెను ?

యోనాతాను గుర్తుగా ఉపయోగించిన ఆయుధము బాణము. దానిని మూడవ దినమున మూడు మారులు ఉపయోగించెను. [I సమూ 20:19,20].

9. అమావాస్య దినమున ఎవరి స్థలము ఖాళీగా యుండెను ? దానివలన సౌలు ఎవరిని కోపించెను ?

అమావాస్య దినమున దావీదు స్థలము ఖాళీగా యుండెను. సౌలు యోనాతానుపై కోపించెను. [I సమూ 20:25]

10. అమావాస్య మరునాడు భోజనము చేయకుండినదెవరు ? ఎందుకు ?

అమావాస్య మరునాడు యోనాతాను భోజనము చేయకుండెను. తన తండ్రియైన సౌలు దావీదును చంప నుద్దేశించినందున, అతనిని అవమాన పరచినందున దు:ఖా క్రాంతుడాయెను. [I సమూ 20:24]

11. దావీదు సౌలుయొద్దనుండి పారిపోయి జీఫు అరణ్యములో ఎచ్చట దిగెను ? అచ్చట అతనిని ధైర్యపరచినదెవరు ?

దావీదు సౌలుయొద్దనుండి పారిపోయి జీఫు అరణ్యములోని ఒక వనమున దిగెను. అచ్చట యోనాతాను దావీదును ధైర్యపరచెను. [I సమూ 23:15,16]

12. యోనాతాను దావీదు ఎన్ని మారులు నిబంధన చేసుకొనిరి ? చివరుగా నిబంధన చేసికొనిన స్థలమేది ?

యోనాతాను దావీదు మూడు మారులు నిబ<ధన చేసుకొనిరి. జీఫు అరణ్యమందున్న ఒక వనములో చివరిగా నిబంధన చేసుకొనిరి. [I సమూ 18:3; 20:16; 23:18]

13. గిల్బోవ పర్వతమున హతమార్చబడినవారెరు ?

సౌలు అతని కుమారుడైన యోనాతాను, అబినదాబు, మెల్కీషువ మరియు ఇశ్రాయేలీయులు గిల్బోవ పర్వతమందు హతమార్చబడిరి. [I సమూ 31:2]

14. మరణములోను ఎడబాయనివారెవరు ?

సౌలు, యోనాతాను మరణములోకూడ ఎడబాయకుండిరి. [I సమూ 31:2]

15. పక్షిరాజులకంటె వడిగలవారు, సింహములకంటె బలముగలవారని దావీదు ఎవరిని గూర్చి విలాపము సలిపెను ?

సౌలును గూర్చియు, యోనాతానును గూర్చియు దావీదు విలాపము సలిపెను.

16. స్త్రీలు చూపు ప్రేమకంటెను ఎవరి ప్రేమ దావీదుకు అధికముగాయుండెను ?

యోనాతాను యొక్క ప్రేమ దావీదుకు అధికముగా యుండెను [II సమూ 1:26]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము**:.

1. సౌలు ఎందుకు దావీదుపై పగ పట్టెను ? [లేక] సౌలు ఎప్పటినుండి దావీదుపై పగ పట్టెను ?

దావీదు ఫిలిష్తీయుని చంపి తిరిగి వచ్చినప్పుడు స్త్రీలు ఇశ్రాయేలీయు ఊళ్లన్నిటిలో నుండి తంబురలతోను సంభ్రమముతోను వాద్యములతోను పాడుచు నాట్య మాడుచు రాజైన సౌలును ఎదుర్కొనుటకైవచ్చిరి. ఆ స్త్రీలు గాన ప్రతిగానములు చేయుచు వాయించుచు, సౌలు వేలకొలదియు, దావీదు పదివేలకొలదియు శత్రువులను హతము చేసిరని పాడిరి.. ఆ మాట సౌలుకు ఇంపుగానుండ నందున అతడు బహు కోపము తెచ్చుకొని, దావీదుకు రాజ్యము తప్ప మరి ఏమి అతడు తీసుకొన గలడు అని అనుకొని ఆ దినమునుండి సౌలు దావీదుపై పగపట్టెను. [Iసమూ 18:6-8]

2. యోనాతాను దావీదుతో చేసిన నిబంధన ఏమి ?

యోనాతాను దావీదును చూచి, నేను బ్రతికియుండినయెడల నేను చావకుండ యెహోవా దయచూపునట్లుగా నీవు నాకు దయ చూపక పోయినయెడల, యెహోవా దావీదు శత్రువులను ఒకడైనను భూమిమీద నిలువకుండ నిర్మూలము చేసిన తరువాత నీవు నా సంతతివారికి దయ చూపుమని అతనితో నిబంధన చేసెను. [I సమూ 20:14,15]

3. జీపు అరణ్యములో యోనాతాను దావీదును ధైర్యపరచు మాటలేవి ?

యోనాతాను జీపు అరణ్యములోని వనములోనున్న దావీదుయొద్దకు వచ్చి, నా తండ్రియైన సౌలు నిన్ను పట్టుకొనజాలడు, నీవు భయపడవద్దు. నీవు ఇశ్రాయేలీయులకు రాజవగుదువు. నేను నీకు సహకారినగుదును. ఇది నా తండ్రియైన సౌలుకు తెలిసియున్నదని అతనితో చెప్పి దేవునిబట్టి అతని ధైర్యపరచెను. [I సమూ 23:16,17]

**VIII. వివరించి వ్రాయుము** :

1. సౌలుయొక్క మనోభావమును దావీదునకు తెలియజేయుటకు యోనాతాను సంకల్పించిన సూచనలు ఏవి ?

యోనాతాను దావీదుతో, రేపటి దినము అమావాస్య, నీ స్థలము ఖాళీగా కనబడును గదా; నీవు మూడు దినములు ఆగి, ఈ పని జరుగుచుండగా నీవు దాగియున్న

స్థలమునకు త్వరగా వెళ్లి ఏసెలు అను బండ దగ్గర ఉండుము. గురి చూచి ప్రయోగించినట్టు నేను మూడు బాణములు నీ పక్కన కొట్టి, నీవు వెళ్లి బాణములను వెదకుమని ఒక పని మనిషితో చెప్పుదును. బాణములు నీ తట్టున ఉన్నవి, పట్టుకొని రమ్మని నేను వానితో చెప్పినయెడల నీవు బయటికి రావచ్చును. యెహోవా జీవముతోడు నీకు ఏ అపాయమును రాక క్షేమమే కలుగును.

అయితే బాణములు నీకు అవతలనున్నవని నేను వారితో చెప్పినయెడల పారిపొమ్మని యెహోవా సెలవిచ్చుచున్నాడని తెలిసికొని నీవు ప్రయాణమై పోవలెను. అని సూచనలు చెప్పెను. [I సమూ 20:18-23]

2. దావీదు, సౌలును గూర్చియు యోనాతానును గూర్చియు పాడిన విలాపమేమి ?

[1] ఇశ్రాయేలు నీకు భూషణమగువారు నీ ఉన్నత స్థలములమీద హతులైరి. బలాఢ్యులు పడిపోయిరి.

]2] బలాఢ్యుల డాళ్లు అవమానముగా పారవేయబడెబు. తైలముచేత అభిషేకింపబడని వారిదైనట్టు సౌలుడాలు పారవేయబడెను.

[3] హతుల రక్తము ఒలికింపకుండ, బలాఢ్యుల క్రొవ్వును పట్టకుండ, యోనాతాను విల్లు వెనుక తియ్యలేదు. ఎవరిని హతము చేయకుండ సౌలు కత్తి వెనుక తీసినదికాదు.

[4] సౌలును యోనాతానును తమ బ్రతుకునందు సరసులుగాను, నెనరుగల వారుగాను ఉండిరి. తమ మరణమందైనను వారు ఒకరినొకరు ఎడబాసివారుకారు.

[5] వారు పక్షిరాజులకంటె వడిగలవారు. సింహములకంటె బలముగలవారు.

[6] యుద్ధరంగమునందు బలాఢ్యులు పడియున్నారు. నాసహోదరుడా, యోనాతానా, ఉన్నత స్థలములలో యోనాతాను హతమాయెను.

[7] అత్నేరు కేకవేసి, కత్తి చిరకాలము భక్షించునా ? అది తుదకు ద్వేషమునకే హేతువగునని నీ వెరుగుదువుగదా, తమ సహోదరులను తరుమవద్దని నీ వెంతవరకు జనులకు ఆజ్ఞ ఇవ్వక యుందువని యోవాబుతో అనెను.

[8] అందుకు యోవాబు దేవుని జీవముతోడు జగడమునకు నీవు వారిని పిలువక యుండిన యెడల, జనులందరు తమ సహోదరులను తరుమక ఉదయముననే తిరిగిపోయి యుందురని చెప్పెను, [IIసమూ1:17-27].

**IX.** **<u>నీతిబోధ</u> :-** **యోనాతాను దావీదును ప్రేమించినప్పటికిని, తన సముఖమును విడిచిపెట్టి, దావీదుతోపాటు, శ్రమపడుటను ఏర్పరచుకొనలేదు యేసును ఆయన పరిశుద్ధులను మనము ప్రేమించుట మాత్రమేకాదు వారితోపాటు శ్రమనొందుటకుకూడ సిద్ధముగా నుండవలెను.**

- - - - - - -

Standard - 6 పాఠము - 3

## దావీదు సౌలును విడిచి పారిపోవుట:

[I సమూ 16:23; 18:6-11; 19:9,10,18, 22-24; 23:25-28; 24:1-7; 26:1-12; 27:4]

**I.** **<u>కంఠత వాక్యము</u> :**

**<u>లూకా 6:35</u>** :- మీరైతే ఎట్టివాని గూర్చియైనను నిరాశ చేసికొనక మీ శత్రువులను ప్రేమించుడి, మేలుచేయుడి, అప్పు ఇయ్యుడి అప్పుడు మీ ఫలమ గొప్పదైయుండును. మీరు సర్వోన్నతుని కుమారులైయుందురు. ఆయన కృతజ్ఞత లేనివారియెడల దుష్టులయెడలను ఉపకారియై యున్నాడు.

**II.** **<u>జతపరచుము:</u>**

| | | | |
|---|---|---|---|
| 1. | దావీదు | - సితారా | [I సమూ 16:23] |
| 2. | సమూయేలు | - రామా | [I సమూ 19:18] |
| 3. | సౌలు | - ఈటె | [I సమూ 18:11] |
| 4. | అబ్నేరు | - నెరు కుకారుడు | [I సమూ 26:5] |
| 5. | అబ్నేరు | - సైన్యాధిపతి | [I సమూ 26:5] |
| 6. | అబీషైని | = యోవాబు సహోదరుడు | [I సమూ 26:6] |
| 7. | అబీషైని | - సెరూయా కుమారుడు | [I సమూ 26:6] |
| 8. | మయోను | - అరణ్యము | [I సమూ 23:25] |
| 9. | ఏన్గెదీ | - అరణ్యము | [I సమూ 24:1] |
| 10. | హకీలా | - మన్యము | [I సమూ 26:1] |
| 11. | సేఖూ | - గొప్ప బావి | [I సమూ 19:22] |

**III.** **<u>ఖాళీలను పూర్తిచేయుము:</u>**

1. దావీదు సౌలుయొద్దనుండి తప్పించుకొని ___________ లో నున్న సమూయేలు యొద్దకు వచ్చెను. [రామా]
2. దావీదు రామాలోనున్న ________________ యొద్దకు పోయెను. తరువాత ఇద్దరు బయలుదేరి _____________ వచ్చి అచ్చట కాపురముండిరి. [సమూయేలు, నాయోతు]
3. దావీదు ____________ అరణ్యమందున్నాడని సౌలుకు వర్తమానము వచ్చెను. [ఏన్గెదీ]
4. సౌలు ఇశ్రాయేలీయులందరిలోనుండి ______________ మందిని ఏర్పరచుకొని దావీదును వెతక వెళ్లెను [మూడువేల]
5 మనము దేవునిచేత ___________________బడిన వారికి విరోధముగా క్రియచేయకూడదు. [అభిషేకింప]
6. సౌలు పై ____________ తాను తీసికొనెనని దావీదు ____________ నొచ్చుకొనెను. [వస్త్రము, మనస్సు]
7. సౌలు తలగడనున్న ఈటెను, __________________ తీసుకొనెను. [నీళ్లబుడ్డిని]
8. దావీదు ________నకు పారిపోయిన సంగతి సౌలునకు తెలిసిన మీదట అతడు దావీదును వెదకుట మానెను. [గాదు]

**IV.** **ఒక్క మాటతో జవాబు వ్రాయుము**:

1. దురాత్మ సౌలుమీదికి వచ్చినప్పుడు దావీదు ఏమి చేయుచుండెను ?

   **సితారా వాయించుచుండెను.**

2. సౌలు దావీదును చంపునట్లు ఎన్ని మారులు ఈటెని విసెరెను ?

   **మూడు మారులు**

3. దావీదు సౌలుయొద్దనుండి తప్పించుకొని సమూయేలును చూచుటకు ఏ స్థలమునకు వెళ్లెను ?

   **రామాకు వెళ్లెను.**

4. సౌలుయొద్దనుండి పారిపోయిన దావీదు సమూయేలుతో ఎచ్చట నివసించెను ?

   **నాయోతు**

5. గిబియాలోనున్న సౌలునొద్దకు వచ్చ, దావీదు దాగియున్న స్థలమును చెప్పినవారెవరు ?

   **జీఫీయులు**

7. సౌలును చంపునట్లు దావీదుకు సందర్భము దొరికినను, ఎందుకు చంపలేదు ?

అభిషేకించబడినందున

8. సౌలును చంపుటకు దావీదుకు ఎన్ని మారులు తరుణము దొరకెను ?

రెండు మారులు

9. సౌలుయొక్క సేనాధిపతి ఎవరు ?

అబ్నేరు

10. దావీదుతో సౌలుయొక్క పాళెములోనికి పోయినది ఎవరు ?

అబిషై

11. సౌలు తలగడదగ్గర నున్న ఈటెను నీళ్ల బుడ్డిని తీసికొని పోయినది ఎవరు ?

దావీదు

12. దావీదు ఏ పట్టణమనకు వెళ్లినప్పుడు సౌలు అతనిని వెదకుట మానివేసెను ?

గాదు పట్టణమునకు

## V. ఎవరు? ఎవరితో చెప్పిరి ?

1. "నీవు త్వరగా రమ్ము, ఫిలిష్తీయులు దండెత్తివచ్చి దేశములో చొరబడియున్నారు ?" [I సమూ 23:27]

**ఎవరు** : సౌలు యొక్క దూత **ఎవరితో** : సౌలుతో

2. "నీ దృష్టికు ఏది మంచిదో అది నీవు అతనికి చేయునట్లు నీ శత్రువుని నీ చేతికి అప్పగింతునని యెహోవా నీతో చెప్పిన దినము వచ్చెను." [I సమూ 24:4]

**ఎవరు** : దావీదు జనులు **ఎవరితో** : దావీదుతో

3. [a] "యెహోవా చేత అభిషేకము నొందినవాడు"

{b] "యెహోవాచేత అభిషిక్తుడైన నా ప్రభువునకు నేను ఈ కార్యము చేయను, యెహోవానుబట్టి అతని నేను చంపను" [I సమూ 24:6]

**ఎవరు** : దావీదు **ఎవరితో** : అహీమెలెకు, అబీషైని చూచి

4. "పాళెములోనికి సౌలు దగ్గరకు నాతోకూడ ఎవరు వత్తురు ?" [I సమూ 26:6]

**ఎవరు** : దావీదు **ఎవరితో** : అహీమెలెకు, అబీషైని చూచి

5. "నీతోకూడ నేను వత్తును" [I సమూ 26:6]

**ఎవరు** : అబీషై **ఎవరితో** : దావీదుతో

6. [a] " ఈ దినమున  నీ శత్రువుని నీకప్పగించెను" ". [I సమూ 26:8]

[b] "నీ చిత్తమైతే ఆ ఈటెతో ఒక్క పోటు పొడిచి, నేనతని భూమికి నాటివేతును".

**ఎవరు** : అబీషై **ఎవరితో** : దావీదుతో

7. [a] "నీవతని చంపకూడదు, యెహోవాచేత అభిషేకము నొందిన వానిని చంపి నిర్దోషియగుట యెవనికి సాధ్యము"

[b] "యెహోవాచేత అభిషేకము నొందినవానిని నేను చంపను. ఆలాగున నేను చేయకుండ యెహోవా నన్ను ఆపునుగాక" [I సమూ 26:9, 11]

**ఎవరు** : దావీదు **ఎవరితో** : అబీషైతో

**VI.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>**:

1. దేవుని యొద్దనుండి దురాత్మ వచ్చి సౌలును పట్టినప్పుడెల్ల అతడు ఏవిధముగా సేదదేరి బాగాయెను ?

దేవిని యొద్దనుండి దురాత్మ వచ్చి సౌలును పట్టినప్పుడెల్ల దావీదు సితారా చేత పట్టుకొని వాయింపగా దురాత్మ అతనిని విడిచి పారిపోయెను. అతడు సేదదీరి బాగాయెను. [I సమూ 16:23]

2. దావీదు సౌలు యొద్దనుండి పారిపోయి ఏ స్థలమునకు, ఎవరియొద్దకు వెళ్ళెను ?

దావీదు సౌలు యొద్దనుండి పారిపోయి రామాలోనున్న సమూయేలు యొద్దకు వెళ్లెను.[I సమూ 19:18]

3. దావీదు, రామాలోనున్న సమూయేలు యొద్దకు వెళ్లి చెప్పినదేమి ? దావీదు సమూయేలు ఎచ్చటికి వెళ్లి కాపురముండిరి?

దావీదు సమూయేలు యొద్దకు వెళ్లి, సౌలు తనకు చేసినదంతటిని తెలియజేయగా, దావీదు సమూయేలు నాయోతుకు వచ్చి కాపురముండిరి. [I సమూ 19:18]

4. నాయోతులో సౌలు ద్వారా ఎటువంటి కీడు చేయలేదు. ఎందుకు ?

సమూయేలు, దావీదు రామా దగ్గరనున్న నాయోతులో ఉన్నారని వినబడి అచ్చటికి వెళ్లెను. సౌలుపై దేవాత్మ వచ్చెను గనుక అతడు రామా దగ్గరనున్న నాయోతు

చేరువరకు ప్రకటించుచువచ్చెను. అందుచేత సౌలు వలన దావీదుకు ఎటువంటి కీడు చేయక పోయెను. [I సమూ 19:22,24]

5. సౌలు, అతని జనులు ఏ అరణ్యమందు దావీదును చుట్టు ముట్టిరి ? సౌలు ఫిలిష్తీయులను వెంబడించి తిరిగి వచ్చినప్పుడు,దావీదు యున్న స్థలమును అతనికి తెలిపిన దెవరు ?

[a] సౌలు, అతని మనుష్యులు మాయోను అరణ్యమందు దావీదును చుట్టు ముట్టిరి .

[b] సౌలు ఫిలిష్తీయులను వెంబడించి తిరిగి వచ్చినప్పుడు, దావీదు ఏన్గెదీ అరణ్యమందు ఉన్నాడని అతనికి తెలుపబడెను. [I సమూ 23:26;24:1]

6 సౌలు, దావీదును మాయోను అరణ్యమందు పట్టుకొనుటకు చుట్టు ముట్టడి వేసిన తరువాత, ఎందుకు పట్టుకొనకుండ తిరిగివెళ్లెను ?

సౌలు అతని జనులు, దావీదు అతని జనులను మాయోను అరణ్యమందు చుట్టుముట్టినప్పుడు, ఒకడు సౌలు యొద్దకు వచ్చి - నీవు త్వరగా రమ్ము ఫిలిష్తీయులు దండెత్తివచ్చి దేశములో చొరబడియున్నారని చెప్పెను. అందుచేత దావీదును వెంబడించ కుండ తిరిగి వచ్చెను. [I సమూ 23:27]

7. సౌలు దావీదును వెదకుటకు ఎంతమందిని తీసుకొని ఎచ్చటికి వెళ్లెను ?

సౌలు ఇశ్రాయేలీయులందరిలోనుండి మూడువేల మందిని ఏర్పరచుకొని ఏన్గెదీ అరణ్యమందున్న కొండమేకల వాసములగు శిలాపర్వతములమీద దావీదును అతని జనులను వెదకుటకై వెళ్లెను. [I సమూ 24:2]

8. గుహలో సౌలును చూచిన ద్వీదు జనులు, దావీదుతో ఏమని చెప్పిరి?

దావీదు జనులు దావీదును చూచి, అదిగో, నీ దృష్టికి ఏది మంచిదో అది నీవు అతనికి చేయునట్లు, నీ శత్రువుని నీ చేతికి అప్పగింతునని యెహోవా నీతో చెప్పిన దినము వచ్చెనని చెప్పిరి. [I సమూ 24:4]

9. దావీదు తన జనులను సౌలుపై పడకుండ అడ్డుపడి చెప్పినదేమి ?

దావీదు తన జనులను చూచి, యెహోవాచేత అభిషక్తుడైన నా ప్రభువుకు నేను ఈ కార్యము చేయను. యెహోవానుబట్టి అతని నేను చంపను అని తన జనులతో చెప్పెను. [I సమూ 24:6]

10. దావీదు ఎవరి పై వస్త్రపు చెంగును కోసెను ? దానివలన అతనికి ఏమి సంభవించెను ?

దావీదు సౌలుయొక్క పై వస్త్రపు చెంగును కోసెను. అందున అతని మన్సు నొచ్చుకొనెను. [I సమూ 24:5]

11. జీఫీయులు సౌలుయొద్ద దావీదు ఎచ్చట యున్నాడని చెప్పిరి ?

జీఫీయులు గిబియాలోనున్న సౌలు యొద్దకు వచ్చి, దావీదు యెషీమోను యెదుట హకీలా మన్యములో దాగి యున్నాడని తెలియజేసిరి. [I సమూ 26:1]

12. సౌలు జీపు అరణ్యములో దావీదును వెదకుటకు బయలుదేరి ఎచ్చట దిగెను ?

సౌలు జీపు అరణ్యములో దావీదును వెదకుటకు వెళ్లి యెషీమోను యెదుటనున్న హకీలా మన్యమందు త్రోవ ప్రక్కన దిగెను. [I సమూ 26:3]

13. దావీదు, అబీషై, సౌలు దండు దిగిన స్థలమునకు వచ్చినప్పుడు చూచినదేమి **?**

సౌలు, దండు కొత్తళములో నిద్రపోవుచుండెను. అతని ఈటె అతని తలగడ దగ్గర నేలను నాటి యుండెను. అబ్నేరును జనులును అతని చుట్టు పండుకొనియుండుట చూచిరి. [I సమూ 26:7]

14. అబీషై రాత్రియందు సౌలు దండు దిగిన స్థలమునకు వచ్చి, అతడు నిద్రించుచున్నప్పుడు దావీదును చూచి చెప్పినదేమి ?

అబీషై, దావీదుతో, దేవుడు ఈ దినమున నీ శత్రువుని నీకప్పగించెను. కాబట్టి నీ చిత్తమైతే ఆ ఈటెతో ఒక్క పోటు పొడిచి, నేనతని భూమికిన్టి వేతును. ఒక్క దెబ్బతో పరిష్కారము చేతుననెను. [I సమూ 26:8]

15. సౌలుయొక్క ప్రాణమును దావీదు ఎందుకు అమూల్యమైనదిగా తలంచెను ?

సౌలు యెహోవాచేత అభిషేకమునొందినవాడు గనుక సౌలుయొక్క ప్రాణము అమూల్యమైనదిగా దావీదు తలంచెను. [నీతిబోధ]

16. యెహోవాచేత అభిషేకించబడిన వానిమీద నాచేయి వేయనను తీర్మానములోనున్న దావీదును, అతని తీర్మానమునందు నిలచియుండునట్లు యెహోవా ఏవిధముగా అతనికి సహాయము చేసెను ?

దావీదు అబీషైతో సౌలు దండులోనికి వెళ్ళినప్పుడు, యెహోవా సౌలుకును అతని జనులకును గాడ నిద్ర కలుగజేయగా వారందరు నిద్రించిరి. వారిలో ఎవడును మేలుకొనలేదు. అందుచేత దావీదు సౌలుతో యుద్ధము చేయవలసిన సందర్భము రానీయక అతనిని కాపాడెను. [I సమూ 26:11,12]

17. దావీదుకు సౌలును చంపుటకు ఎన్ని మారులు తరుణము దొరికెను ?

దావీదుకు సౌలును చంపుటకు రెండు తరుణములు దొరికెను. [I సమూ 24:4; 26:12]

18. సౌలును చంపునట్లు దావీదుకు ఏఏ అరణ్యమందు తరుణము దొరికేను ?

సౌలును చంపునట్లు దావీదుకు ఏన్గెదీ అరణ్యమందును, జీపు అరణ్యమందును తరుణము దొరికెను. [I సమూ 24:1,4; 26:12]

19. సౌలు ఎన్నిమారులు ఈటెను విసిరి దావీదును చంపుటకు ప్రయత్నించెను ? దావీదు ఎన్ని మారులు సౌలును చంపక విడిచిపెట్టెను ?

సౌలు మూడు మారులు ఈటెను విసిరి దావీదును చంపుటకు ప్రయత్నించెను. దావీదు రెండు మారులు సౌలును చంపక విడిచిపెట్టెను. [I సమూ 18:11; 19:10; 24:4; 26:12]

20. దావీదును వెదకుట సౌలు ఎప్పుడు మానివేసెను ?

దావీదు గాతు పట్టణమునకు పాఇపోయిన సంగతి సౌలుకు తెలిసినప్పుడు, దావీదును వెదకుట సౌలు మానివేసెను. [I సమూ 27:4]

VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము:</u>

1. సౌలును చంపుటకు దావీదుకు దొరికిన మొదటి తరుణమును గురించి వ్రాయుము.

దావీదు ఏన్గెదీఆణ్యములో యున్నాడని సౌలుకు తెలుపబడెను. అతని వెదకుచూ శిలాపర్వతములమీదికి వెళ్లెను. అచ్చట మార్గముననున్న గొర్రె దొడ్లకురాగా అచ్చట ఒక గుహ యుండెను. దావీదు అతని జనులు గుహ లోపలి భాగములో దాగియుండిరి. అందులో సౌలు శంకా నివర్తికి పోగా, దావీదు లేచి వచ్చి సౌలునకు తెలియకుండ అతని పై వస్త్రపు చెంగును కోసెను. సౌలు పై వస్త్రమును తాను కోసెనని దావీదు మనస్సనొచ్చుకొనెను. ఒంటరిగా వచ్చిన సౌలును చంపుటకు మంచి తరుణము దొరికెను. తన జనులు బలవంత పరచినను అతనిని చంపకుండ దావీదు వదలిపెట్టెను. [I సమూ 24:3,4]

2. సౌలును చంపుటకు దావీదుకు దొరికిన రెండవ సందర్భమును వ్రాయుము.

దావీదు యెషీమోను యెదుట హకీలా మన్యములో దాగి యున్నాడని సౌలు విని, సౌలు అతని జనులు హకీలా మన్యములో దండు దిగిరి. దావీదు అబీషై అచ్చటకి వచ్చి చూచినప్పుడు, సౌలు, అబ్నేరు, జనులు పండుకొని నిద్రించుచుండిరి. ఈ సందర్భమును

ప్రయోజనపరచుకొని సౌలును చంపుటకు మనస్సులేక, దావీదు అతని ఈటెను, నీళ్లబుడ్డిని తీసికొనివచ్చెను. ఈవిధముగా దావీదుకు రెండన తరుణము దొరికినప్పటికిని సౌలును చంపలేదు. [I సమూ 26:1,3,7,12]

3 దావీదు, అబీషైని సౌలుపై పడకుండ ఆటంకపరచి చెప్పిన మాటలు ఏవి?

దావీదు అబీషైని చూచి, "నీవతని చంపవద్దు". యెహోవాచేత అభిషేకమునొందిన వానిని చంపి నిర్దోషియగుట యెవనికి సాధ్యము ? యెహోవా జీవముతోడు యెహోవాయే అతనిని మొత్తును. అతడు అపాయము వలన చచ్చును., లేదా యుద్ధమునకు పోయి నశించును. యెహోవాచేత అభిషేకమునొందినవానిని నేను చంపను. ఆలాగున నేను చేయకుండ యెహోవా నన్ను ఆపునుగాక. అప్పుడతడు అతని తలగడ దగ్గరనున్న ఈటెను నీళ్ల బుడ్డిని తీసుకొని పోవుదము అని చెప్పి అబీషైని సౌలుపై పడకుండ ఆటంకపరచెను. [I సమూ 26:9-11]

4. యెహోవాచేత అభిషేకించబడినవారు తప్పుచేసినప్పుడు మనము ఎందుకు వారికి విరోధముగా లేవకూడదు ?వారు ఏ విధముగా మరణించవలెనని దావీదు అబీషైతో అనెను ?

యెహోవాచేత అభిషేకించబడినవారు తప్పు చేసినప్పుడు మనము వారికి విరోధముగా లేవకూడదు. లేచిన యెడల దోషులుగా తీర్చబడుదుము. యెహోవాచేత అభిషేకించబడినవారు తప్పుచేసినప్పుడు యెహోవాయే అతనిని మొత్తును. అతడు అపాయము వలన చచ్చును,లేదా యుద్ధములో నశించిపోవునని దావీదు అబీషైతో చెప్పెను. [I సమూ 26: 10,11]

**VIII. <u>వివరించి జవాబులు వ్రాయుము</u>:.**

**1.** దావీదు అనుకొనియున్నయెడల సౌలును చంపియుండవచ్చునని నిరూపించుటకు అతను తీసికొని వెళ్లిన గుర్తులు ఏవి ? వివరించుము.

**<u>గుర్తులు</u>:** సౌలు పై వస్త్రపు చిన్నముక్క, సౌలుయొక్క ఈటె, నీళ్లబుడ్డి.

దావీదు ఏన్గెదీఅణ్యములో యున్నాడని సౌలుకు తెలుపబడెను. అతని వెదకుచూ శిలాపర్వతములమీదికి వెళ్లెను. అచ్చట మార్గముననున్న గొర్రె దొడ్లకురాగా అచ్చట ఒక గుహ యుండెను. దావీదు అతని జనులు గుహ లోపలి భాగములో దాగియుండిరి.

అందులో సౌలు శంకా నివర్తికి పోగా, దావీదు లేచి వచ్చి సౌలునకు తెలియకుండ అతని పై వస్త్రపు చెంగును కోసెను. సౌలు పై వస్త్రమును తాను కోసెనని దావీదు మనస్సు నొచ్చు కొనెను. ఒంటరిగా వచ్చిన సౌలును చంపుటకు మంచి తరుణము దొరికెను. తన జనులు బలవంత పరచినను అతనిని చంపకుండ దావీదు వదలిపెట్టెను. [I సమూ 24:3,4]

దావీదు యెషీమోను యెదుట హకీలా మన్యములో దాగి యున్నాడని సౌలు విని, సౌలు అతని జనులు హకీలా మన్యములో దండు దిగిరి. దావీదు అబీషై అచ్చటకి వచ్చి చూచినప్పుడు, సౌలు, అబ్నేరు, జనులు పండుకొని నిద్రించుచుండిరి. ఈ సందర్భమును ప్రయోజనపరచుకొని సౌలును చంపుటకు మనస్సులేక, దావీదు అతని ఈటెను, నీళ్లబుడ్డిని తీసికొనివచ్చెను. ఈవిధముగా దావీదుకు రెండన తరుణము దొరికినప్పటికిని సౌలును చంపలేదు. [I సమూ 26:1,3,7,12]

2. దావీదు తన జనులను అబీశైనీ, సౌలు మీద పడకుండ ఆటంకపరచి చెప్పిన మేటలు ఏవి ?

దావీదు తన జనులను చూచి - యెహోవాచేత అభిషక్తుడైన నాప్రభువునకు నేను ఈ కార్యము చేయను, యెహోవాను బట్టి అతని నేను చంపను అని చెప్పెను.

దావీదు అబీషైని చూచి, "నీవతని చంపవద్దు". యెహోవాచేత అభిషేకమునొందిన వానిని చంపి నిర్ధోషియగుట యెవనికి? యెహోవా జీవముతోడు యెహోవాయే అతనిని మొత్తును. అతడ అపాయము వలన చచ్చును., లేదా యుద్ధమునకు పోయి నశించును. యెహోవాచేత అభిషేకమునొందినవానిని నేను చంపను. ఆలాగున నేను చేయకుండ యెహోవా నన్ను ఆపునుగాక. ఈ విధముగా దావీదు తన జనులను అబీషైని సౌలు మీద పడకుండ అడ్డుపడెను. [I సమూ 24:6; 26:8,9]

**IX. నీతిబోధ:-** **సౌలు దేవునివలన అభిషేకించబడినవాడు గనుక దావీదు అతని యొక్క ప్రాణమును అమూల్యమైనదిగా యెంచెను. దేవునిచేత అభిషేకించబడి, మనపైని నియమింపబడినవారిని మనము ఎక్కువగా గౌరవించి, వారిని ఘనపరచవలెను.**

**- ----------**

Standard : 6

**పాఠము - 4**

## నాబాలు మరియు అబీగయీలు [I సమూ 25:1- 38]

**I. కంఠత వాక్యము:**

**సామెతలు 15:1,2:-** మృధువైన మాట క్రోదమును చల్లార్చును. నొప్పించు మాట కోపమును రేపును.జ్ఞానుల నాలుక మనోహరమైన జ్ఞానాంశములను పలుకును. బుద్ధిహీనుల నోరు మూడ వాక్యములను కుమ్మరించును.

**II. జతపరచుము:**

| | | |
|---|---|---|
| 1. | పారాను | - అరణ్యము [I సమూ 25:1] |
| 2. | కర్మేలు | - గొర్రెల బొచ్చు కత్తిరించు స్థలము [I సమూ25:2] |
| 3. | నాబాలు | - బహు భాగ్యవంతుడు [I సమూ 25:3] |
| 4. | నాబాలు | - కాలేబు సంతతివాడు [I సమూ 25:3] |
| 5. | అబీగయీలు | - నాబాలు భార్య [I సమూ 25:3] |
| 6. | అబీగయీలు | - రూపసి [I సమూ 25:3] |
| 7. | అబీగయీలు | - సుబుద్ధిగలది [I సమూ 25:3] |
| 8. | దావీదు | - యెహోవా యుద్ధములను చేయువాడు [I సమూ 25:28] |

**III. ఖాళీలను పూర్తిచేయుము :**

1. రామాలోనున్న ___________________ ఇంటి నివేశములో అతని సమాధిచేసిరి. [సమూయేలు]
2. నాబాలుకు _________________ గొర్రెలును _________ మేకలుండెను.

[మూడువేలు, వెయ్యి]

3. నాబాలు _____________ తన గొర్రెల బొచ్చు కత్తిరించుకొనుచుండెను. [కర్మేలులో]
4. అబీగయీలు ___________________ రూపసియై యుండెను. [సుబుద్ధిగలదై]
5. అబీగయీలు సుబుద్ధిగలదై _________________ యొుండెను. [రూపసియై]
6. _________________ సుబుద్ధిగలదై రూపసియై యుండెను. [అబీగయీలు]
7. దావీదు ____________________ కర్మేలులోయున్న నాబాలు యొద్దకు పంపెను. [పది మందిని]
8. నాబాలుకు విరోధముగా యుద్ధము చేయుటకు ___________________ మంది బయలుదేరిరి. [నాలుగు వందలు]

9. అబీగయీలు__________ ద్రాక్షగెలలను_______________ అంజూరపు అడలను తీసుకొని _______ను ఎదుర్కొనుటకు పోయెను [నూరు, రెండు వందలు, దావీదు]

10. _________ దావీదును కనుగొని గార్ధభముమీదనుండి త్వరగా దిగి, దావీదునకు సాష్టాంగ నమస్కారము చేసి అతని ______________ పట్టుకొనెను. [అబీగయీలు, పాదములు]

**IV. <u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u>:.**

1. నాబాలుకు ఎన్ని మేకలుండెను **?**

   వెయ్యి మేకలుండెను.

2. నాబాలుకు ఎన్ని గొర్రెలుండెను ?

   మూడు వేలు గొర్రెలుండెను.

3. నాబాలు ఏ సంతతికి చెందినవాడు ?

   కాలేబు సంతతికి చెందినవాడు

4. దావీదు నాబాలుయొక్క సహాయము కొరకు ఎంతమందిని పంపెను ?

   పది మందిని.

5. నాబాలుకు విరోధముగా దావీదు బయలుదేరినప్పుడు అతని వెనుక ఎంత మంది వెళ్లిరి ?

   నాలుగు వందల మంది

6. దావీదును శాంతి పరచునట్లు ఆహారముగా కొన్ని వస్తువులను పంపినది ఎవరు ?

   అబీగయీలు

7. దావీదు చేసిన ఉపకారమునకు బదులు అపకారము చేసినదెవరు ?

   నాబాలు

8. అబీగయీలు దావీదును చూచినప్పుడు దేనిమీదనుండి త్వరగా దిగెను ?

   గాడిదనుండి దిగెను.

9. తన పేరుకు తగినట్లు దుష్టుడుగా యున్నవాడు ఎవడు ?

   నాబాలు

**V. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>**

1. [a} "నీకును నీ యింటికిని నీకు కలిగిన అంతటికిని క్షేమమవునుగాక"

[b] "నీ గొర్రెల కాపరులు మా దగ్గర యుండిరి" [I సమూ 25:6,7]

**ఎవరు** - దావీదు **ఎవరితో** - పదిమంది పనివారితో

2. [a] "దావీదు ఎవడు ? యెష్షయి కుమారుడెవడు ?

[b] "తమ యజమానులను విడిచి పారిపోయిన దాసులు ఇప్పుడు అనేకులున్నారు"

[c] "నేను సంపాదించుకొనిన అన్నపానములను . . . . .నేను బొత్తిగా ఎరుగని వానికిత్తునా" [Iసమూ 25:10,11]

**ఎవరు** - నాబాలు **ఎవరితో** - దావీదు పనివారితో

3. [a] "మీరందరు మీ కత్తులను ధరించుకొనుడి"[Iసమూ 25:13]

[b] "ఉపకారమునకు నాకు అపకారము చేసియున్నాడు"[Iసమూ 25:21]

**ఎవరు** - దావీదు **ఎవరితో** - తన పనివారిని చూచి

4. [a] "ఆ మనుష్యులు మా కెంతో ఉపకారము చేసియున్నారు" [I సమూ 25:15]

[b] "యజమానుడు బహు పనికిమాలినవాడు ఎవనిని తనతో మాటలాడనియ్యడు"

[c] "మా యజమానుకుని అతని ఇంటివారందరికిని వారు కీడుచేయ నిశ్చయించియున్నారు" [I సమూ 25"17]

**ఎవరు** - నాబాలుయొక్క పనివారిలో ఒకడు **ఎవరితో** - అబీగయీలుతో

5. [a] "నా యేలినవాడా, యీ దోషము నాదని యెంచుము"

[b] "అతని పేరు అతని గునములను సూచించుచున్నది"

[c] "అతని పేరు నాబాలు, మోటుతనము అతని గుణము"

[d] "నా యేలినవాడవగు నీవు యెహోవా యుద్ధములను చేయుచున్నావు"

[e] "నా యేలినవాడవగు నీకు ఆయన శాశ్వతమైన సంతతినిచ్చును"

[f] "యెహోవా నా యేలినవాడవగు నీకు మేలు చేసిన తరువాత నీ దాసురాలనగు నన్ను జ్ఞాపకము చేసికొనుము [I సమూ 25:24,25,28,31]

**ఎవరు** - అబీగయీలు **ఎవరితో** - దావీదుతో

6. [a] "నాకు ఎదురుపడుటకై నిన్ను పంపిన ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు స్తోత్రము కలుగునుగాక"

[b] "ఈ దినమున ప్రాణము తీయకుండను నన్ను ఆపినందుకై నీవు ఆశీర్వాదము నొందుదువుగాక" [I సమూ 25:32,33]

**ఎవరు** - దావీదు **ఎవరితో** - అబీగయీలుతో

**VI.** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:**

1. సమూయేలు మరణించిన తరువాత ఎచ్చట పాతిపెట్టబడెను ? తరువాత దావీదు ఎచ్చటకి వెళ్లెను ?

సమూయేలు మరణించున తరువాత రామాలోనున్న అతని యింటి నివేశనములో సమాధి చేసిరి. తరువాత దావీదు పారాను అరణ్యమునకు వెళ్లెను. [I సమూ 25:1]

2. మాయోను ఊరిలో నున్నవాడు ఎవడు ? అతని భార్య పేరేమి ?

మాయోను ఊరివాడు నాబాలు. అతని భార్య పేరు అబీగయీలు. [I సమూ 25:2,3]

3. అబీగయీలు గుణములు ఏవి ?

అబీగయీలు సుబుద్ధిగలదై రూపసియైయుండెను. [I సమూ 25:3]

4. దావీదు ఎవరి సహాయముకోరి, ఎంతమంది పనివారిని పంపెను ?

దావీదు నాబాలుయొక్క సహాయముకోరి పదిమంది పనివారిని పంపెను. [I సమూ 25:5]

5, దావీదు తనతో నాబాలుకు విరోధముగా ఎంతమందిని తీసుకొని వెళ్లెను ? ఎంతమంది సామానులయొద్దయుండిరి ?

దావీదు నాబాలుకు విరోధముగా నాలుగు వందలమందిని తీసుకొని వెళ్లెను. రెండు వందలమంది సామానులయొద్ద ఉండిరి. [I సమూ 25:13]

6. అబీగయీలు దావీదును ఎచ్చట కలిసికొనెను ?

అబీగయీలు గార్ధబముమీద ఎక్కి పర్వతపు లోయలోనికి వచ్చుచుండగా, దావీదును అతని జనులును ఆమెకు ఎదురు పడిరి. ఆమె అచ్చట వారిని కలిసికొనెను. [I సమూ 25:20]

7. అబీగయీలు దావీదును చూచిన వెంటనే ఏమి చేసెను ?

అబీగయీలు దావీదును కనుగొని గార్ధబమునుండి త్వరగా దిగి దావీదుకు సాష్టాంగ నమస్కారము చేసెను. [I సమూ 25:23,24]

8. అబీగయీలు తన కానుకలను తీసుకొనుమని ఎవరిని వేడుకొనెను ? ఎవరికియ్యమని చెప్పెను ?

అబీగయీలు తన కానుకలను తీసుకొనుమని దావీదును వేడుకొనెను. అతని వెంబడించు పనివారికి ఇవ్వమని చెప్పెను.[I సమూ 25:27]

9. నాబాలు హృదయము ఎప్పుడు సంతోషించెను ? ఎప్పుడు అతని గుండె పగిలి, అతడు రాతివలె బిగిసిపోయెను ?

రాజు విందు చేసినట్లు అతడు ఇంటిలో త్రాగుచు బహు సంతోషించుచుండెను. అబీగయీలుకును దావీదుకు మధ్య జరిగిన సంగతులు అబీగయీలు అతనికి చెప్పినప్పుడు భయముచేత అతని గుండె పగిలెను, అతడు రాతివలె బిగిసిపోయెను.

10. నాబాలు ఎన్ని దినములైన తరువాత ఏవిధముగా మరణించెను ?

పది దినములైన తరువాత యెహోవా నాబాలును మొత్తగా అతడు మరణించెను. [I సమూ 25:38]

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. నాబాలును గురించి వ్రాయుము.

నాబాలు మాయోనునందు ఆస్తిగలవాడొకడు కాపురముండెను. అతడు బహు భాగ్యవంతుడు. మూడువేల గొర్రెలును వెయ్యిమేకలును ఉండెను. కర్మేలులో తన గొర్రెలబొచ్చు కత్తిరించుకొనెడివాడు. అతడు కాలేబు సంతతివాడు. [I సమూ 25:2,3]

2. నాబాలు యొక్క గుణములు ఏవి ? దానిని గురించి అబీగయీలు, అతని పనివాడు ఏమి చెప్పిరి ?

[i] నాబాలు మోటువాడు దుర్మార్గుడైయుండెను.I సమూ 25:3[ii] అబీగయీలు నాబాలును గురించి, దుష్టుడైన నాబాలును లక్ష్యపెట్టవద్దు, అతని పేరు అతని గుణములను సూచించుచున్నది. అతని పేరు నాబాలు మోటుతనము అతని గుణము అని దావీదుతో చెప్పెను.

[iii] నాబాలు బహు పనికిమాలినవాడు. ఎవనిని తనతో మాటలాడనియ్యడు అని అతని పనివాడు అతనిని గురించి చెప్పెను. [I సమూ 25:17]

3. దావీదు పంపిన పనినారితో నాబాలు ఏమిచెప్పెను?

నాబాలు దావీదు పనివారితో, దావీదు ఎవడు ? యెషయి కుమారుడెవడు ? తమ యజమానులను విడిచిపోయిన ఇప్పుడు అనేకులున్నారు. నేను సంపాధించుకొనిన

అన్నపానములను, నా గొర్రెలబొచ్చు కత్తిరించువారికొరకు నేను వధించిన మాసమును తీసి నేను బొత్తిగా ఎరుగని వానికిత్తునా అనెను. [I సమూ 25:10,17]

4. నాబాలుయొక్క పనివాడు అబీగయీలుతో దావీదును గురించియు అతని పనివారిని గురించియు చెప్పిన మంచి సాక్ష్యమేమి ?

నాబాలు పని వాడు అబీగయీలుతో అమ్మా, దావీదు అరణ్యములోనుండి మన యజమానుని కుశల ప్రశ్నలడుగుటకై దూతలను పంపించగా అతడు వారితో కఠినముగా మాటలాడెను. అయితే ఆ మనుష్యులు మాకెంతో ఉపకారము చేయుచున్నారు. మేము పొలములో వారిమధ్య సంచరించినంతసేపు అపాయముగాని నష్టముగాని మాకు సంభవిప నేలేదు. మేము గొర్రెలు  కాయుచున్నంతసేపు వారు రాత్రింబగళ్లు మా చుట్టు ప్రాకారముగా ఉండిరి అని మంచి సాక్ష్యము పలికెను. [I సమూ 25:14-16]

5. దావీదును సంధించుటకు త్వరపడిన అబీగయీలు తన పనివారితో దావీదుకు పంపినవి ఏవి ?

అబీగయీలు దావీదుకు రెండువందల రొట్టెలను, రెండు ద్రాక్షరసపు తిత్తులను, వండిన ఐదు గొర్రెల మాంసమును, ఐదు మానికెల వేచిన ధాన్యమును, నూరు ద్రాక్ష గెలలను, రెండు వందల అంజూరపు అడలను చేయించి పనివారితో పంపించెను. [I సమూ 25:18]

6. దావీదు నాబాలుకు విరోధముగా తాను ఏమి చేయబోవుననునది తన జనులతో చెప్పెను ? ఎందుకు ?

దావీదు తన జనులను చూచి, నాబాలుకు కలిగిన వాటి అంతటిలో ఏదియు పోకుండ ఈ అరణ్యములో అతని ఆస్తి అంతయు నేను వ్యర్ధముగా కాయుచువచ్చితిని. ఉపకారమునకు నాకు అపకారము చేసియున్నాడే. అతనికున్న వారిలో ఒక్క మగపిల్ల వానినైనను తెల్లవారునప్పటికి నేనుండనీయను; లేదా దేవుడు మరి గొప్ప అపాయము దావీదు శత్రువులకు కలుగజేయునుగాక అని జనులతో చెప్పెను..  [I సమూ 25:21,22]

7. దావీదుయొక్క బవిష్యత్తు ఎటువంటిదిగా యుండునని ప్రవచనముగా అబీగయీలు చెప్పెను ?

[i] నాయేలినవాడవగు నీవు యెహోవా యుద్ధములను చేయుచున్నావు గనుక  నా యేలినవాడవగు నీకు ఆయన శాశ్వతమైన సంతతినిచ్చును.

[ii] నీవు బ్రతుకు దినములన్నిటను నీకు అపాయము కలుగకుండును.

[iii] యెహోవా నా యేలినవాడవగు నిన్ను గూర్చి సెలవిచ్చిన మేలంతటిని నీకు చేసి, నిన్ను ఇశ్రాయేలీయులమీద అధిపతిగా నియమించును.

[iv] యెహోవా నా యేలినవాడవగు నీకు మేలు చేసిన తరువాత నీ దాసురాలనగు నన్ను జ్ఞాపకము చేసుకొనుమని అబీగయీలు దావీదుతో చెప్పెను.. [I సమూ 25:28,30,31]

8. దావీదుయొక్క జీవితములో ఎటువంటి కీడును సంభవించకూడదను ఆదంగముతో అబీగయీలు దావీదుతో చెప్పినది ఏమి ? ఎందుకు చెప్పెను ?

నా యేలినవాడవగు నీవు రక్తమును నిష్కారణముగా చిందించినందుకేగాని, నా యేలినవాడవగు నీవు పగతీర్చుకొనినందుకేగాని, మనోవిచారమైనను దు:ఖమైనను నా యేలినవాడవగు నీకు ఎంత మాత్రము కలుగక పోవును. నీవు బ్రతుకు దినములన్నిటను నీకు అపాయము కలుగకుండును. ఎందుకనగ నా యేలినవాడవగు నీవు యెహోవా యుద్ధములు చేయుచున్నావు అని అబీగయీలు దావీదుతో చెప్పెను. [I సమూ 25:28,31]

**VIII.** <u>వివరముగా జవాబులు వ్రాయుము</u>:

1. దావీదు పదిమంది పనివారితో, నాబాలు యొద్ధ ఏమి చెప్పుమని చెప్పెను ?

దావీదు పది మంది పనివారిని పిలిచి, మీరు నాబాలు యొద్దకు వెళ్ళి, నీకును నీ ఇంటికిని నీకు కలిగిన అంతటికిని క్షేమమవునుగాక అని పలికి ఈ వర్తమానమును చెప్ప వలెను. నీ గొర్రెల కాపరులు మా యొద్దనుండగా మేము వారికి ఏ కీడును చేసియుండలేదు. వారు కర్మేలులో నున్నంత కాలము వారేదియు పోగొట్టుకొనలేదు. నీ పనివారిని నీవు అడిగిన యెడల వారాలాగు చెప్పుదురు. కాబట్టి మా పనివారికి దయచూపుము. శుభదిన మున మేము వచ్చితిమి గదా, నీ కిష్టము వచ్చినట్టు నీ దాసులకును నీ కుమారుడైన దావీదుకును ఇమ్ము అని చెప్పుడని చెప్పెను. [I సమూ 25 5 -8]

2. నాబాలును అతనికున్న సమస్తమును నాశనము చేయుటకు వచ్చిన దావీదు యొద్ధ అబీగయీలు ఏమని వేడుకొనెను ?

అబీగయీలు దావీదుతో , నా యేలినవాడా, ఈ దోషము నాదని యెంచుము. నీ దాసురాలనైన నన్ను మాటలాడనిమ్ము, నీ దాసురాలనైన నేను చెప్పుమాటల ఆలకించుము. నా యేలినవాడా, దుష్టుడైన ఈ నాబాలును లక్షపెట్టవద్దు. అతని పేరు అతని గుణములను సూచించుచున్నది.. అతని పేరు నాబాలు, మోటుతనము అతని గుణము .

నా యేలినవాడు పంపిన పనివారు నాకు కనబడలేదు. నా యేలినవాడా,  యెహోవా జీవముతోడు ప్రాణహాని చేయకుండ యెహోవా నిన్ను ఆపియున్నాడు. నీ చెయ్యి నన్ను రక్షించెనన్నమాట నిజమని యెహోవా జీవముతోడు నీ జీవముతోడును అని ప్రమాణము చేయుచున్నాను అని చెప్పెను..

3. అబీగయీలు దావీదుయొద్ద అతని గురించి పొగడి చెప్పినదేమి ?

అబీగయీలు దావీదుతో నా యేలినవాడవగు నీవు యెహోవా యుద్ధములను చేయుచున్నావు గనుక నీకు ఆయన శాశ్వతమైన సంతతినిచ్చును. నీవు బ్రతుకు దినములన్నిటను నీకు అపాయము కలుగకుండును. నిన్ను హింసించుటకైనను నీ ప్రాణము తీయుటకైనను ఎవడైన ఉద్దేశించిన యెడల, నా యేలినవాడవగు నీ ప్రాణమును నీ దేవుడైన యెహోవాయొద్దనున్న జీవపు మూటలో కట్టబడును. ఒకడు వడిసెలతో రాయి విసిరినట్లు ఆయన నీ శత్రువుల ప్రాణములను విసిరివేయును. యెహోవా నా యేలినవాడ వగు నిన్ను గూర్చి సెలవిచ్చిన మేలంతటిని నీకు చేసి నిన్ను ఇశ్రాయేలీయులమీద అధిపతిగా నిర్ణయించును. యెహోవా నా యేలినవాడవగు నీకు మేలు చేసిన తరువాత నీవు నీ దాసురాలనగు నన్ను జ్ఞాపకము చేసికొనుమని చెప్పెను .[I సమూ 25:28-31]

4. దావీదును తన బుద్ధిపూర్వకమైన మాటలవలనను, కానుకలవలనను శాంతపరచిన అబీగయీలుతో దావీదు ఏమి చెప్పెను ?

దావీదు అబీగయీలుతో, నాకు ఎదురుపడుటకై నిన్ను పంపిన ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు స్తోత్రము కలుగునుగాక. నేను పగ్ తీర్చుకొనకుండగను ఈ దినమున ప్రాణము తీయకుండను నన్ను ఆపినందుకై నీవు ఆశీర్వాదము నొందుదువుగాక. నీవు చూపిన బుద్ధివిషయమై నీకు ఆశీర్వాదము కలుగునుగాక. నీవు త్వరపడి నన్ను ఎదుర్కొనబోయిన యెడల, నీకు హాని చేయకుండ నన్ను ఆటంకపరచిన ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా జీవముతోడు తెల్లవారులోగా నాబాలుకు మగవాడొకడును విడువబడడన్న మాట నిశ్చయమని చెప్పెను.  [I సమూ 25:32-34]

5. దావీదు నాబాలుకు విరోధముగా వచ్చిన దినమున జరిగిన సంగతులన్నియు నాబాలుకు తెలుపకుండుటకు గల కారణమేమి ? చెప్పిన తరువాత ఏమి జరిగెను ?

అబీగయీలు నాబాలు యొద్దకు వచ్చినప్పుడు, రాజు విందు చేసినట్లు, అతడు ఇంటిలో విందుచేసి, త్రాగుచు బహు సంతోషించుచు మత్తుగానుండెను. గనుక తెల్లవారు

వరకు ఆమె అతనితో కొద్ది గొప్ప మరేమియు చెప్పక ఊరకుండెను. నాబాలుకు మత్తు తగ్గినప్పుడు అతని భార్య అతనితో ఆ సంగతులు తెలియజెప్పగా భయముచేత అతని గుండెలు పగిలెను. అతడు రాతివలె బిగిసికొనిపోయెను. పది దినములైన తరువాత యెహోవా నాబాలును మొత్తగా అతడు చనిపోయెను.[I సమూ 25:36-38]

**IX. నీతిబోధ:- మనము ఇతరులకు విరోధముగా కఠినమైన మాటలను ఉపయోగించకూడదు.**

- - - - - - - -

Standard : 6 పాఠము - 5

## సౌలుయొక్క మరణము [I సమూ 28:1-19;31; II సమూ 1]

**I. కంఠత వాక్యము:**

**యెషయా, 55: 7,8 :-** భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను. దుష్టులు తమ తలంపులను మానవలెను. వారు యెహోవావైపు తిరిగినయెడల ఆయన వారియందు జాలిపడును. వారు మన దేవునివైపు తిరిగిన యెడల ఆయన బహుగా క్షమించును. నా తలంపులు మీ తలంపులవంటివికావు. మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు. ఇదే యెహోవా వాక్కు.

**II. జతపరచుట:**

| | | | |
|---|---|---|---|
| 1. | షూనేము | - ఫిలిష్తీయుల దండు | [I సమూ 28:4] |
| 2. | సౌలు | - యెహోవా ఆజ్ఞకు లోబడినవాడు | [I సమూ 28:18] |
| 3. | సౌలు | - గిల్బోవ పర్వతము | [I సమూ 31:8] |
| 4. | బెత్సాను | - గోడ | [I సమూ 31:12] |
| 5. | సౌలు శల్యము | - పిచుల వృక్షము | [I సమూ 31:13] |

**III. ఖాళీలను పూర్తిచేయుము:**

1. ____________________ దావీదును చూచి నిన్ను ఎప్పటికి నాకు సంరక్షకుడుగా నిర్ణయింతుననెను. [ఆకీషురాజు]
2. సౌలు కర్ణపిశావము గలవారిని, __________________________ దేశములోనుండి వెళ్లగొట్టెను. [చిల్లంగివారిని]

3. ఫిలిష్తీయులు దండెత్తి షూనేములో దిగగా, ఇశ్రాయేలీయులు ______________ లో దిగిరి. [గిల్బోవ]

4. ___________ ఫిలిష్తీయుల దండును చూచి మనస్సునందు భయకంపము నొందెను. [సౌలు]

5. సౌలు యెహోవా యొద్ద విచారణచేయగా యెహోవా ______________________నైనను ____________________ నైనను ప్రవక్తలద్వారానైనను ఏమియు సెలవియ్యకుండెను. [స్వప్నముద్వారా, ఊరీము ద్వారా]

6. ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయుల యెదుట పారిపోయి ______________ పర్వతము వరకు ఫిలిష్తీయులు వారిని హతమార్చిరి. [గిల్బోవ]

7. ఫిలిష్తీయులు, సౌలు మొండెమును ______________ పట్టణపు గోడకు తగిలించిరి. [బేత్షాను]

8. యెహోవా ఆజ్ఞ ఇచ్చినప్పటికిని, సౌలు ________________________ లందరిని హతము చేయనందున, అతడు ఒక ______________________ చేతిలో మృతిచెందవలసి వచ్చెను. [అమాలేకీయు, అమాలేకీయుని]

9. సౌలు, అతని కుమారుల శల్యములను తీసి ______________ లోని పిచుల వృక్షము క్రింద పాతి పెట్టిరి. [యాబేషు]

10. సౌలు మరణించిన తరువాత దావీదు అమాలేకీయులను హతము చేసి _______________ తిరిగి వచ్చెను. [సిక్లగుకు]

11. సౌలును చంపిన అమాలేకీయుడు సౌలు తలమీదనున్న ____________ను, ______________ను దావీదు యొద్దకు తీసుకొనివచ్చెను [కిరీటము, హస్త కంకణము]

IV <u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u>:.

1. ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయుటకు దావీదును తనతో కూడ బయలుదేరి రావలనని పిలిచిన రాజు ఎవరు ? ఆకీషు

2. కర్ణపిశాచము గలవారిని చిల్లంగివారిని దేశములోనుండి వెళ్లగొట్టినదెవరు ?
సౌలు

3. సౌలు మిక్కిలి భయపడి యెహోవాయొద్ద విచారించినప్పుడు ఏమి సంభవించెను ?

ఏమియు సెలవియ్యకుండెను.

4. సౌలు మారువేషము ధరించుకొని ఎచ్చటికి వెళ్లెను ?

ఏన్దోరుకు

5. సౌలు ఏ పర్వతమందు మరణించెను ?

గిల్బోవ పర్వతము

6. సౌలును చంపినదెవరు ?

అమాలేకీయుడు

V. <u>**ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**</u>

1. "నీవును నీ జనులును నాతోకూడ యుద్ధమునకు బయలుదేరి రావలెను" [I సమూ 28:1]

**ఎవరు** - ఆకీషు రాజు **ఎవరితో** - దావీదుతో

2. "అలాగైతే నిన్ను ఎప్పటికి నాకు సంరక్షకుడుగా నిర్ణయింతును"

**ఎవరు** - ఆకీషు రాజు **ఎవరితో** - దావీదుతో

3. "సున్నతి లేని వీరువచ్చి నన్ను పొడిచి అసహ్యము చేయకుండునట్లు నీ కత్తిని దూసి దాని చేత నన్ను పొడువుము" [I సమూ 31:4]

**ఎవరు** - సౌలు **ఎవరితో** - అంబులుపేయువానితో

4. [a] "నీవెక్కడనుండి వచ్చితివి"

[b] "జరిగిన సంగతులేవో నాతో చెప్పుము" [II సమూ 1:3,4]

**ఎవరు** - దావీదు **ఎవరితో** - సౌలు దండులోనుండి వచ్చిన అమాలేకీయునితో

5. "నా ప్రాణము ఇంక నాలో ఉన్నదిగాని తల త్రిప్పుచేత నేను బహు భాదపడుచున్నాను, నీవు నాదగ్గర నిలువబడి నన్ను చంపును" [II సమూ 1:10]

**ఎవరు** - సౌలు **ఎవరితో** - అమాలేకీయునితో

6. "భయపడక యెహోవా అభిషేకించిన వానిని చంపుటకు నీవేల అతనిమీద చెయ్యి ఎత్తితివి ? [II సమూ 1:16]

**ఎవరు** – దావీదు **ఎవరితో** - సౌలు మరణమును గురించి తెలిపిన అమాలేకీయునితో

VI. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>**:

1. నీ దాసుడనైన నేను చేయబోవు కార్యము ఏదో అది నీవు ఇప్పుడే తెలిసికొందువని దావీదు ఆకీషుతో చెప్పిన దానికి  ఆకీషుయొక్క ప్రత్యుత్తరమేమి ?

   ఆకీషు దావీదుతో అలాగైతే నిన్ను ఎప్పటికి నాకు సంరక్షకునిగా నిర్ణయింతుననెను. [I సమూ 28:2]

2. సమూయేలు మరణించిన తరువాత, సౌలు ఎవరిని దేశమునుండి వెళ్లగొట్టెను ?

   సౌలు కర్ణపిశాచముగలవారిని చిల్లంగివారిని దేశమునుండి వెళ్లగొట్టెను. [I సమూ 28:3]

3. సౌలు రాజ్యముయొక్క అంతమందు యుద్ధమునకు ఫిలిష్తీయులును, ఇశ్రాయేలీయులును ఏఏ స్థలములయందు దిగిరి ?

   ఫిలిష్తీయులు షూనేములో దిగగా ఇశ్రాయేలీయులు గిల్బోవలో దిగిరి. [I సమూ 28:4]

4. ఫిలిష్తీయుల దండును చూచినప్పుడు సౌలుయొక్క మనస్సు ఏవిధముగా యుండెను ?

   సౌలు ఫిలిష్తీయుల దండును చూచి మనస్సునందు భయకంపమునొందెను. [I సమూ 28:5]

5. ఫిలిష్తీయుల దండును చూచి భయకంపితుడైన సౌలు, యెహోవాయొద్ద విచారణచేయగా ఏమి సంభవించెను?

   సౌలు యెహోవాయొద్ద విచారణచేయగా యెహోవా స్వప్నము ద్వారానైనను, ఊరీముద్వారానైనను ,ప్రవక్తలద్వారానైనను ఏమియు సెలవియ్యకుండెను.  [I సమూ 28:6]

6. ఫిలిష్తీయులు సౌలును, అతని కుమారులను వెంటాడి ఏమి చేసిరి ?

   ఫిలిష్తీయులు సౌలుయొక్క కుమారులైన యోనాతానును, అబీనాదాబును, మెల్కీషువను వెంటాడి హతము చేసిరి. యుద్ధములో సౌలు ఓడిపోవుచుండగా  అతడ్ అంబులు వేయువారి కంటబడి వారిచేత బహు గాయములు నొందెను. [I సమూ 31:2,3]

7. సౌలు అంబులువేయువారిచేత గాయపడినప్పుడు తన ఆయుధములు మోయువానితో ఏమని చెప్పెను ?

   సౌలు తన ఆయుధములు మోయువానితో - సున్నతిలేని వీరు వచ్చి నన్ను పొడిచి అపహాస్యము చేయకుండునట్లు నీ కత్తి దూసి దానిచేత నన్ను పొడువుమని తన ఆయుధములు మోయువానితో చెప్పెను [I సమూ 31:4]

8. నీవు నీ కత్తిదూసి నన్ను పొడువుము అని తన ఆయుధములు మోయువానితో చెప్పినప్పుడు అతడు చెప్పిన ప్రత్యుత్తరమేమి? అప్పుడు సౌలు ఏమిచేసెను ?

సౌలుయొక్క ఆయుధములు మోయువాడు భయముచేత ఆలాగు చేయనొల్లకుండెను గనుక సౌలు తన కత్తి పట్టుకొని దానిమీద పడెను. [I సమూ 31:4]

9. సౌలు మరణించినది ఆయుధములు మోయువాడు చూచినప్పుడు, ఏమి చేసెను ?

సౌలు మరణమాయెనని ఆయుధములు మోయువాడు చూచి, తానును తన కత్తిమీద పడి అతనితోకూడ మరణమాయెను. [I సమూ 31:5]

10. . సౌలు యోనాతాను మరణించినది వినిన దావీదు ఏమి చేసెను ?

దావీదు అతని మనుష్యులు తమ వస్త్రములను చింపుకొని దు:ఖపడుచు, ఏడ్చుచు సాయంకాలము వరకు ఉపవాసముండిరి. తరువాత సౌలును గూర్చియు అతని కుమారుడైన యోనాతానును గూర్చియు ధనుర్గీత మొకటి చేసి దానినిబట్టి విలాపము సలిపెను. [II సమూ 1:11,12,17]

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. ఫిలిశ్తీయులు ఇశ్రాయేలీయులమీదికి యుద్ధము చేయుటక్యే తన దండును సమకూర్చినప్పుడు ఆకీషు రాజు దావీదును చూచి ఏమి చెప్పెను ? అందుకు దావీదు చెప్పిన ప్రత్యుత్తమేమి ?

ఆకీషు ర్రాజు దావీదుని పిలిచి, నేను దండెత్తగా నీవును నీ జములును నాతో కూడ యుద్ధమునకు బయలుదేరి రావలెనని చెప్పెను. అందుకు దావీదు - నీ దాసుడనైన నేను చేయబోవు కార్యములు ఏదో అది నీవు ఇప్పుడు తెలిసికొందువనెను [I సమూ 28:1,2].

2. యుద్ధమందు హతమైన వారిని దోచుకొనుటకు మరునాడు ఫిలిష్తీయులు వచ్చినప్పుడు వారు చూచినదేమి ? చేసినది ఏమి ?

మరునాడు ఫిలిష్తీయులు హతమైనవారిని దోచుకొన వచ్చి గిల్బోవ పర్వతముమీద పడియున్న సౌలును అతని ముగ్గురు కుమారులను కనుగొని, సౌలు తలను ఛేధించి అతని ఆయుధములను తీసి తమ బొమ్మల గుళ్లలో జనులలోను జయ వర్తమానము తెలియజే యుటకై ఫిలిష్తీయులు నలు దిశలు వాటిని పంపిరి..మరియు అతని ఆయుదములను అష్తారోతు గుడిలో ఉంచి అతని మొండెమును బేత్షాను పట్టణపు గోడకు తగిలించిరి.

3. ఫిలిష్తీయులు సౌలుకు చేసిన దానిని యాబేష్గిలాదువారు విని వారి ఏమి చేసిరి ?

యాబేష్గిలాదు బలగాలులందరు లేచి రాత్రియంత నడచి  సౌలు మొండెమును అతని కుమారుల కళేబరములను బేత్షాను పట్టణపు గోడమీదనుంచి దించి యాబేషునకు తిరిగి వచ్చి వాటిని దహనము చేసిరి. వారి శల్యములను తీసి యాబేషులోని పిచుల వృక్షము క్రింద .పాతిపెట్టి యేడు దినములు ఉపవాసముండిరి. .[I సమూ 31:12,13]

4. సౌలు దండునుండి వచ్చిన వారితో దావీదు అడిగినదేమి ? దానికి అతడిచ్చిన ప్రత్యుత్తరమేమి ?

సౌలు మరణించిన తరువాత, దావీదు అమాలేకీయులను హతముచేసి సిక్లగులో రెండు దినములుండెను. మూడవ దినమున బట్టలు చింపుకొని తలమీద ఱుగ్గిపోసికొనిన యొకడు సౌలు యొద్దనున్న దండులోనుండి వచ్చెను. అతడు దావీదున దర్శించి  సాగిల పడి నమస్కారము చేయగా, దావీదు అతనిని చూచి నీ వెక్కడనుండి వచ్చితివని యడిగెను. అందుకు వాడు - ఇశ్రాయేలీయుల సైన్యములోనుండి నేను తప్పించుకొని వచ్చితిననెను.

జరిగిన సంగతులేవో నాతో చెప్పుమని దావీదు సెలవియ్యగా, వాడు జనులు యుద్ధమందు నిలువలేక పారిపోయిరి. అనేకులు పడి చచ్చిరి. సౌలు అతని కుమారుడైన యోనాతాను మరణమైరి అనెను. [II సమూ 1:1-4]

5. దావీదుకు సౌలుయొక్క మరణమును తెలిపినదెవరు ? అతనికి దావీదు ఏమిచేసెను ?

సౌలు దండునుండి వచ్చినవాడు సౌలుయొక్క మరణమును గురించి దావీదుకు తెలిపెను. అప్పుడు దావీదు భయపడక యెహోవా అభిషేకించిన వానిని చంపుటకు నీవేల అతనిమీద చెయ్యి ఎత్తితివి ? యెహోవా అభిషేకించిన వానిని నేను చంపితినని నీవు చెప్పితివే, నీ నోటి మాటయే నీమీద సాక్ష్యము గనుక నీ ప్రాణమునకు నీవే ఉత్తరవాదివని వానితో చెప్పి, తనవారిలో ఒకనిని పిలిచి నీవు పోయి వానిని చంపుమనగా, అతడు వానిని కొట్టి చంపెను. [II సమూ 1:13-15]

6. సౌలు అతని కుమారుడైన యోనాతాను చనిపోయిరని నీ కెట్లు తెలుసునని దావీదు సౌలుయొక్క మరణమును గురించి తెలిపిన వానిని అడిగినప్పుడు వాడు దావీదుయొద్ద చెప్పినదేమి ?

గిల్బోవ పర్వతమునకు నేను అకస్మత్తుగా వచ్చినప్పుడు, సౌలు తన ఈటెమీద ఆనుకొనియుండెను. ఆయన నన్ను చూచి నీవెవడవని నన్నడిగెను. నేను అమాలేకీ

యుడనని చెప్పితిని. నీవు నా దగ్గర నిలువబడి నన్ను చంపుమని సెలవియ్యగా, ఈ లాగున పడీన తరువాత అతడు బ్రతుకడని నేను నిశ్చయించుకొని అతని దగ్గర నిలిచి అతని చంపితిని. తరువాత అతని తలమీదనున్న కిరీటమును హస్తకంకణములను తీసికొని నా యేలినవాడయైన నీ యొద్దకు వాటిని తెచ్చియున్నాననెను. [II సమూ 1:6-10]

**VIII.** <u>నీతిబోధ</u>: **ఎవరును తమ పాపములో నశించిపోవుటకు దేవుకిష్టములేదు. ప్రతి ఒక్కరు తమ దుర్మార్గతనుండి మరలి తమ యెదుట జీవించవలెనని ఆయన కోరుచున్నాడు. .**

- - - - - - - -

Standard - 6 పాఠము - 6

## దావీదు రాజుయొక్క పరిపాలన [భాగము - I]

[II సమూ 2:1-4; 5:1-10; 6:1; I దిన 28:2,3,6; 29: 2-9 ]

**I.** **<u>కంఠత వాక్యములు</u>**:

**<u>కీర్తనలు 42:1,2</u>** :- దుప్పి నీటి వాగులకొరకు ఆశపడునట్లు, దేవా, నీ కొరకు నా ప్రాణము ఆశపడుచున్నది. నా ప్రాణము దేవుని కొరకు తృష్ణగొనుచున్నది. జీవము గల దేవునికొరకు తృష్ణగొనుచున్నది. దేవుని సన్నిధికి నేనెప్పుడు వచ్చెదను, ఆయన సన్నిధిని నేనెప్పుడు కనబడెదను.

**II.** **<u>జతపరచుము</u>**:

| | | | |
|---|---|---|---|
| 1. | అహీనోయము | - దావీదుయొక్క భార్య | [II సమూ 2:2] |
| 2. | అబీగయీలు | - దావీదుయొక్క భార్య | [II సమూ 2:2] |
| 3. | సీయోనుకోట | - దావీదు పురము | [II సమూ 5:7] |
| 4. | బాయిలా యెహూదా | - దేవుని మందసము | [II సమూ 6:2] |
| 5. | అబీనాదాబు | - గిబియా | [II సమూ 6:3] |
| 6. | ఉజ్జాయు | - అబీనాదాబు కుమారుడు | [II సమూ 6:3] |
| 7. | అహ్యాయు | - అబీనాదాబు కుమారుడు | :[II సమూ 6:3] |
| 8. | సరళ వృక్షము | - సితారా | :[II సమూ 6:5] |
| 9. | ఉజ్జా | - దేవుని కోపము | :[II సమూ 6:7] |
| 10. | ఓబేదెదోము | - గిత్తీయుడు | :[II సమూ 6::11] |

11. ఓబేదెదోము - యెహోవా మందసము :[II సమూ 6::11]

12. మికాలు - సౌలు కుమార్తె :[II సమూ 6::16]

13. సొలొమోను - దావీదు కుమారుడు [ దిన 28:6]

**III. ఖాళీలను పూర్తిచేయుము::**

1. సౌలు మరణించిన తరువాత______________ వారు దావీదును _____________లో రాజుగా పట్టాభిషేకము చేసిరి. [యూదా, హెబ్రోను]
2. ఇశ్రాయేలీయులవారి పెద్దలందరు హెబ్రోనులో ___________________వారి మీద రాజగుటకై దావీదును పట్టాభిషేకము చేసిరి. [ఇశ్రాయేలు]
3. దావీదు పురమనబడిన ______________ కోటను దావీదు స్వాధీన పరచుకొనెను. [సీయోను]
4. _____________ అంతకంతకు వర్ధిల్లెను. సైన్యములకధిపతియగు _______________ అతనికి తోడుగాయుండెను. [దావీదు, యెహోవా]
5. సౌలు కుమార్తెయైన _______________ దావీదును తన మనస్సులో హీనపరచినందున మరణము వరకు __________ కనకపోయెను. [మీకాలు, పిల్లలను]
6. దేవుని మందిరము కట్టుటకు జనులు మన:పూర్వకముగా యెహోవాకు ______________ ఇచ్చిరి. అందుచేత రాజైన _____________ కూడను బహు సంతోషించెను.
   [కానుకలు, దావీదు]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము:.**

1. సౌలుయొక్క మరణము తరువాత రాజైనది ఎవరు ?
   దావీదు
2. దావీదు రాజుగా ఎన్ని మారులు అభిషేకింపబడెను ?
   రెండు మారులు
3. దావీదు యూదావారి మీదను ఇశ్రాయేలువారి మీదను రాజుగా ఎచ్చట అభిషేకించబడెను ?
   హెబ్రోనులో
4. దావీదు ఏ వయస్సునందు రాజాయెను ?

ముప్పది

5. దావీదు హెబ్రోనులో యూదావారిమీద ఎన్ని సంవత్సరములు పరిపాలన చేసెను ?

యేడు సంవత్సరముల ఆరు మాసములు

6. దావీదు యెరుషలేములో ఇశ్రాయేలు యూదావారందరిమీద ఎన్ని సంవత్సరములు పరిపాలన చేసెను ?

33 సంవత్సరములు

7. దావీదు ఏ కోటను స్వాదీనపరచుకొనెను ?

సీయోను కోటను

8. ఓబేదెదోము ఇంటినుండి దేవుని మందసము దావీదు ఎచ్చటికి తెచ్చెను ?

దావీదు పురమునకు

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "యూదా పట్టణములోనికి నేను పోవుదునా ?" [II సమూ 2:1]

**ఎవరు** - దావీదు **ఎవరితో** - యెహోవాతో

2. "మేము నీ ఎముక వంటివారము రక్త సంబంధులము" [II సమూ 5:1]

**ఎవరు** - ఇశ్రాయేలీయుల సకల గోత్రములవారు **ఎవరితో** - హెబ్రోనులోనున్న దావీదుతో

3. [a] "దావీదు లోపలికి రాలేదు"

[b] "గ్రుడ్డివారును కుంటివారును నిన్ను తోలివేతురు" [II సమూ 5::7]

**ఎవరు** - యెబూసీయులు **ఎవరితో** - దావీదుతో

4. "ఇంతకంటె మరి ఎక్కువగా నేను తృణీకరింపబడి నా దృష్టికి నేను అల్పుడనైతిని" [II సమూ 6:22]

**ఎవరు** - దావీదు **ఎవరితో** - సౌలు కుమార్తెయైన మీకాలుతో

5. [a] "నీవు యుద్ధములు జరిగించి రక్తము ఒలికించినవాడవు"

[b] "నీవు నా నామమునకు మంధిరమును కట్టించకూడదు"" [I దిన 28:3]

**ఎవరు** - దేవుడు **ఎవరితో** - దావీదుతో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:

1. సౌలుయొక్క మరణమునకు తరువాత దావీదు మొట్టమొదటిగా ఎచ్చట ఎవరిద్వారా పట్టాభిషేకము చేయబడెను ?

మొట్టమొదటిగా యూదావారు హెబ్రోనులో దావీదుకు పట్టాభిషేకము చేసిరి. [II సమూ 2::4]

2. దావీదు రెండవ మారు ఎచ్చట ఎవరిద్వారా పట్టాభిషేకము చేయబడెను ?

రెండవ మారు ఇశ్రాయేలువారి పెద్దలందరు దావీదును హెబ్రోనులో పట్టాభిషేకము చేసిరి.[II సమూ 5:3]

3. దావీదు రాజైనప్పుడు అతని వయస్సు ఎంత ? అతడు ఎన్ని సంవత్సరములు పరిపాలన చేసెను ?

దావీదు రాజైనప్పుడు ముప్పది యేడేండ్లవాడై యుండెను. అతడు నలువది సంవత్సరములు పరిపాలన చేసెను. .[II సమూ 5::4].

4. దావీదు హెబ్రోనులోను, యెరుషలేములోను క్రమముగా ఎన్ని సంవత్సరములు పరిపాలన చేసెను ?

దావీదు హెబ్రోనులో యూదావారిమీద **యేడు సంవత్సరముల ఆరుమాసములు**, యెరుషలేములో ఇశ్రాయేలు యూదాల వారందరిమీద **ముప్పదిమూడు** సంవత్సరములు పరిపాలన చేసెను. .[II సమూ 5::5] .

5. దావీదు అంతకంతకు వర్ధిల్లుటకు కారణమేమి ?

సైన్యములకధిపతియగు యెహోవా అతనికి తోడుగా ఉన్నందున అంతకంతకు దావీదు వర్ధిల్లెను. .[II సమూ 5:10]

6. దేవుని మందసమును తీసికొనివచ్చుటకు దావీదు ఎంతమందిని సమకూర్చుకొని పోయెను ? దేవుని మందసమును దేనిపై ఎక్కించుకొని తెచ్చిరి ?

ఇశ్రాయేలీయులలో ముప్పది వేలమందిని సమకూర్చుకొని దావీదు వెళ్లెను. దేవుని మందసమును క్రొత్తబండిమీద ఎక్కించి తెచ్చెను. .[II సమూ 6:1,3]

7. దేవుని మందసము బాయిలా యెహోదాలో ఎవరి ఇంటిలో ఉండెను ? మందసమును ఎక్కించిన బండిని తోలినదెవరు ?

దేవుని మందసమును బాయిలా యెహోదాలో అబీనాదాబు ఇంటిలో ఉండెను. అబీనాదాబు కుమారులైన ఉజ్జాయును అహ్యోయును మందసమును ఎక్కించిన క్రొత్త బండిని తోలిరి ..[II సమూ 6::3]

8. ఉజ్జా మరణించిన స్థలమునకు దావీదు పెట్టిన పేరేమి ?

యెహోవా ఉజ్జాను మొత్తుటవలన మరణించెను.దావీదు వ్యాకులపడి ఆ స్థలమునకు **పెరెజ్ ఉజ్జా** అని పేరుపెట్టెను...[II సమూ 6::8]

9. దేవునియొక్క మందసమును దావీదు ఓబేదెదోము ఇంటినుండి దావీదు పురమునకు ఎందుకు తెచ్చెను ?

దేవుని మందసము ఉండుటవలన యెహోవా ఓబేదెదోము ఇంటివారిని అతనికి కలిగిన దానినంతటిని  ఆశీర్వదించు చున్నాడను సంగతి దావీదునకు వినబడగా, దావీదు పోయి దేవిని మందసమును ఓబేదెదోము ఇంటిలోనుండి దావీదు పురమునకు ఉత్సవముతో తీసుకొనివచ్చెను. ...[II సమూ 6::12]

10. దేవుని మందసము దావీదు పురమునకు వచ్చినప్పుడు, సౌలు కుమార్తెయగు మీకాలు దావీదును కిటికీలోనుండి చూచెను. అతడు యెహోవా సన్నిధిని గంతులు వేయుచు నాట్యమాడుట చూచి తన మనస్సులో అతనిని హీనపరచెను. ..[II సమూ 6::16]

11. దేవుని మందసమునకు ముందు గంతులు వేయుచు నాట్యమాడుచున్న దావీదును హీనపరచిన మికాలుకు దొరికిన శిక్ష ఏమి ?

దావీదును హీనపరచిన మీకాలుకు మరణము వరకు పిల్లలు కనక పోయెను. .. .[II సమూ 6::23]

12. దేవుని మందిరమును కట్టుటకు అవసరమైన వస్తువులను సేకరించినది ఎవరు ? దేవుని మంధిరమును దాని ఆవరణములను కట్టించినదెవరు ?

దావీదు దేవుని మంధిరమును కట్టుటకు అవసరమైన వస్తువులను సమకూర్చెను [I దిన 29:2]. సొలొమోను దేవునియొక్క మందిరమును  ఆవరణములను కట్టించెను. [I దిన 28:6].

13. తనకు సొంతమైన బంగారమును వెండిని దేవుని మందిరమునకు ఇచ్చినది ఎవరు ?

దావీదు దేవుని మందిరముపైయున్న ఆసక్తివలన తనకు సొంతమైన బంగారము వెండిని దేవుని మందిరమునకు ఇచ్చెను. [I దిన 29:3].

14. ఇశ్రాయేలీయుల గోత్రపు అధిపతులును సహస్రాధిపతులును శతాధిపతులును ఇచ్చిన కానుకలను చూచి సంతోషించినదెవరు ? బహుగా సంతోషించినదెవరు ? ఎందుకు ?

ఇశ్రాయేలీయుల గోత్రపు అధిపతులును, సహస్రాధిపతులును , శతాధిపతులును ఇచ్చిన కానుకలను చూచి జనులు సంతోషపడిరి. దావీదు రాజు బహుగా సంతోషించెను.

పూర్ణమనస్సుతో యెహోవాకు ఇచ్చియుండిరి గనుక వారు ఆలాగు మన:పూర్వకముగా ఇచ్చినందుకు జనులు సంతోషించిరి. [I దిన 29:9]

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. సౌలు మరణము తరువాత దావీదు యెహోవాయొద్ద ఏమని విచారించెను ?

   యూదా పట్టణములలోనికి నేను పోవుదునా అని దావీదు యెహోవాయొద్ద విచారించెను. అందుకు యెహోవా పొమ్మని సెలవిచ్చెను. నేను పోవలసిన స్థలమేదని దావీదు అడుగగా, హెబ్రోనుకు పొమ్మని యెహోవా సెలవిచ్చెను. [II సమూ 2:1]

2. సౌలుయొక్క మరణము తరువాత దావీదు మొదటిగా ఎచ్చట ఎవరిద్వారా రాజుగా పట్టాభిషేకము చేయబడేను ? రెండవమారు ఎచ్చట? ఎవరి ద్వారా రాజుగా పట్టాభిషేకము చేయబడెను ?

   యూదా జనులు మొదటిగా దావీదుకు హెబ్రోనులో యూదావారిపై రాజుగా పట్టాభిషేకము చేసిరి. రెండవదిగా ఇశ్రాయేలు పెద్దలు దావీదును హెబ్రోనులో ఇశ్రాయే లీయుల వారిమీద రాజుగా పట్టాభిషేకము చేసిరి.

3. హెబ్రోనులో యూదావారిపై రాజుగాయున్న దావీదుయొద్ద ఇశ్రాయేలీయుల గోత్రములవారు వచ్చి ఏమని వేడుకొనిరి ?

   ఇశ్రాయేలీయుల గోత్రములవారు దావీదుయొద్దకు వచ్చి - మేము నీ యెముకవంటివారము రక్తసంబంధులము. పూర్వకాలమున సౌలు మామీద రాజైయుండగా నీవు ఇశ్రాయేలీయుల్లను నడిపించువాడవైయుంటివి. అయితే ఇప్పుడు నీవు ఇశ్రాయేలీ యులనుబట్టి నా జనులను పాలించువారిమీద అధిపతివై యుందువని యెహోవా నిన్ను గూర్చి సెలవిచ్చుచున్నాడని చెప్పిరి...[II సమూ 5:1,2]

4. దావీదు యెరుషలేముకు వెళ్లి ఏవిధముగా సీయోను కోటను పట్టుకొనెను ?

   యెబూసీయులు దేశములో నివాసులైయుండగా రాజును అతని పక్షమువారును యెరుషలేముకు వచ్చిరి. యెబూసీయులు దావిదు లోపలికి రాలేడని తలంచి, నీవు వచ్చిన యెడల ఇచ్చట గ్రుడ్డివారును కుంటివారును నిన్ను తోలివేతురని దావీదుకు వర్తమానము పంపిరి. అయినను దావీదు అతని జనులు నీటి కాలువలపై వెళ్లి వారిని హతము చేసి సీయోను కోటను స్వాధినము చేసికొనెను....[II సమూ 5:6-8]

5. దేవుని మందసమును యెరుషలేముకు తెచ్చుచున్నప్పుడు ఉజ్జా ఎందుకు మరణించెను ? వివరించుము.

ఇశ్రాయేలీయులు దేవుని మందసమును నాకోను కళ్లము దగ్గరకు వచ్చినప్పుడు ఎడ్లకు కాలు జారినందున ఉజ్జా చేయిచాపి దేవుని మందసమును పట్టుకొనెను. యెహోవా కోపము ఉజ్జామీద రగులుకొనెను. అతడు చేసిన తప్పునుబట్టి దేవుడు ఆ క్షణమందే అతని మొత్తగా అతడు అక్కడనే దేవుని మదసనొద్దపడి చనిపోయెను. [IIసమూ 6:6,7]

6. ఉజ్జా మరణించిన తరువాత దావీదు యుహోవా మందసమును ఏమిచేసెను ? ఎందుకు ?

ఉజ్జా మరణించిన తరువాత  దావీదు యెహోవాకు భయపడి, యెహోవా మందసమును దావీదు
పురములోనికి తన యొద్దకు తెప్పింపనొల్లక గిత్తీయుడగు ఓబేదెదోము ఇంటివరకు తీసికొనివచ్చి అచ్చట ఉంచెను. ....[II సమూ 6:9,10]

7. దావీదు దేవుని మందసమును ఓబేదెదోము ఇంటినుండి యెరుషలేముకు తెచ్చునప్పుడు ఏమి చేసెను ?

యెహోవా మందసము మోయువారు ఆరేసి అడుగులు సాగగా ఎద్దు ఒకటియు క్రొవ్విన దూడ ఒకటియు వధింపబడెను. దావీదు నారతో నేయబడిన ఏఫోదును ధరించిన వాడై శక్తికొలది యెహోవా సన్నిధిని నాట్యమాడుచుండెను. ఈలాగున దావీదు, ఇశ్రాయేలీ యులందరును ఆర్బాటముతోను బాకా నాధములతోను యెహోవా మందసమును తీసుకొనివచ్చిరి. [II సమూ 6:13-15]

8. యెహోవాకు తమ కానుకలను మన:పూర్వకముగా ఇచ్చువారెవరైన మీలో ఉన్నారా అని అడిగినప్పుడు, ముందుకు వచ్చినవారెరు? వారు కానుకలుగా యెహోవాకు ఏమి ఇచ్చిరి ?

పితరుల ఇండ్లకు అధిపతులును, ఇశ్రాయేలీయుల గోత్రపు అధిపతులును, సహస్రాధిపతులును, రాజు పనిమీద నియమింపబడిన అధిపతులును ముందుకు వచ్చిరి. దేవిని మందిరపు పనికి పదివేల మణుగుల బంగారమును, ఇరువదివేల మణుగుల బంగారము ద్రాములను, ఇరువది వేల మణుగుల వెండిని, ముప్పదియారువేల మణుగుల యిత్తడిని, రెండు లక్షల మణుగుల ఇనుమును ఇచ్చిరి. తమ యొద్ద రత్నములున్నవారు వాటిని తెచ్చి యెహోవా మంధిరపు బొక్కసముమీదనున్న గెర్షోనీయుడైన యెహీయేలునకు ఇచ్చిరి. [I దిన 29:5-8]

**VIII.** <u>**నీతిబోధ**</u>: **దావీదు దేవుని ఇష్టానుసారుడైన మనుష్యుడై యుండెను. మనముకూడ ఆలాగే యుండవలెను. మన కోరికంతయు దేవుని మీదను ఆయన సేవమీదను ఉండవలెను.**

- - - - - - -

Standard - 6 పాఠము - 7

## దావీదు రాజుయొక్క పరిపాలన [భాగము - II]

[II సమూ 15:13-16; 19:10,14,15; 24; I రాజు 2:10,11; I దిన 21:1]

**I.** <u>**కంఠత వాక్యము**</u>:

<u>**హెబ్రీయులకు, 10:5-7**</u> **:-** కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించినప్పుడు ఈలాగు చెప్పుచున్నాడు. బలియు అర్పణయు కోరలేదుగాని నాకొక శరిరమును అమర్చితివి. పూర్ణహోమములును పాపపరిహారార్థబలులును నీకిష్టమైనవికావు అప్పుడు నేను గ్రంధపు చుట్టలో నన్నుగూర్చి వ్రాయబడిన ప్రకారము దేవా నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని.

<u>**రోమా 12:1,2**</u> **:-** కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యతనుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది.

మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకోలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరముపొందుడి.

**II.** <u>**జతపరచుము**</u>:

| | | | |
|---|---|---|---|
| 1. | యోవాబు | - సైన్యాధిపతి | [II సమూ 24:2] |
| 2. | తూరు | - పట్టణము | [II సమూ 24:7] |

3. గాదు - దీర్ఘదర్శి [II సమూ 24:11]

4. అరౌనా - యెబూసీయుడు [II సమూ 24:16]

5. యెహీయేలు - గెర్షోనీయుడు [I దిన 29:8]

6. యెహోవా - బహువాత్సల్యతగలవాడు [II సమూ 24:14]

7. అరౌనా - రాజు [II సమూ 24:20]

**III. ఖాళీలను పూర్తిచేయుము::**

1. దావీదు కుమారుడైన ____________________ దావీదుకు విరోధముగా లేచెను. [అబ్షాలోము]

2. ఇశ్రాయేలువారిని యూదావారిని లెక్కించుమని _____________ దావీదు హృదయమును ప్రేరేపించెను. [సాతాను]

3, __________ యెరుషలేముపైని హస్తము చాపి నాశనము వేయబోవునప్పుడు______________ ఆ కీడును గూర్చి సంతాపపడెను. [దూత, యెహోవా]

4. జనులను నాశనము చేసిన ___________ కనుగొని ______________ ఈలాగు ప్రార్థించెను. [దూతను, యెహోవాను]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**

1. ఇశ్రాయేలీయులను యూదావారిని లెక్కించుటకు దావీదును ప్రేరేపించినదెవరు ?

   సాతాను [II సమూ 24:1]

2. దావీదు జనులను లెక్కించినందుకు కలిగిన పాపము నిమిత్తము యెహోవాచేత జనులపై పంపబడినది ఏది ?

   తెగులు [II సమూ 24:15]

3. దావీదు జనులను లెక్కించినందుకు కలిగిన పాపము నిమిత్తము యెహోవాచేత పంపబడిన తెగులుచేత చనిపయినవారు ఎంతమంది?

   డెబ్బదివేలు [70,000] [II సమూ 24:15]

4. దావీదు జనులను లెక్కచూచి యెహోవాకు కోపము రేపినప్పుడు అతనికి విరోధముగా యెహోవా వాక్కును తెచ్చిన ధీర్ఘదర్శి ఎవరు?

   గాదు [II సమూ 24:11]

## V. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>

1. "నీ దాసులమైన మేము మా యేలినవాడవును రాజవునగు నీవు సెలవిచ్చినట్లు చేయుటకు సిద్ధముగా యున్నాము" [II సమూ 15:15]

   **ఎవరు** - దావీదు దాసులు **ఎవరితో** - దావీదుతో

2. "నా యేలినవాడవునగు రాజవునగు నీవుబ్రతికియుండగానే దేవుడైన యెహోవా దానిని నూరంతలు ఎక్కువ చేయును". [II సమూ 24:3]

   **ఎవరు** - యోవాబు **ఎవరితో** - దావీదు రాజును చూచి

3. [a] "నేను చేసిన పనివలన గొప్ప పాపమును కట్టుకొంటిని"

   [b] "నేను ఎంతో అవివేకినై దానిని చేసితిని"

   [c] "నీ దాసుడనైన నా దోషంఉను పరిహరింపుము" [II సమూ 24:10]

   **ఎవరు** - దావీదు **ఎవరితో** - యెహోవాతో

4. [a] "నాకేమియు తోచకున్నది, గొప్ప చిక్కులలో ఉన్నాను"

   [b] "యెహోవా బహు వాత్సల్యతగలవాడు గనుక మనుష్యునిచేతిలో పడకుండ యెహోవా చేతిలోనే పడుదుము" [II సమూ 24:14]

   **ఎవరు** - దావీదు **ఎవరితో** - గాదు ధీర్ఘదర్శితో

5. "అంతే చాలును నీ చెయ్యి తీయుము" [II సమూ 24:16]

   **ఎవరు** - యెహోవా **ఎవరితో** - జనులను నాశనము చేయుచున్న దూతతో

6. [a] "పాపము చేసిన వాడను నేనే"

   [b] "దుర్మార్గముగా ప్రవర్తించినవాడను నేనే"

   [c] "గొర్రెవంటి వీరేమి చేసిరి"

   [d] "నన్నును నా ఇంటివారిని క్షమించుము" [II సమూ 24:17]

   **ఎవరు** - దావీదు **ఎవరితో** - యెహోవాతో

7. "నీ దేవుడైన యెహోవా నిన్ను అంగీకరించును గాక"" [II సమూ 24 :23]

   **ఎవరు** - అరౌనా **ఎవరితో** - దావీదు రాజును చూచి

## IV. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>:

1. దావీదుకు విరోధముగా లేచిన అతని కుమారుని పేరేమి ? దానిని తెలుసుకొనిన దావీదు ఏమిచేసెను?

దావీదుకు విరోధముగా లేచిన కుమారుని పేరు అబ్షాలోము. అతడు తనకు విరోధముగా లేచెనని దావీదు తెలుసుకొని, దావీదు అతని ఇంటివారు యెరుషలేమునుండి పారిపోయిరి.[II సమూ 15:14]

2. అబ్షాలోము మరణించిన తరువాత ఇశ్రాయేలీయులలో బేధములు కలిగి వారు చెప్పుకొనినది ఏమి ?

అబ్షాలోము మరణించిన తరువాత ఇశ్రాయేలులో సకల గోత్రములలో బేధములు కలిగి, మనము రాజుగా పట్టాభిషేకము చేసిన అబ్షాలోము యుద్ధమందు మరణమాయెను. ఇప్పుడు రాజైన దావీదును మరల తోడుకొనివచ్చుటను గూర్చి ఏల మాట్లాడకపోతిమని చెప్పుకొనిరి. .[II సమూ 19:10]

3. దావీదు కాలమందు యెహోవాయొక్క కోపము ఎందుకు ఇశ్రాయేలీయుల మీద తిరిగి రగులుకొనెను ? ఆవిధముగా దావీదు చేయుటకుఅతని హృదయమును ప్రేరేపించినదెవరు ?

దావీదు ఇశ్రాయేలు యూదావారిని లెక్కించినందున యెహోవా కోపము ఇశ్రాయేలీయులపై రగులు కొనెను. ఆ విధముగా అతడు చేయునట్లు సాతాను అతని హృదయమును ప్రేరేపించెను. [II సమూ 24:1]

4. ఇశ్రాయేలీయులను ఎచ్చటనుండీ ఎంతవరకున్న జనులను లెక్కించమని దావీదు చెప్పెను ?

గాదు మొదలుకొని బెయేర్షబా వరకు ఇశ్రాయేలు గోత్రములను లెక్కించుమని దావీదు చెప్పెను. [II సమూ 24:2]

5. దావీదు జనులను లెక్కించుమని ఎవరితో చెప్పెను ? అందుకు అతడు చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

దావీదు జనులను లెక్కించుమని యోవాబుతో చెప్పెను. జనుల సంఖ్యఎంతయున్నను నా యేలినవాడవును రాజవునగు నీవు బ్రతికియుండగానే దేవుడైన యెహోవా దానిని నూరంతలు ఎక్కువ చేయునుగాక, నా యేలినవాడవగు నీకు ఈ కోరిక ఏల పుట్టెను అని చెప్పెను ?[II సమూ 24:2,3]

6. జనులను లెక్కించవలెనను కార్యమందు ఎవరిమాట బలపడెను ? ఎవరి మాట చెల్లుబడికాలేదు ?

రాజైన దావీదు మాట బలపడెను. యోవాబు, సైన్యాధిపతి చెప్పిన మాటలు చెల్లుబడికాలేదు.? [II సమూ  24 :4]

7. యోవాబు జనసంఖ్య చేసి దావీదు రాజుకు ఇచ్చిన సంఖ్య ఎంత ?

యోవాబు దావీదు రాజుయొద్ద ఇశ్రాయేలువారిలో కత్తిదూయగల ఎనిమిది లక్షల యోధులును, యూదావారిలో ఐదు లక్షల మంది యుండిరని చెప్పెను. II సమూ  24:9]

8. దావీదు కాలమందు యెహోవా ఎందుకు ఇశ్రాయేలీయులపై తెగులు పంపెను ? దానివలన ఎంతమంది మృతిచెందిరి ?

దావీదు ఇశ్రాయేలీయులను లెక్కించినది యెహోవాకు ప్రీతిగాలేనందున , యెహోవా ఇశ్రాయేలీయులపై తెగులు పంపించెను.  అందుచేత డెబ్బది వేలమంది మృతిచెందిరి..II సమూ  24:15]

9. దావీదు కాలమందు యెరుషలేమును నాశనము చేయుటకు యెహోవా ఎవరిని పంపెను ? అతడు ఎచ్చట యుండెను ?

యెహోవా యెరుషలేమును నాశనము చేయుటకు దూతను పంపెను. అతడు యెబూసీయుడైన అరౌనాయొక్క కళ్లము దగ్గర యుండెను...II సమూ  24:16]

10. ఇశ్రాయేలీయులను లెక్కించినందుకై కలిగిన తెగులును నిలుపుటకై దావీదు ఎచ్చట బలిపీఠము కట్టెను ? దానికి ఆలోచన ఇచ్చినదెవరు ?

యెబూసీయుడైన అరౌనాయొక్క కళ్లములో యెహోవాకు బలిపీఠము కట్టెను. దీర్ఘదర్శియైన గాదు ఆలోచన ఇచ్చెను....II సమూ  24:18]

11. తెగులు ఆగునట్లు, దావీదు బలి అర్పించుటకు , అరౌనా అతనికి ఏమి ఇచ్చెను ?

దావీదు బలి అర్పించుటకు దహనబలికి ఎడ్లను, కట్టెలను, నూర్చుకర్ర సామానులను అరౌనా ఇచ్చెను . [II సమూ  24 :22]

12. ఇశ్రాయేలీయులను లెక్కించినందుకు కలిగిన తెగులు ఆపుటకు దావీదు అర్పించిన బలులు ఏవి ?

దహన బలులును సమాదాన బలులును అర్పించెను....II సమూ  24 :25]

13. జనులను లెక్కించినందున  ఇశ్రాయేలీయుమీదనున్న తెగులు ఎందుకు ఆపబడెను ?

దావీదు జనులను నాశనముచేసిన దూతను కనుగొని యెహోవాకు ప్రార్థించెను. దావీదు యెహోవా నామమున ఒక బలి పీఠము కట్టించి దహనబలులును

సమాధానబలులును అర్పించెను అప్పుడు ఇశ్రాయేలీలమీదయున్న తెగులు ఆగిపోయెను. [.II సమూ 24 :17,25]

VII. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము**:

1. ఇశ్రాయేలీయులు అబ్షాలోము పక్షము వహించిరని వినిన దావీదు తన సేవకులతో ఏమని చెప్పెను ?

దావీదు తన సేవకులతో, అబ్షాలోము చేతిలోనుండి మనము తప్పించుకొని పారిపోదము రండి. అతడు హటాత్తుగా వచ్చి మనలను పట్టుకొనకను, మనకు కీడు చేయకను, పట్టణమును కట్టివాత హతము చేయకను ఉండునట్లు మనము త్వరగా వెళ్లిపోదము రండి అని చెప్పెను. [II సమూ 15:14]

2. దావీదు రాజు మరల ఏ విధముగా యెరుషలేమునకు తేబడెను ?

సాదోకు, అబ్యాతారు అను యాజకులు దావీదుయొక్క ఆలోచన ప్రకారము యూదావారినందరిని రాజునకు ఇష్టపూర్వకముగా లోబడునట్లు చేయగా రాజైన దావీదును అతని సేవకులందరిని మరల రావలెనని వర్తమానము పంపిరి. రాజు యోర్దాను నది యొద్దకు రాగా యూదావారు రాజును ఎదుర్కొని, రాజును నది యివతలకు తోడుకొనివచ్చి యెరుషలేముకు తోడుకొనివచ్చిరి. [II సమూ 19:11,14,15]

3. యోవాబు ,సైన్యాధిపతియు ఇశ్రాయేలు దేశమును ఏ విధముగా సంఖ్య చూచిరి ?

యోవాబు, సైన్యాధిపతియు యోర్ధ్ను నది దాటి యాజేరు తట్టున గాదు లోయ మధ్యనుండు పట్టణపు కుడిపార్శ్యముననున్న ఆరోయేరులో దిగిరి. అక్కడనుండి గిలాదునకును తహ్తీంహోద్షీ దేశమునకు వచ్చిరి. తరువాత దానాయానుకును పోయి తిరిగి సీదోనునకు వచిరి. అఖ్కడనుండి బురుజులుగల తూరు పట్టణమునకును హివ్వీయుల యొక్కయు కానానీయులయొక్కయు పట్టణములన్నిటికిని వచ్చి యూదా దేశపు దక్షిణ దిక్కుననున్న బెయెర్షెబా వరకు సంచరించిరి.

ఈ ప్రకారము వారు దేశమంతయు సంచరించి తొమ్మిది నెలలు ఇరువది దినములకు తిరిగి యెరుషలేమునకు వచ్చిరి. II సమూ 24 :5-8]

4. దావీదు తన దాపునకు వచ్చుట చూచిన అరౌనా ఏమి చేసెను ? దానికి దావీదు ఇచ్చిన ప్రత్యుత్తరమేమి ?

దావీదు తన దాపునకు వచ్చుట చూచిన అరౌనా రాజునకు సాష్టాంగ నమస్కారము చేసి  నా యేలినవాడవును రాజవునగు నీవు నీ దాసుడనైన నా యొద్దకు వచ్చిన నిమిత్త మేమని అడిగెను.  అందుకు దావీదు ఈ తెగులు మనుష్యులకు తగలకుండ నిలిచి పోవు నట్లు యెహోవా నామమున ఒక బలిపీఠము కట్టుటకై నీ యొద్ద ఈ కళ్లము కొనవలెనని వచ్చితినని చెప్పెను.  [II సమూ  24 :21]

**VIII.** **<u>వివరముగా జవాబులు వ్రాయుము</u>**:

1. దావీదు జనుల సంఖ్య  చూచినందున ధీర్ఘదర్శియగు గాదు ద్వారా యెహోవా దావీదు యెదుట యుంచిన మూడు కార్యములు ఏవి ? దానికి దావీదుయొక్క బదులు ఏమి?

   1. నీ దేశమందు ఏడు సంవత్సరములు క్షామము కలుగుట ఒప్పుకొందువా ?

   2. నిన్ను తరుముచున్న నీ శత్రువు యెదుటనిలువలేక నీవు మూడు నెలలు పారిపోవుటకు ఒప్పుకొందువా ?

   3. నీ దేశమందు మూడు దినములు తెగులు రేగుటకు ఒప్పుకొందువా ? అని యెహోవా మూడు కార్యములు ధీర్ఘదర్శియగు గాదు ద్వారా  దావీదుకు ముందు ఉంచెను. అందుకు దావీదు నాకేమియు తోచకున్నది. గొప్ప చిక్కులో ఉన్నాను. యెహోవా బహువాత్సల్య తగలవాడు గనుక మనుష్యుని చేతిలో పడకుండ యెహోవా చేతిలోనే పడుదునుగాక అనెను [II సమూ  24 :13,14]

**VIII.** <u>నీతిబోధ</u>: :-  **దావీదు తన స్వంత బలముమీద ఆధారపడక ఎల్లప్పుడు దేవునిమీదనే ఆధారపడు ఒక ధీనుడైన మనుష్యునిగా యుండెను.దేవుని చిత్తము చేయుటకు ఆకాంక్షగల ఒక హృదయము అతనికుండెను. మనముకూడ అన్ని సమయములలో దేవుని చిత్తము చేయవలెనను కోరిక కలిగియుండవలెను.**

- - - - - - -

Standard - 6 పాఠము - 8

## దావీదు తరువాత సొలొమోను రాజగుట [I రాజులు 1:1, 5-50]

**I.** **<u>కంఠత వాక్యము</u>**:

**<u>రోమా 8:31</u>**:-   ఇట్లుండగా ఏమందుము ? దేవుడు మనపక్షముననుండగా మనకు విరోధి ఎవడు ?

**II.** **జతపరచుము:**

| | | | |
|---|---|---|---|
| 1. | అదోనీయా | - హగ్గీతు కుమారుడు | [I రాజులు 1:5] |
| 2. | అదోనీయా | - అబ్షాలోము సహోదరుడు | [I రాజులు 1::6] |
| 3. | అదోనీయా | - బహు సౌందర్యముగలవాడు | [I రాజులు 1::6] |
| 4. | అదోనీయా | - గర్వించినవాడు | [I రాజులు 1:5] |
| 5. | అబీషగు | - షూనేమీయురాలు | [I రాజులు 1:3] |
| 6. | అబ్యాతారు | - యాజకుడు | [I రాజులు 1:7] |
| 7. | సాదోకు | - యాజకుడు | [I రాజులు 1: 8] |
| 8. | నాతాను | - ప్రవక్త | [I రాజులు 1: 8] |
| 9. | బెనాయా | - యెహోయాదా కుమారుడు | [I రాజులు 1: 8] |
| 10. | బత్సెబ | - సొలొమోను తల్లి | [I రాజులు 1:11] |
| 11. | యోవాబు | - సైన్యాధిపతి | [I రాజులు 1::19] |
| 12. | సొలొమోను | - ఇశ్రాయేలీయుల రాజు | [I రాజులు 1::34] |
| 13. | జోహెలేతు | - బండ | [I రాజులు 1::9] |

**III** **ఖాళీలను పూర్తిచేయుము**:

1. హగ్గీతు కుమారుడైన ____________________నేనే రాజునగుదునని గర్వించెను. [అదోనీయా]

2. అదోనీయా సెరూయా కుమారుడైన ________________తోను, యాజకుడైన _________________తోను ఆలోచన చేసెను. [యోవాబు, అబ్యాతారు]

3. అదోనీయా చేసిన విందుకు అతని సహోదరుడైన ____________________ను పిలువలేదు. [సొలొమోను]

4. దావీదుకు తరువాత అతని కుమారుడైన ___________________ అతనికి ప్రతిగా రాజాయెను. [సొలొమోను]

5. యాజకుడైన __________గుడారలోనుండి తైలపు కొమ్ముకు తెచ్చి సొలొమోనుకు పట్టాభిషేకము చేసెను. [సాదోకు]

6. యాజకుడైన సాదోకును, ప్రవక్తయైన _______________ ను సొలొమోనుకు _____________ దగ్గర పట్టాభిషేకము చేసిరి. [నాతాను, గీహోను]

7. ________________ సొలొమోనుకు భయపడి లేచి బయలుదేరి బలిపీఠపు కొమ్ములను పట్టుకొనెను. [అదోనీయా]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము**:

1. నేనే రాజనగుదునని అనుకొని రథమును గుర్రపు రౌతులను తనకు ముందుగా పరుగెత్తుటకు ఏబది మంది మనుష్యులను ఏర్పరచుకొనినదెవరు ?

   అదోనీయా

2. అదోనీయా రాజగు వర్తమానమును బత్సెబతో చెప్పినది ఎవరు ?

   నాతాను

3. ఇశ్రాయేలువారిమీదను యూదావారిమీదను సొలొమోనును అధికారిగా నియమించి యున్నానని చెప్పినది ఎవరు?

   దావీదు

4. ఎవరు రాజుగా అభిషేకించబడినప్పుడు ఇశ్రాయేలీయులు పిల్లనగ్రోవులు ఊదుచు వాటి నాదము చేత నేల బ్రద్దలగునట్లు అత్యధికముగా సంతోషించిరి ?

   సొలొమోను.

5 సొలొమోను రాజాయెనని అదోనీయాకు చెప్పినదెవరు ?

   యోనాతాను

V. **ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. [a] "హగ్గీతు కుమారుడైన అదోనీయా యేలుచున్న సంగతి నీకు వినబడలేదా?" [I రాజులు 1:11]

   [b] "నీ ప్రాణమును నీ కుమారుడైన సొలొమోను ప్రాణమును రక్షించుటకై నేనొక ఆలోచన చెప్పెద వినుము". ?" [I రాజులు 1:12]

   [c] "నేను నీ వెనుక లోపలికి వచ్చి నీవు విన్నవించిన మాటలను రూఢిపరచెదను" [I రాజులు 1:14]

   **ఎవరు** - ప్రవక్తయైన నాతాను **ఎవరితో** - సొలొమోను తల్లియైన బత్సెబతో

2. [a] "ఈ సంగతి నా యేలినవాడవును రాజావునగు నీకు తెలియకయే యున్నది.": [I రాజులు 1:18]

   [b] "నేనును నా కుమారుడైన సొలొమోనును అపరాధులుముగా ఎంచబడుదుము".":

[I రాజులు 1:21]

**ఎవరు** - బత్షెబ **ఎవరితో** - దావీదు రాజుతో

3. "ఈ కార్యము నా యేలినవాడవును రాజవునగు నీ సెలవు చొప్పున జరుగుచున్నదా?" ". [I రాజులు 1:27]

**ఎవరు** - ప్రవక్తయగు నాతాను **ఎవరిత** - దావీదు రాజు

4. "ఈ దినముననే నెరవేర్చుదును"":[I రాజులు 1:29]

**ఎవరు** - దావీదు రాజు **ఎవరితో** - బత్షెబతో

5. "ఇశ్రాయేలువారిమీదను యూదావారిమీదను నేనతనిని అధికారిగా నియమించియున్నాను"".":[I రాజులు 1:35]

**ఎవరు** - దావీదు రాజు **ఎవరితో** - యాజకుడైన సాదోకును ప్రవక్తయైన నాతానును పిలిచి వారితో చెప్పినది

6. "ఆలాగు జరుగునుగాక, నా యేలినవాడవును రాజావునగు నీ దేవుడైన యెహోవా ఆ మాటను స్థిరపరచును గాక.".[I రాజులు 1:36]

**ఎవరు** - యెహోయాదా కుమారుడైన బెనాయా **ఎవరితో** - దావీదు రాజుతో

7. "లోపలికి రమ్ము, నీవు ధైర్యవంతుడవు, నీవు శుభసమాచారములతో వచ్చుచున్నావు.". [I రాజులు 1:42]

**ఎవరు** - అదోనీయా **ఎవరితో** - యాజకుడైన అబ్యాతారు కుమారుడైన యోనాతానుతో

**VI.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>:**

1. దావీదు కుమారుడైన అదోనీయా ఏ విధముగా "నేను రాజనగుదును" అని చెప్పి గర్వించెను ?

   అదోనీయా గర్వించినవాడై "నేనే రాజునగుదును" అని అనుకొని రథములను గుర్రపు రౌతులను తనకు ముందుగా పరుగెత్తుటకు ఏబది మంది మనుష్యులను ఏర్పరచుకొనెను. [I రాజులు 1:5]

2. మిక్కిలి సౌందర్యముగల దావీదు కుమారుడెవడు ? తాను రాజగుటకు అతడు చేసిన క్రియలకు ఎప్పుడును విచారించి అతనిని గద్దించివాడు ఎవడు ?

   హగ్గీతు పుట్టిన అదోనీయా దావీదు కుమారులలో మిక్కిలి సౌందర్యముగలవాడు. అతని తండ్రియైన దావీదు అతని క్రియలను గురించి గద్దించలేదు. . [I రాజులు 1: 6]

3. అదోనీయా తాను రాజునగుదునని ఎవరితో ఆలోచన చేసెను ? [లేక] అదోనీయా రాజు అగునట్లు అతనికి సహాయము చేసినదెవరు ?

అదోనీయా సెరూయా కుమారుడైన యోవాబుతోను యాజకుడైన అబ్యాతారుతోను ఆలోచన చేసెను. [I రాజులు 1: 7]

4. అదోనీయా రాజు అగునట్లు ఎవరు అతనితో కలువకపోయిరి ?

యాజకుడైన సాదోకు, యెహోయాదా కుమారుడైన బెనాయాయు , ప్రవక్తయైన నాతాను, షిమియోను రేయియు, దావీదుయొక్క శూరులు అదోనీయాతో కలిసికొనకుండిరి. .[I రాజులు 1:8]

5. దావీదు రాజు బహు వృద్ధుడైనందున అతనికి పరిచర్య చేసిన స్త్రీ ఎవరు ? ఆమె ఏ ఊరుకు చెందినది?

షూనేమీయురాలైన అబీషగు దావీదు రాజుకు పరిచర్య చేసెను. .[I రాజులు 1: 15]

6. దావీదు రాజు బత్షెబకు, తన దేవుడైన యెహోవా తోడని ఏమని ప్రమాణము చేసెను ?

దావీదు రాజు బత్షెబతో నీ కుమారుడైన సొలొమోనును నా వెనుక యేలువాడై సింహాసనముమీద ఆసీనుడగునని ప్రమాణము చేసెను..[I రాజులు 1: 17]

7. దావీదు రాజుకు తరువాత సొలొమోనును రాజుగా చేయుదునను ప్రమాణమును అతనికి జ్ఞాపక పరచినదెవరు ? దానిని దృడపరచి రాజుయొద్ద మాట్లాడినదెవరు ?

దావీదు రాజు తనకు తరువాత  సొలొమోనును రాజుగా చేయుదునను ప్రమాణమును బత్షెబ అతనికి జ్ఞాపకపరచెను. ప్రవక్తయైన నాతాను దానిని దృడపరచి రాజుతో మాట్లాడెను...[I రాజులు 1: 17,22]

8. సొలొమోనును ఇశ్రాలీయులమీద రాజుగా పట్టాభిషేకము చేయుమని దావీదు రాజు ఎవరితో చెప్పెను ?

యాజకుడగు సాదోకును, ప్రవక్తయైన నాతానును దావీదు రాజు పిలిచి సొలొమోనును ఇశ్రాయేలీయులమీద రాజుగా పట్టాభిషేకము చేయుమని చెప్పెను. [I రాజులు 1: 32,34]

9. సొలొమోనును రాజుగా పట్టాభిషేకము చేయుమని  దావీదు చెప్పినప్పుడు యెహోదాయా కుమారుడైన బెనాయా చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

బెనాయా దావీదును చూచి "ఆలాగు జరుగునుగాక. నా యేలినవాడవును రాజవునగు నీ దేవుడైన యెహోవా ఆ మాటను స్థిరపరచునుగాక." యెహోవా, నా యేలిన వాడవును రాజవునగు నీకు తోడుగానుండినట్లు ఆయన సొలొమోనుకు తోడుగా ఉండి నా యేలినవాడగు రాజగు దావీదు రాజ్యముకంటె అతని రాజ్యము ఘనముగా చేయునుగాక అనెను....[I రాజులు 1: 36,37]

10. సొలొమోనును రాజుగా పట్టాభిషేకము చేయుటకు దేనిమీద తీసుకొనిపోయిరి ? ఎచ్చటికి తీసుకొనిపోయిరి ?

రాజైన దావీదుయొక్క కంచర గాడిదమీద సొలొమోనును ఎక్కించి గీహోనుకు తీసికొనిపోయిరి.[I రాజులు 1:38]

11. సొలొమోనును రాజుగా పట్టాభిషేకము చేసినది ఎవరు ? ఏ విధముగా అభిషేకించబడెను.?

యాజకుడైన సాదోకు గుడారములోనుండి తైలపు కొమ్మును తెచ్చి సొలొమోనునకు పట్టాభిషేకము చేసెను..[I రాజులు 1:39]

12. సొలొమోనును రాజుగా పట్టాభిషేకము చేసిన వెంటనే జనులు ఏమి చేసిరి ?

బాకా ఊదగా కూడిన జనులందరును "రాజైన సొలొమోను సిరంజీవి యగునుగాక" అని కేకలు వేసిరి.జనులందరు అతని వెంబడించి పిల్లనగ్రోవులను ఊదుచు, వాటి నాదము చేత నేల బద్దలగునట్లు అత్యధికముగా సంతోషించిరి. [I రాజులు 1:39,40]

13. సొలొమోను రాజాయెనని అదోనీయాకు తెలిపినదెవరు ? అప్పుడు అతడు ఏమి చేసెను ?

సొలొమోనును రాజుగా నియమించెనని యోనాతాను అదోనీయాకు తెలిపెను.

అదోనీయా సొలొమోనుకు భయపడి లేచి బయలుదేరి బలిపీఠపు కొమ్ములను పట్టుకొనెను. [I రాజులు 1:43,50]

14. సొలొమోను రాజయెనని వినినప్పుడు, అదోనీయా విందుకు పిలువబడినవారు ఏమి చేసిరి ?

అదోనీయా విందుకు పిలువబడినవారు భయపడి లేచి తమ తమ ఇండ్లకు వెళ్లిపోయిర [I రాజులు1 49]

15. సొలొమోను రాజాయెనని వినినప్పుడు భయపడి లేచినవారు ఎవరు ? భయముతో లేచి బలిపీఠముయొక్క కొమ్ములను పట్టుకొనినదెవరు ?

అదోనీయా విందుకు పిలువబడినవారు [I రాజులు 1 :49]

అదోనీయా [I రాజులు 1 :50]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:**

1. అదోనీయా రాజగుదునని ఎప్పుడు విందు చేసెను ? ఎవరెవరిని విందుకు పిలిచెను ? ఎవరిని విందుకు పిలువలేదు ?

[i]. అదోనీయా ఎన్ రోగేలు సమీపమందుండు జోహెలేతు అని బండ దగ్గర విందు పెట్టెను.

[ii]. రాజకుమారులగు తన సహోదరులందరిని యూదావారగు రాజుయొక్క సేవకు లందరిని పిలిచెను.

[iii]. ప్రవక్తయగు నాతానును, బెనాయనును, దావీదు శూరలను, తనకు సహోదరుడైన సొలొమోనును పిలువలేదు. [I రాజులు 1 : 9,10]

2. అదోనీయా రాజగునను వర్తమానము వినినప్పుడు ప్రవక్తయైన నాతాను బత్షెబకు ఇచ్చిన ఆలోచన ఏమి ?

ప్రవక్తయైన నాతాను బత్షెబతో, నీవు రాజైన దావీదునొద్దకుపోయి - నా యేలినవాడా, రాజా, ఆవశ్యముగా నీ కుమారుడైన సొలొమోను నా వెనుక యేలువాడై సింహాసనముమీద ఆసీనుడగునని నీ సేవకురాలునైన నాకు నీవు ప్రమాణపూర్వకముగా సెలవిచ్చితివే. అదోనీయా ఏలుచుండుట యేమని అడుగవలెనని ఆలోచన ఇచ్చెను.[I రాజులు 1:13]

3. దావీదు రాజు సొలొమోనును తనకు తరువాత రాజగునని ఇచ్చిన ప్రమాణమును అతనుకి జ్ఞాపకపరచినదెవరు ? అప్పుడు దావీదు చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

తన కుమారుడైన సొలొమోనును తనకు తరువాత రాజగునని ఇచ్చిన ప్రమాణమును దావీదుకు బత్షెబ జ్ఞాపకపరచెను. అప్పుడు రాజు ఆమెను చూచి, నీ కుమారు డైన సొలొమోను నా తరువాత ఏలువాడై నాకు ప్రతిగా సింహాసనముమీద ఆసీను డగునని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా నామముతోడని నేను నీకు ప్రమాణము చేసినదానిని ఈ దినముననే నెరవేర్చుదునని చెప్పెను. [I రాజులు 1:29,30]

4. సొలొమోను రాజైనందున నగరములో కలిగిన ఆర్భాటమును [అల్లరి] గురించి యాజకుడైన యోనాతాను అదోనీయాతో చెప్పినదేమి ?

యోనాతాను అదోనీయాతో, నిజముగా మన యేలినవాడును రాజునగు దావీదు సొలొమోనును రాజుగా నియమించి యున్నాడు. రాజు యాజకుడైన సాదోకును, ప్రవక్తయైన

నాతానును, యెహోయాదా కుమారుడైన బెనాయానును, కెరేతీయులను, పేరేతీయులను అతనితోకూడ పంపగా, వారు రాజు కంచరగాడిదమీద అతనిని
ఊరేగించిరి.

యాజకుడైన సాదోకును ప్రవక్తయైన నాతానును గిహోను దగ్గర అతనికి పట్టాభిషేకము చేసిరి. అక్కడనుండి వారు సంతోషముగా వచ్చియున్నారు. అందువలన పట్టణము అల్లరి ఆయెను. మీకు వినబడిన ధ్వని ఇదే అని చెప్పెను.[I రాజు 1:43-45]

5. సొలొమోను రాజైనప్పుడు, దావీదు యొక్క సేవకులు దావీదును, సొలొమోనును ఆశీర్వధించిన దానిని గురించి యోనాతాను అదోనీయాతో ఏమని చెప్పెను ?

యోనాతాను అదోనీయాతో, రాజుయొక్క సేవకులు దావీదుతో నీకు కలిగిన ఖ్యాతికంటె సొలొమోనునకు ఎక్కువై ఖ్యాతి కలుగునట్లును, నీ రాజ్యముకంటె అతని రాజ్యము ఘనముగా ఉండునట్లును దేవుడు దయచేయునుగాక అని చెప్పిరి.

రాజు తన మంచముమీద సాగిలపడి నంంఅస్కారము చేసి ఇట్లనెను. నేను సజీవినై యుండగా ఈ దినమున కలిగినట్లు నా సింహాసనముమీద ఆసీనుడగుటకు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా ఒకని నాకు దయచేసినందుకు ఆయనకు స్తోత్రము కలుగునుగాక అని చెప్పెను. .[I రాజు 1:47,47]

**VIII.** <u>వివరించి వ్రాయుము</u>:

1. సొలొమోనును రాజుగా పట్టాభిషేకము చేయుమని దావీదురాజు యాజకుడైన సాదోకును, నాతానును, బెనాయాను పిలిచి వారికిచ్చిన ఆజ్ఞ ఏమి ?

దావీదురాజు, సాదోకు, నాతాను, బెనాయాను పిలిచి, మీరు మీ ఏలినవాడనైన నా సేవకులను పిలుచుకొనిపోయి నాకుమారుడైన సొలొమోనును నా కంచర గాడిదమీద ఎక్కించి గీహోనుకు తీసుకొనిపోవుడి, అచ్చట యాజకుడైన సాదోకు, ప్రవక్తయైన నాతాను, ఇశ్రాయేలీయులమీద సొలొమోనును రాజుగా పట్టాభిషేకము చేసిన తరువాత మీరును బాకా నాదము చేసి రాజైన సొలొమోను చిరంజీవియగునుగాక అని ప్రకటన చేయవలెను.

ఇశ్రాయేలువారిమీదను యూదావారిమీదను నేనతనిని అధికారిగా నియమించి యున్నాను, గనుక పిమ్మట మీరు యెరుషలేమునకు అతని వెంటరాగా అతడు నా సింహాసనముమీద ఆసీనుడై నాకు ప్రతిగా రాజగునని సెలవిచ్చెను.[I రాజు 1:33-35]

**IX.** <u>నీతిబోధ</u>:. **దేవుడు తనయొక్క దైవికమైన సంకల్పము ప్రకారము, ఒక పనిని నెరవేర్చుటకు ఒక**

**మనుష్యుని ఏర్పరచుకొనునప్పుడు, ఎవ్వరును దానిని అడ్డముగా నిలువబడలేరు.**

\- - - - - -

Standard - 6 పాఠము - 9

## సొలొమోనుయొక్క జ్ఞానము [ I రాజులు 3; 4:29-34; 10:1-7, 24]

**I. కంఠత వాక్యము:**

**యాకోబు. 1:5,6 :-** మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను. అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు.

అయితే అతడు ఏ మాత్రము సందేహింపక విశ్వాసముతో అడుగవలెను, సందేహించునాడు గాలిచేత రేపబడి ఎగిరిపడు సముద్రతరంగమును పోలియుండును.

**II. జతపరచుము:**

| | | | |
|---|---|---|---|
| 1. | సొలొమోను | - దావీదు కుమారుడు | [I రాజులు 3:3] |
| 2. | సొలొమోను | - వివేకముగల హృదయము | [I రాజులు 3:9] |
| 3. | సొలొమోను సామెతలు | - మూడువేలు | [I రాజులు 4:32] |
| 4. | సొలొమోను కీర్తనలు | - వెయ్యిన్ని యయిదు[1005] | [I రాజులు 4:32] |
| 5. | యెరుషలేము | - దావీదు నఘరము | [I రాజులు 3::1] |

**III. ఖాళీలను పూర్తిచేయుము:**

1. తన తండ్రియైన దావీదు నియమించిన కట్టడలను అనుసరించుచు_______________ యెహోవాయందు ప్రేమయుంచెను. [సొలొమోను]
2. గిబియోనిలోనున్న బలిపీఠముమీద సొలొమోను ___________ దహనబలులు అర్పించెను. [వెయ్యి]
3. __________ నీ దృష్టికి అనుకూలముగా సత్యమును నీతిని అనుసరించి యధార్ధమైన మనస్సుగలవాడై ప్రవర్తించెను. [దావీదు]
4. దావీదు సింహాసనముమీద అతని కుమారుని కూర్చుండబెట్టి అతనియందు ________________ చూపియున్నావు [మహా కృపను]

5 నేను ____________కార్యములను జరుపుటకు నాకు _______ చాలదు. [బాలుడను, బుద్ధి]

6. నీ దాసుడనైన నాకు ________________ గల హృదయమును దయచేయుము. [వివేకము}

7. యెహోవా సొలొమోనుకు ____________, ____________________లు గల హృదయమును ఇచ్చెను.. [బుద్ధి, వివేకము]

8. సొలొమోను యెరుషలేముకు వచ్చి యెహోవా నిబంధనగల మందసముయెదుట నిలువబడి_________________________ , ________________________________ అర్పించెను. [దహనబలులను, సమాదానబలులను]

9 నీవు _____________________ ను, ___________________ ను ఇమ్మని అడుగకపోయినను నేను వాటినికూడ నీకిచ్చుచున్నాను [ఐశ్వర్యమును, ఘనత]

10. సొలొమోను ________________ సామెతలు, ______________________ కీర్తనలు రచించెను. [మూడువేలు, వెయ్యిన్నియయిదు [1005]

11. ________________ గూఢార్థముగల మాటలచేత సొలొమోనును శోధించుటకై వచ్చెను. [షేబ దేశపు రాణి]

12. సొలొమోను హృదయమందు దేవుడు ఉంచిన _________________________ వినుటకై లోకులందరును అతని చూడగోరిరి. [జ్ఞానవాక్కులను]

**IV. <u>ఒక్కమాటతో జవాబు వ్రాయుము</u>:**

1. సొలొమోను బలులు అర్పించుటకై ఎచ్చటికి వెళ్లెను ?

    గిబియోను [I రాజులు 3:4]

2. ఎవరియొక్క మనవి ప్రభునకు అనుకూలమాయెను ?

    సొలొమోను యొక్క [I రాజులు 3:10]

3. న్యాయము విచారించుటమందు సొలొమోను దైవజ్ఞానము నొందినవాడని గ్రహించి అతనికి భయపడినదెవరు ?

    కల్దీయులు [I రాజులు 3:28]

4. తూర్పు దేశస్థుల జ్ఞానముకంటెను ఐగుప్తీయుల జ్ఞానముకంటెను ఎవరి జ్ఞానము అధికముగా యుండెను ?

సొలొమోనుయొక్క [I రాజులు 4:30]

5. తనకు తోచినదానినంతటినిబట్టి సొలొమోనుతో మాటలాడినదెవరు ?

షేబ దేశపు రాణి [I రాజులు 10:2]

## V. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>

1. "నేను నీకు దేని నిచ్చుట నీ కిష్టమో దాని నడుగుము" [I రాజులు 3: 5]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - సొలొమోనుతో

2. [a] "అయితే నేను బాలుడను, కార్యములు జరుపుటకు నాకు బుద్ధి చాలదు" [I రాజులు 3: 7]

[b] "నీ జనులకు న్యాయము తీర్చునట్లు నీ దాసుడనైన నాకు వివేకముగల హృదయమును దయచేయుము." [I రాజులు 3: 9]

**ఎవరు** - రాజైన సొలొమోను **ఎవరితో** - యెహోవాతో

3. [a] "ఈ లాగున అడిగినందున నీ మనవి ఆలకించుచున్నాను"

[b] "బుద్ధి వివేకముగల హృదయము నీ కిచ్చుచున్నాను"

[c] "పూర్వికులలో నీ వంటివాడొకడును లేడు. ఇక నీ వంటివాడొకడు ఉండడు."

[d] "ఈ దినములన్నిటను రాజులలో నీ వంటివాడొకడైనను నుండడు[I రాజులు 3: 12,13]

**ఎవరు** - యెహోవా **ఎవరితో** - సొలొమోనుతో

4. [a] "నీ కార్యములను గూర్చియు జ్ఞానమును గూర్చియు నాదేశమందు నేను వినిన మాట నిజమే"

[b] "నేను వచ్చి కన్నులార చూడకమునుపు ఆ మాటలను నమ్మక యుంటిని"

[c] "ఉన్నదానిలో సగమైనను నాతో చెప్పబడలేదు" [I రాజులు 10 :6,7]

**ఎవరు** - షేబ దేశపు రాణి **ఎవరితో** - సొలొమోను రాజుతో

## VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:</u>

1 సొలొమోను ఎవరిని పెండ్లి చేసుకొనెను ? ఆమెను ఎచ్చటికి రప్పించెను ?

సొలొమోను ఐగుప్తు రాజైన ఫరో కుమార్తెను పెండ్లి చేసుకొనెను. ఆమెను దావీదు పురమునకు రప్పించెను.. [I రాజులు 3: 1]

2. సొలొమోను దినములయందు యెహోవా నామమున కట్టింపబడిన మందిరము లేనప్పుడు జనులు ఎచ్చట బలులు అర్పించెరి ?

జనులు ఉన్నత స్థలములయందు మాత్రము బలులు అర్పించుచు వచ్చిరి. [I రాజులు 3: 2]

3. సొలొమోను పరిపాలన స్థిరపడినప్పుడు అతడు ఎచ్చటకు వెళ్లి యెహోవాకు బలులు అర్పించెను ? ఏమి అర్పించెను ?

సొలొమోను పరిపాలన స్థిరపడినప్పుడు గిబియోనుకు వెళ్లి వెయ్యి దహన బలులను అర్పించెను. [I రాజులు 3: 4]

. 4. యెహోవా సొలొమోనుకు ఎచ్చట ? ఎప్పుడు ప్రత్యక్షమాయెను ?

యెహోవా గిబియోనులో సొలొమోనుకు రాత్రివేళ స్వప్నమందు ప్రత్యక్షమాయెను. [I రాజులు 3: 5]

5. సొలొమోను ఎందుకు వివేచనగల హృదయమును యెహోవా యొద్ద అడిగెను ?

జనులకు మంచిచెడ్డలను వివేచించి న్యాయము తీర్చునట్లు వివేకముగల హృదయము దయచేయుమని అడిగెను. [I రాజులు 3:9]

6. సొలొమోను యెహోవాయొద్ద ఏమి అడిగెను ? అది యెహోవా దృష్టికి ఏవిధముగాయుండెను ?

సొలొమోను వివేచనగల హృదయమును అడిగెను. అది యెహోవా దృష్టికి అనుకూలమాయెను. [I రాజులు 3:10]

7. యెహోవా సొలొమోనుకు ఎటువంటి హృదయమును ఇచ్చెను ?

బుద్ధి వివేకముగల హృదయమును ఇచ్చెను. [I రాజులు 3:12]

8. యెహోవా సొలొమోనును ధీర్ఘాయుష్మంతునిగానుండుటకు అతడు ఏమి చేయవలెనని అతనితో చెప్పెను ?

యెహోవా సొలొమోనుతో, నీ తండ్రియైన దావీదు నా మార్గములో నడచి నా కట్టడలను నేను నియమించిన ధర్మమంతటిని గైకొనినట్లు నీవు నడచి వాటిని గైకొనిన యెడల నిన్ను ధీర్ఘాయుష్మంతునిగా చేసెదను అని చెప్పెను [I రాజులు 3:14]

9. యెహోవా సొలొమోనుకు స్వప్నమందు మాట్లాడిన తరువాత అతడు ఏమి చేసెను ?

సొలొమోను యెరుషలేముకు వెళ్లి యెహోవా నిబంధనగల మందసము ఎదుట నిలువబడి దహనబలులును, సమాదాన బలులును అర్పించి తన సేవకులందరికిని విందు చేయించెను.. [I రాజులు 3: 15]

10. బ్రతికియున్న బిడ్డయొక్క తల్లి ఎందుకు తన బిడ్డను చనిపోయిన బిడ్డ తల్లికే ఇవ్వమని రాజుయొద్ద చెప్పెను ?

రాజు బ్రతికియున్న బిడ్డను రెండు భాగములుగా చేసి సగము దీనికిని సగము దానికిని చెరిసగము ఇవ్వవలసినదని ఆజ్ఞ ఇచ్చెను. అంతట బ్రతికియున్న బిడ్డయొక్క తల్లి తన బిడ్డ విషయమై పేగులు తరుగుకొనిపోయినదై రాజునొద్ద, నా యేలినవాడా, బిడ్డను ఎంత మాత్రము చంపక దానికే ఇప్పించుమని మనవి చేసెను.[I రాజులు 3: 26]

11. ఇశ్రాయేలీయులు ఎందుకు సొలొమోను రాజుకు భయపడిరి ?

వేశ్యలైన ఇద్దరు స్త్రీలు రాజుయొద్ద మొర్రపెట్టిన పిర్యాదునందు రాజు తీర్చిన తీర్పును గూర్చి ఇశ్రాయేలీయులందరు విని, న్యాయము విచారించుటయందు రాజు దైవ జ్ఞానము నొందినదాడని గ్రహించి అతనికి భయపడిరి. [I రాజులు 3: 28]

12. దేవుడు సొలొమోనుకు ఎంత జ్ఞానము వివేచనగల మనస్సును ఇచ్చెను ?

దేవుడు సొలొమోనుకు జ్ఞానమును బుద్ధిని వర్ణింప శక్యముకాని వివేచనగల మనస్సును సొలొమోనుకు దయచేసెను. [I రాజులు 4:29]

13. సొలొమోనుయొక్క జ్ఞానము ఎవరి జ్ఞానముకంటె అధికమైయుండెను ?

సొలొమోనుకు కలిగిన జ్ఞానము తూర్పు దేశస్థుల జ్ఞానము కంటెను ఐగుప్తీయుల జ్ఞానము కంటెను అధికమైయుండెను. [I రాజులు 4:30]

14. సొలొమోను ఎవరికంటె అధిక జ్ఞానముగలవాడై యుండెను ?

సొలొమోను సమస్తమైనవారికంటెను, ఎజ్రాహీయుడైన ఏతాను కంటెను, మహోలు కుమారుడైన హేమాను, కల్కోలు, దర్ద అనువారికంటెను జ్ఞానవంతుడైయుండెను. [I రాజులు 4:31]

15. సొలొమోను ఎన్ని సామెతలు కీర్తనలు రచించెను ?

సొలొమోను మూడువేల సామెతలు, వెయ్యిన్నియయిదు కీర్తనలు రచించెను. [I రాజులు 4:32]

16. సొలొమోను వేటిని గూర్చి వ్రాసెను ?

సొలొమోను లెబనోనులో ఉండు దేవదారు వృక్షమునేగాని గోడలోనుండి మొలుచు హిస్సోపు మొక్కనేగాని చెట్లన్నిటి గూర్చి అతడు వ్రాసెను. మరియు మృగములు, పక్షులు, ప్రాకు జంతువులు, జలచరములను వాటినన్నిటిని గూర్చియు అతడు వ్రాసెను. [I రాజులు 4:33]

17. సొలొమోనును శోధించుటకు వచ్చిన రాణి ఎవరు ? ఏ విధముగా శోధించెను ?

షేబ దేశపు రాణి సొలొమోనును శోధించుటకు వచ్చెను. గూఢార్థముగల మాటల చేత శోధించెను. [I రాజులు 10:1]

18. షేబ దేశపు రాణి సొలొమోనును శోధించుటకు ఏ విధముగా యెరుషలేముకు వచ్చెను ?

షేబ దేశపు రాణి గొప్ప పరివారముతో, గంధవర్గమును, విస్తారమైన బంగారమును, రత్నములను ఒంటెలమీద ఎక్కించుకొని యెరుషలేముకు వచ్చెను. .[I రాజులు 10:2]

19. షేబ దేశపు రాణి తనకు తోచినదానినంతటిని సొలొమోనుతో మాటలాడినప్పుడు అతడు చేసినదేమి ?

సొలొమోను ఆమె వేసిన ప్రశ్నలన్నిటికి ప్రత్యుత్తరము చెప్పెను. రాజునకు మరుగైన దేదియు లేనందున ఆమె ప్రశ్నవేసిన వాటన్నిటి భావము చెప్పెను.[I రాజులు 10:3]

20. సొలొమోనుయొక్క జ్ఞానమును చూచి విస్మయమొందినదెవరు ? అతని జ్ఞానవాక్కులను వినుటకు అతని చూడగోరినవారెవరు ?

షేబ దేశపు రాణి సొలొమోను జ్ఞానమును చూచి విస్మయమునొందెను. సొలొమోను హృదయమందు దేవుడు ఉంచిన జ్ఞానవాక్కులను వినుటకై లోకులందరు అతని చూడగోరిరి..[I రాజులు 10:5,24]

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. సొలొమోను తండ్రియైన దావీదుకు, దేవుడు చూపిన మహాకృపను గురించి అతనితో ఏమని చెప్పెను ?

సొలొమోను దేవుని చూచి - నా తండ్రియైన దావీదు నీ దృష్టికి అనుకూలముగా సత్యమును నీతిని అనుసరించి యథార్థమైన మనస్సు గలవాడై ప్రవర్తించెను గనుక నీవు అతనియెడల పరిపూర్ణ కటాక్షమగుపరచి, ఈ దినమునున్నట్లుగా అతని సింహాసనము

మీద అతని కుమారుని కూర్చుండబెట్టి అతనియందు మహాకృప చూపియున్నావు అని చెప్పెను. [I రాజులు 3:6]

2. రాత్రివేళ స్వప్నమందు ప్రత్యక్షమైన దేవునితో సొలొమోను చేసిన మనవి ఏమి ?

సొలొమోను నాదేవా, యెహోవా, నీవు నా తండ్రియైన దావీదుకు బదులుగా నీ దాసుడనైన నన్ను రాజుగా నియమించి యున్నావు. అయితే నేను బాలుడను, కార్యములు జరుపుటకు నాకు బుద్ధి చాలదు. నీ దాసుడనైన నేను నీవు కోరుకొనిన జనుల మధ్య ఉన్నాను. వారు విస్తరించినందున వారిని లెక్కపెట్టుటయు వారి విశాల దేశమును తనికీ చేయుటయు అసాధ్యము. ఇంత గొప్పదైన నీ జనమును న్యాయము తీర్చగలవాడెవ్వడు ? కాబట్టి, నేను మంచి చెడ్డల వివేచించి నీ జనులకు న్యాయము తీర్చునట్లు నీ దాసుడనైన నాకు వివేకముగల హృదయము దయచేయు మని మనవి చేసెను. [I రాజులు 3:7-10]

3. వేశ్యలైన ఇద్దరు సొలొమోను రాజుయొద్దకు వచ్చి ఏమని మనవి చేసిరి ?

వేశ్యలైన ఇద్దరు స్త్రీలు రాజునొద్దకు వచ్చి అతని ముందర నిలిచిరి. వారిలో ఒకతె యిట్లు మనవి చేసెను. నా యేలినవాడా చిత్తగించుము. నేనును ఈ స్త్రీయును ఒక ఇంటిలో నివసించుచున్నాము. దానితోకూడ ఒక ఇంటిలో ఉండి నేనొక పిల్లను కంటిని. నేను కనిన మూడవ దినమున ఇదియు పిల్లను కనెను. మేమిద్దరము కూడనున్నాము. మేమిద్దరము తప్ప ఇంటిలో మరి యెవరునులేరు. అయితే రాత్రియందు ఇది పడకలో తన పిల్లమీద పడగా అది చచ్చెను. కాబట్టి, మధ్య రాత్రి అది లేచి నీ దాసినైన నేను నిద్రించుచుండగా వచ్చి, నా ప్రక్కలోనుండి నా బిడ్డను తీసుకొని తన కౌగిలిలో పెట్టుకొని, చచ్చిన తన పిల్లను నా కౌగిటిలో ఉంచెను. ఉదయము నేను లేచి నా పిల్లకు పాలియ్యచుండగా అది చచ్చిన దాయెను. తరువాత ఉదయమున నేను పిల్లను నిదానించి చూచినప్పుడు వాడు నా కడుపున పుట్టినవాడుకాడని నేను తెలుసుకొంటిని.

అంతలో రెండవ స్త్రీ - అదికాదు బ్రతికియున్నది నాబిడ్డ చచ్చినది దాని బిడ్డ అని చెప్పగా, ఆమె కాదు చచ్చినదే నీ బిడ్డ బ్రతికినదే నా బిడ్డ అనెను. ఈ ప్రకారము రాజు సముఖమున మనవి చేసిరి.[I రాజులు 3:16-22]

4. బిడ్డను గూర్చిన ఇద్దరు స్త్రీలుయొక్క వ్యాజ్యమును సొలొమోను రాజు ఏ విధముగా తీర్పు తీర్చెను ?

ఇద్దరు స్త్రీలు బిడ్డను గురించి రాజుయొద్ద మనవి చేసిరి. అప్పుడు రాజు - బ్రతికియున్నది నా బిడ్డ చచ్చినది నీ బిడ్డ అని యొకతెయు, రెండవది – ఆలాగుకాదు చచ్చినది నీ బిడ్డ బ్రతికియున్నది నా బిడ్డ అని చెప్పుచున్నది, గనుక కత్తి తెమ్మని ఆజ్ఞ ఇచ్చెను. వారు ఒక కత్తి రాజసన్నిదికి తేగా, రెండు భాగములుగా బ్రతికియున్న బిడ్డనుచేసి సగము దీనికిని చెరిసగము ఇయ్యవలసినదని ఆజ్ఞ ఇచ్చెను.

అంతట బ్రతియున్న బిడ్డయొక్క తల్లి తన బిడ్డ విషయమై పేగులుతరుగుకొని పోయినదై, రాజునొద్ద - నా యేలినవాడా, బిడ్డను ఎంతమాత్రము చంపక దానికే ఇప్పించు మని మనవి చేయగా, ఆ రెండన స్త్రీ అది నాదైనను దానిదైనను కాకుండ చెరి సగము చేయుమనెను.

అందుకు రాజు - బ్రతికియున్న బిడ్డను ఎంత మాత్రము చంపక మొదటి దాని కియ్యుడి. దాని తల్లి అదే అని తీర్పు తీర్చెను. [I రాజులు 3: 23-27]

5. యెరుషలేముకు వచ్చిన షేబ దేశపు రాణి పేటిని చూచి విస్మయమొందెను ?

షేబ దేశపు రాణి సొలొమోనుయొక్క జ్ఞానమును అతడు కట్టించిన మంధిరమును, అతని బల్లమీదనున్న భోజన ద్రవ్యములను, అతని సేవకులు కూర్చుండు పీఠములను, అతని ఉపచారులు కనిపెట్టుటను, వారి వస్త్రములను, అతనికి గిన్నె నందించువారిని, :యెహోవా మదిరమందు అతడు అర్పించు దహనబలులును చూచి విస్మయ మొందెను. [I రాజులు 10:4,5]

6. షేబ దేశపు రాణి సొలొమోను జ్ఞానమును చూచి విస్మయమొంది రాజుతో ఏమని చెప్పెను

?

షేబ దేశపు రాణి సొలొమోను జ్ఞానమును చూచి విస్మయమొంది రాజుతో, నీ కార్యములను గూర్చియు జ్ఞానమును గూర్చుయు నా దేశమందు నేను వినిన మాట నిజమే.అయినను నేను వచ్చి కన్నులార చూడకమునుపు ఆ మాటలను నమ్మియుంటిని. ఉన్నదానిలో సగమైనను నాతో చెప్పబడలేదని ఇప్పుడు నేను తెలుసుకొనుచున్నాను. నీ జ్ఞానము నీ భాగ్యము నేను వినినదానిని బహుగా మించియున్నది అని చెప్పెను. [I రాజులు 10:6,7]

**VIII. <u>వివరించి వ్రాయుము</u>:**

1. సొలొమోనుయొక్క మనవి ఎందుకు యెహోవా దృష్టికి అనుకూలమాయెను ? ఆయన అతనికి ఇచ్చిన ఆశీర్వాదము, వాగ్ధానము ఏమి ?

సొలొమోను ధీర్గాయువునైనను ఐశ్వర్యమునైనను శత్రువుల ప్రాణమునైనను అడుగక వివేకముగల హృదయమును అడిగినందున యెహోవా దృష్టికి అనుకూల మాయెను. నీవు ఆలాగు అడిగినందున నీ మనవి ఆలకించుచున్నాను. బుద్ధి వివేకము గల హృదయమును నీకిచ్చుచున్నాను. పూర్వికులలో నీ వంటివాడు ఒకడును లేడు, ఇక మీదట నీవంటివాడొకడును ఉండడు.

మరియు నీవు ఐశ్వర్యమును ఘనతను ఇమ్మని అడుగకపోయినను నేను వాటిని కూడ నీకిచ్చుచున్నాను. అందువలన నీ దినములన్నిటను రాజులలో నీవంటి వాడొకడైనను నుండడు. మరియు నీ తండ్రియైన దావీదు నా మార్గములో నడచి నా కట్టడలను నేను నియమించిన ధర్మమంతటిని గైకొనునట్లు నీవు నడచి వాటిని గైకొనిన యెడల నిన్ను ధీర్గాయుష్మంతునిగా చేసెదననెను. [I రాజులు 3:12-14]

**IX.** <u>నీతిబోధ</u>: . **మనలను మనమేతగ్గించుకొని, దేవుడు మనకు అప్పగించిన భాత్యతలను నిర్వహించుటకు అవసరమైన జ్ఞానమును, బుద్ధి వివేకములను ఆయన నడిగిన యెడల ,ఆయన నిశ్చయముగా మన విన్నపమును అనుగ్రహించి, తన మహిమ నిమిత్తము ఆత్మ సంబంధమైన , లోక సంబంధమైన సమస్త ఆశీర్వాదములతో మనలను ఆశీర్వదించును.**

- - - - - -

Standard - 6 పాఠము -10

# సొలొమోను కట్టిన దేవుని మందిరము

[I రాజులు 5: 10,17,18; 6: 2,3,7 - 9,15,19 - 23,28 - 38; 8: 6,10,11,62,63; II దిన 5:12,13]

**I.** **<u>కంఠత వాక్యము</u>:**

**<u>I కొరింథీయులకు 3:16,17</u> :-** మీరు దేవుని ఆలయమైయున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా ? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసినయెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది. మీరును ఆ ఆలయమైయున్నారు.

**II.** **<u>జతపరచుము</u>**:

| | | | |
|---|---|---|---|
| 1. | యెహోవా మందిరము | - యెహోవా తేజోమహిమ | [I రాజులు 8:11] |
| 2. | మందిరపు గర్భాలయము | - అతి పరిశుద్ధ స్థలము | [I రాజులు 8: 6] |
| 3. | మందిరముయొక్క పునాది | - మిక్కిలి వెలగల రాళ్లు | [I రాజులు 5:17] |
| 4. | మందిరము | - ముందుగా సిద్ధపరచి తెచ్చిన రాళ్లు | [I రాజులు 6:7] |
| 5. | మందిరపు కప్పు | - దేవదారు దూలములు పలకలు | [I రాజులు 6:9] |
| 6. | నిబంధన మందసము | - గర్భాలయము | [I రాజులు 6:19] |
| 7. | మేఘము | - యెహోవా తేజస్సు | [II దిన 5:14] |
| 8. | ఆసాపు | - పాటకులైన లేవీయులు | [II దిన 5:12] |
| 9. | హేమాను | - పాటకులైన లేవీయులు | [II దిన 5:12] |
| 10. | జీప్ | - రెండు మాసములు | [I రాజులు 6:1] |
| 11. | బూలు | - ఎనిదవ మాసము | [I రాజులు 6:38] |
| 12. | లేవీయులు | - మందసమును మోయువారు | [II దిన 5:4] |
| 13. | దేవాలయపు తలుపులు | - బంగారుతో చేయబడెను | [I దిన 4:22] |

**III.** <u>**ఖాళీలను పూర్తిచేయుము**</u>:

1. __________సొలొమోనుకు ఇష్టమైనంతమట్టుకు దేవదారు మ్రానులను సాళపు మ్రానులను పంపించెను.[హీరాము]
2. మందిరముయొక్క పునాది వేయుటకు __________________ , ______________________________ తెప్పించిరి. [గొప్పరాళ్లను, మిక్కిలి విలువగల రాళ్లను]
3. సొలొమోను మందిరము కట్టుటకు ____________________ తెచ్చిన రాళ్లతోకట్టబడెను. [సిద్ధపరచి]
4. సొలొమోను మందిరమును కట్టు స్థలమున____________ , _____________ మొదలైన ఇనుప పనిముట్లు ధ్వని ఎంత మాత్రము వినబడలేదు. [ సుత్తి, గొడ్డలి]
5. యెహోవా నిబంధన మందసము నుంచుటకై మందిరము లోపల ____________________సిద్ధపరచెను .[గర్భాలయము]
6. సొలొమోను మందిరము లోపల _______________________ పొదిగించెను. [మేలిమి బంగారు]

7. సొలొమోను నాలుగ సంవత్సరము __________అను మాసమున యెహోవా మందిరమునకు పునాది వేయబడెను. [జీప్]

8. సొలొమోను _____________________వ సంవత్సరముబూలు అను ఎనిమిదవ మాసమున దాని యేర్పాటు చొప్పున ____________________ లన్నిటితోను మందిరము సమాప్తమాయెను. [పదునొకండవ, ఉపభాగము]

9. _______________ యెహోవా నిబంధన మందసమును తీసుకొని దాని స్థలములో, అనగా మందిరపు గర్భాలయమగు అతిపరిశుద్ధ స్థలములో ఉంచిరి. [యాజకులు]

10. యాజకులు పరిశుద్ధస్థలములోనుండి బయటికి వచ్చినప్పుడు _____________ యెహోవా మందిరమును నింపెను. [మేఘము]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**

1. సొలొమోను గర్భాలయమందు ఎన్ని కెరూబులను చేయించెను ?
   రెండు [I రాజులు 6:23]
2. గర్భాలయములో నుంచబడిన కెరూబుల యొక్క ఎత్తు ఎంత ?
   పదేసిమూరలు [I రాజులు 6:23]
3. సొలొమోను మందిరమును కట్టి ముగించుటకు ఎన్ని సంవత్సరములు పట్టెను ?
   ఏడు సంవత్సరములు [I రాజులు 6:38]
4. సొలొమోను సమాదాన బలులుగా ఎన్ని ఎడ్లను అర్పించెను ?
   ఇరువది రెండువేలు [I రాజులు 6:63]
5. సొలొమోను సమాదాన బలులుగా ఎన్ని గొర్రెలు అర్పించెను ?
   లక్షా ఇరువదివేలు [I రాజులు 6:63]
6. సొలొమోను మందిరమందున్న పాటకులైన లేవీయులు ఎటువంటి వస్త్రములు ధరించిరి ?
   సన్నపు నార వస్త్రములు [I దిన 5:12]
7. సొలొమోను మందిరములో బూరలు ఊదువారు ఎంత మంది ?
   నూట ఇరువది మంది [I దిన 5:13]
8. యెహోవాకు బలులు అర్పించి మందిరమును ప్రతిష్టచేసిన రాజు ఎవరు ?
   సొలొమోనురాజు [I రాజులు 8:63]

**V. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:**

1. మందిరము కట్టుటకు హీరాము ఏమి ఇచ్చెను ?

మందిరము కట్టుటకు హీరాము ఇష్టమైనంతమట్టుకు దేవదారు మ్రానులను సరళపు మ్రానులను ఇచ్చెను. [I రాజులు 5:10]

2. దేవుని మందిరమునకు పునాదివేయుటకు ఎటువంటి రాళ్లను సొలొమోను రాజు తెప్పించెను ?

దేవుని మందిరముయొక్క పునాదిని చెక్కిన రాళ్లతో వేయుటకు గొప్పరాళ్లను మిక్కిలి విలువగల రాళ్లను తెప్పించెను. [I రాజులు 5:17] .

3. సొలొమోను దినములలో మందిరమును కట్టుటకు మ్రానులను రాళ్లను సిద్దపరచిన వారు ఎవరు ?

సొలొమోను దినములలో మదిరమును కట్టుటకు సొలొమోని శిల్పకారులను, గిబ్లీయులును, హీరాము శిల్పకారులును మ్రానులను రాళ్లను మలిచి సిద్ధపరచిరి. [I రాజులు 5:18]

4. సొలొమోనురాజు యెహోవాకు కట్టిన మందిరము యొక్క కొలతలు ఏవి ?

సొలొమోనురాజు యెహోవాకు కట్టిన మందిరముయొక్క పొడవు అరువది మూరలు,వెడల్పు ఇరువది మూరలు, ఎత్తు ముప్పది మూరలు. [I రాజులు 6:2]

5. దేవుని మందిరమును కట్టుచున్నప్పుడు సుత్తె, గొడ్డలి మొదలైన ఇనుప పనిముట్లు ద్వని ఎందుకు వినబడలేదు ?

దేవుని మదిరమును కట్టుటకు ముందుగా సిద్ధపరచి తెచ్చిన రాళ్లతో కట్టబడెను. అందున మందిరము కట్టు స్థలమున సుత్తె, గొడ్డలి మొదలైన యినుప పనిముట్ల ధ్వని ఎంత మాత్రము వినబడలేదు. [I రాజులు 6:7]

6. సొలొమోను కట్టిన మందిరములో మధ్య అంతస్తుకును మూడవ అంతస్తుకు వెళ్లు దారిని గురించి వ్రాయుము ?

మధ్య అంతస్తుకు తలుపు మందిరపు కుడి పార్శ్వమున ఉండెను. మధ్య అంతస్తు

గదికిని ఎక్కి పోవుటకు చుట్టును మట్ల చుట్రముండెను. [I రాజులు 6:8]

7 సొలొమోను మందిరము లోపలి భాగమును ఏ విధముగా కట్టించెను ?

మందిరపు లోపలి గోడలను అడుగునుండి పైకప్పు వరకు దేవదారు పలకలచేత కట్టించెను. లోపలివాటిని సరళపు మ్రాను పలకలతో కప్పి, మందిరపు నట్టిల్లు దేవదారు పలకలతో కప్పి మేలిమి బంగారుతో పొదిగించెను. [I రాజులు 6:15,21]

8. సొలొమోను గర్భాలయమందుంచిన కెరూబులను గూర్చి వ్రాయుము ?

సొలొమోను గర్భాలయమందు పదేసి మూరల ఎత్తుగల రెండు కెరూబులను చేయించి, వాటిని బంగారుతో పొదిగించెను. [I రాజులు 6:23,28]

9. సొలొమోను మందిరపు గోడలను ఏ విధముగా అలంకరించెను ?

మందిరపు గోడలన్నిటిమీదను లోపలనేమి వెలుపలనేమి కెరూబులను, తమాల వృక్షములను, వికసించిన పుష్పములను చెక్కించెను. [I రాజులు 6:29]

10. సొలొమోను మందిరపు లోపలి భాగమును ఏ విధముగా కట్టించెను ?

మందిరము లోపలనున్న సాలను మూడు వరుసలను చెక్కిన రాళ్లతో, ఒక వరుస దేవదారు దూలములతోను కట్టించెను. [I రాజులు 6:36]

11. సొలొమోను యెహోవా మందిరమునకు ఎప్పుడు పునాది వేసెను?ఎప్పుడు కట్టి ముగించెను ?

నాలుగవ సంవత్సరము జీప్ అను మాసమున యెహోవా మందిరపు పునాది వేయబడెను. పదునొకండవ సంవత్సరము బూలు అను ఎనిమిదవ మాసమున దాని ఏర్పాటు చొప్పున దాని ఉపభాగము లన్నిటితోను మందిరము సమాప్తమాయెను. ఏడు సంవత్సరములు సొలొమోను దాని కట్టించుచుండెను [I రాజులు 6:37,38]

12. మొట్టమొదటిగా యెహోవాకు మందిరము కట్టిన రాజు ఎవరు ? దాని కట్టి ముగించుటకు ఎన్ని సంవత్సరములు పట్టెను ?

సొలొమోనురాజు [I రాజులు 6:2].

మందిరమును కట్టి ముగించుటకు ఏడు సంవత్సరములు పట్టెను. [I రాజులు 6:38]

13. సొలొమోను కట్టిన మందిరములో యెహోవా నిబంధన మందసము ఎచ్చట? ఎవరిచేత పెట్టబడెను ?

యాజకులు యెహోవా నిబంధన మందసమును తీసుకొని దా స్థలములో అనగా మందిరపు గర్భాలయమగు అతిపరిశుద్ధ స్థలములో కెరూబుల రెక్కల క్రింద ఉంచిరి. [I రాజులు 8:6]

14. యెహోవా తేజస్సు ఎప్పుడు దేవుని మందిరమును నిండుకొనెను ?

యాజకులు పరిశుద్ధస్థలమునుండి బయలుదేరి వచ్చినప్పుడు పాటకులు, తాళములు,తంబూరలు, సితారాలు వాద్యములతో స్వరమెత్తి - యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండునని స్తోత్రము చేసినప్పుడు అప్పుడొక మేఘము యెహోవా మందిరము నిండ నిండెను. యెహోవా తేజస్సుతో దేవుని మందిరము నిండుకొనెను. [II దిన 5:11,13,14]

15. సొలొమోను కట్టిన మందిరములో నిలిచిన పాటకులైన లేవీయులు ఎవరు ?

ఆసాపు, హేమాను, యెదూతునుల సంబంధమైనవారును, వారి కుమారులును, సహోదరులకు సంబంధికులగు పాటకులైన లేవీయులందరును నిలిచిరి. [II దిన 5:12]

16. సొలొమోను కట్టిన మందిరమందు పాటకులైన లేవీయులు ఎచ్చట నిలిచిరి ?

పాటకులైన లేవీయులందరు సన్నపు నార వస్త్రములు ధరించుకొని తాళములను, తంబూరలను, సితారలను చేతపట్టుకొని బలిపీఠమునకు తూర్పు తట్టున నిలిచిరి. [II దిన 5:12]

17. సొలొమోను కట్టిన మందిరమందు వాయించబడిన వాయిద్యములు ఏవి?

తాళములు, తంబురలు, సితారాలు, బూరలు మొదలైన వాయిద్యములు వాయించబడెను. [II దిన 5:12,13]

18. పాటకులైన లేవీయులు, బూరలు ఊదు యాజకులు యెహోవాను ఏ విధముగా స్తోత్రించి పాడిరి ?

బూరలు ఊదువారును పాటకులును ఏక స్వరముతో యెహోవాకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచు గానము చేయగా యాజకులు పరిశుద్ధస్థలమునుండి బయలువెళ్లి, ఆ బూరలతోను తాళములతోను వాద్యములతోను కలిసి స్వరమెత్తి - యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండునని స్తోత్రము చేసి పాడిరి [II దిన 5:,13]

19. సొలొమోను కట్టిన మందిరమందు యాజకులు సేవ చేయుటకు ఎందుకు నిలువలేక పోయిరి ?

యాజకులు పరిశుద్ధస్థలములోనుండి బయటికి వచ్చినప్పుడు మేఘము యెహోవా మందిరమును నింపెను. కాబట్టి యెహోవా తేజోమహిమ యెహోవా

మందిరములో నిండుకొనగా ఆ మేఘమున్న హేతువుచేత యాజకులు సేవ చేయుటకు నిలువలేక పోయిరి. [I రాజులు 8:10,11]

20. సొలొమోను యెహోవాకు కట్టిన మందిరమును ఏ విధముగా ప్రతిష్టచేసెను ?

ఇరువది రెండువేల యెడ్లను, లక్ష యిరువది వేల గొర్రెలను సొలొమోను సమాదాన బలులుగా అర్పించెను. ఈ పకారము రాజును ఇశ్రాయేలీయులందరును యెహోవా మందిరమును ప్రతిష్టచేసిరి. [I రాజులు 8:63]

**VI. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:**

1. సొలొమోను యెహోవా మందిరమందు సిద్ధపరచిన గర్భాలయమును గూర్చి వ్రాయుము.

[a] సొలొమోను యెహోవా నిబంధన మందసమునుంచుటకై మందిరము లోపల గర్భాలయమును సిద్ధపరచెను.

[b] గర్భాలయము లోపల ఇరువది మూరల పొడుగును ఇరువది మూరల వెడల్పును ఇరువది మూరల ఎత్తుగలదై యుండెను దీనిని మేలిమి బంగారుతో పొదిగించెను.

[c] గర్భాలయమందు పదేసి మూరల ఎత్తుగల రెండు కెరూబులను ఒలీవ కర్రతో చేయించెను.

[d] గర్భాలయపు ద్వారములకు ఒలీవ కర్రతో తలుపులు చేయించెను. [I రాజులు 6:19,20,23,28.31]

2. సొలొమోను, గర్భాలయపు ద్వారములను ఏవిధముగా చేయించెను ?

. గర్భాలయపు ద్వారములను ఒలీవ కర్రతో తలుపులు చేయించెను. ద్వార బంధముమీద కమ్మియు నిలువ కమ్ములను గోడ వెడల్పులోఅయిదవ భాగము వెడల్పు ఉండెను. రెండు తలుపులును ఒలీవ కర్రవి. వాటిమీద కెరూబులను తమాల వృక్షములను వికసించిన పుష్పములను చేయించి వాటిని బంగార్తో పొదిగించెను. కెరూబులమీదను తమాల వృక్షములమీదను బంగారు పొదిగించెను.[I రాజులు 6:31,32]

**VII. వివరించి వ్రాయుము:**

1. సొలొమోను కట్టించిన మందిరముయొక్క ద్వారమును గురించి వ్రాయుము ?

సొలొమోనురాజు, మందిరముయొక్క ద్వారమునకు ఒలీవ కర్రతో రెండు నిలుపు కమ్ములను చేయించెను. ఇవి గోడ వెడల్పులో నాలుగవ వంతు వెడల్పుగానుండెను. రెండు

తలుపులు దేవదారు కర్రతో చేయబడియుండెను. ఒక్కొక్క తలుపునకు రెండేసి మడత రెక్కలుండెను. వాటిమీద అతడు కెరూబులను తమాల వృక్షములను వికసించిన పుష్పములను చెక్కించి ఆ చెక్కిన వాటిమీద బంగారు రేకును పొదిగించెను.. .[I రాజులు 6:33-35]

2. సొలొమోను కట్టించిన మందిరములో నిలిచిన పాటకులైన లేవీయులను గూర్చియు బూరలు ఊదువాడైన యాజకులను గూర్చియు వ్రాయుము.

సొలొమోను కట్టించిన మందిరములో ఆసాపు, హేమాను, యెదూతూనుల సంబంధమైన వారును, వారి కుమారులకును సహోదరులకును సంబంధికులగు పాటకులైన లేవీయులందరును, సన్నపు నారవస్త్రములను ధరించుకొని తాళములను, తంబురలను సితారాలను చేతపట్టుకొని బలిపీఠమునకు తూర్పు తట్టున నిలిచిరి. వారితో కూడ బూరలు ఊదు యాజకులు నూట ఇరువదిమంది నిలిచిరి.

బూరలు ఊదువారును పాతకులును ఏక స్వరముతో యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు గానము చేయగా యాజకులు పరిశుద్ధస్థలములోనుండి బయలువెళ్లి, ఆ బూరలతోను తాళములతోను వాద్యములతోను కలిసి స్వరమెత్తి, యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండునని స్తోత్రము చేసిరి. అప్పుడొక మేఘము యెహోవా మందిరము నిండ నిండెను.[II దిన 5:12, 13]

**VIII. <u>నీతిబోధ</u>: క్రొత్త నిబంధన కాలములో, పరిశుద్ధాత్మాభిషేకము పొందిన జనులు దేవుని ఆలయమై యున్నారు. కాబట్టి మనము పరిశుద్ధాత్మపొంది, మన ఆత్మీయ జీవితమును కట్టుకొనవలెను.**

- - - - -

Standard - 6 పాఠము - 11

# యూదా యేసుని అప్పగించుట

[మత్తయి 26:14-18; 27:3-5; మార్కు 14:44-46; లూకా 22:3-6, 21, 47, 48, 52-54; యోహాను 12:4-6; 17:12; జెకర్యా 11:12]

**I. <u>కంఠత వాక్యాము</u>:**

**I తిమోతికి 6: 9,10**: ధనవంతులగుటకు అపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేకయుక్తములలను హానికరములునైన అనేక దురాశలలోను పడుదురు. అట్టివి మనుష్యులను నష్టములోను నాశనములోను ముంచివేయును.

ఎందుకనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము. కొందరు దాని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానా భాధలతో తమ్మునుతామే పొడుచుకొనిరి.

## II. జతపరచుము:

| | | | |
|---|---|---|---|
| 1 | ఇస్కరియోతు యూదా | - దొంగ | [యోహాను 12:6.] |
| 2. | ఇస్కరయోతు యూదా | - డబ్బు సంచిమోయువాడు | [యోహాను 12:6.] |
| 3. | ఇస్కరియోతు యూదా | - యేసును అప్పగించినవాడు | [యోహాను 12:4] |
| 4. | ఇస్కరియోతు యూదా | - పండ్రెండు శిష్యులలో ఒకడు | [యోహాను 12:4] |
| 5. | ఇస్కరియోతు యూదా | - నాశన పుత్రుడు | [యోహాను 17:12] |
| 6. | ఇస్కరియోతు యూదా | - నిరపరాధ రక్తమును అప్పగించినవాడు | [మత్తయి 27:4] |
| 7, | వెండినాణెములు | - దేవాలయము | [మత్తయి 27:5] |

## III. ఖాళీలను పూర్తిచేయుము:

1. ____________ నెరవేరునట్లు నాశన పుత్రుడు తప్ప వారిలో మరి ఎవడును నశింపలేదు. [లేఖనము}
2. ఇస్కరియోతు అనబడిన యూదాలో ________________ ప్రవేశించెను. [సాతాను]
3. ______________ యేసును ముద్దు పెట్టుకొనుటకు ఆయన యుద్దకురాగా. [యూదా]
4. నేబు నిరపరాధ రక్తమును అప్పగించి _______________ చేసితిని.

[పాపము]

## IV. ఒక్కమాటతో జవాబు వ్రాయుము:

1. మరియ యేసు పాదములకు పూసిన అత్తరును ఎన్ని దేనారములకు అమ్మి బీదలకు ఇయ్యవచ్చునని యూదా చెప్పెను ?

   మూడు వందల దేనారములు [యోహాను 12:5]

2. యేసుయొక్క శిష్యులలో దబ్బు సంచియుంచుకొని దానిలో వేయబడినది మోయుచిన్న శిష్యుడు ఎవరు ?

ఇస్కరియోతు యూదా [యోహాను 12:6.]

3. ఇస్కరియోతు యూదా యేసును అప్పగించుటను గూర్చి ప్రవచించినది ఎవరు ?

జెకర్యా [జెకర్యా 11:12]

4. ఇస్కరియోతు యూదా ఎన్ని వెండి నాణెములకు యేసును అప్పుఅగించెను ?

ముప్పది వెండినాణెములకు [మత్తయి 27:3]

5. ఇస్కరియోతు యూదా యేసును అప్పగించుటకు తీసుకొనిన వెండి నాణెములను ఎచ్చట పారవేసెను ? దేవాలయములో [మత్తయి 27:3]

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1 "నేనాయనను మీకప్పగించిన యెడల నాకేమి ఇత్తురు ?" [మత్తయి 26:15]

**ఎవరు** - ఇస్కరియోతు యూదా **ఎవరితో** - ప్రధాన యాజకులతో

2. "ఇదిగో నన్ను అప్పగించువాని చెయ్యి నాతో కూడ ఈ బల్లమీద ఉన్నది" [లూకా 22:21]

**ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

3. అయితే ఇది మీ గడియయు అందకార సంబంధమైన అధికారము."[లూకా 22:53]

**ఎవరు** - యేసు **ఎవరితో** - యేసును పట్టుకొనవచ్చిన ప్రధాన యాజకులతోను, దేవాలయపు అధిపతులతోను, పెద్దలతోను.

4. "యూదా నీవు ముద్దుపెట్టుకొని మనుష్యకుమారుని అప్పగించుచున్నావా?" [లూకా 22:48]

**ఎవరు** - యేసు **ఎవరితో** - యూదాతో

5. "నిరపరాధ రక్తమును అప్పగించి పాపము చేసితిని" [మత్తయి 27:4]

**ఎవరు** - ఇస్కరియోతు యూదా **ఎవరితో** - ప్రధాన యాజకులతోను, పెద్దలతోను

6. "దానితో నాకేమి నీవే చూచుకొనుము" [మత్తయి 27:4]

**ఎవరు** - ప్రధాన యాజకులు పెద్దలు **ఎవరితో** - ఇస్కరియోతు యూదాతో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:

1. యూదా ఎవరి కుమారుడు ? అతని మారుపేరేమి ?

యూదా సీమోను కుమారుడు. అతని మారు పేరు ఇస్కరియోతు యూదా.
[యోహాను 12:4]

2. అత్తరును అమ్మి దానిని ఎవరికియ్యవలెనని ఇస్కరియోతు యూదా చెప్పెను ? ఎందుకు ఆ విధముగా చెప్పెను ?

అత్తరును అమ్మి బీదలకు ఇయ్యవలెనని ఇస్కరియోతు యూదా చెప్పెను. ఎందుకనగా అతడు దొంగయైయుండి, తన దగ్గర డబ్బు సంచియున్నందున అందులో వేయబడినది దొంగలించుచువచ్చెను, గనుక ఆలాగు చెప్పెను. .[యోహాను 12::5,6]

3. యేసును అప్పగించుటను గురించి యూదా ఎవరితో ఆలోచన చేసెను ?

ప్రధానయాజకులయొద్దకును, అధిపతులయొద్దకును వెళ్లి యేసును వారికేలాగు అప్పగించవచ్చునో దానిని గురించి ఆలోచన చేసెను. [లూకా 23:4]

4. యేసుయొక్క శిష్యులలో ఎవరిలో సాతాను పరవేశించెను ? ఎవరు వానికి ద్రవ్య మివ్వ సమ్మతించిరి ?

ఇస్కరియోతు యూదా అనబడిన యూదాలో సాతాను ప్రవేశించెను ? ప్రధానయాజకులును, అధిపతులును ద్రవ్యమివ్వ సమ్మతించిరి. [లూకా 22:3,5]

5. యూదా ఏ సమయమందు ఎన్ని వెండినాణెములకొరకు యేసును అప్పగించెటకు సమయము వెదకెను ?

యూదా జనసమూహము లేనప్పుడు ఆయనను వారికప్పగించుటకు సంఅయము వెదకు చుండెను. [లూకా 22:6]

6. శిష్యులలో ఒకడు తనను అప్పగించునని యేసు ఎప్పుడు ఏ విధముగా ఎరిగియుండెను ?

యేసుయు ఆయనతో కూడ పండ్రెండు మంది అపోస్తలులు పస్కా అనబడిన పులియని రొట్టెల పండుగప్పుడు పంక్తిని కూర్చుండిరి. అప్పుడు యేసు "ఇదిగో నన్ను అప్ప గించువాని చెయ్యి నాతో కూడ ఈ బల్లమీద ఉన్నది" అని చెప్పెను. [లూకా 22:21]

7. యేసు "నాశన పుత్రుడు" అని ఎవరిని చెప్పెను ? అతడు దేని వలన ఆయనను అప్పగించెను ?

యేసు యూదాను "నాశన పుత్రుడు" అని చెప్పెను [యోహాను 17:12]. యూదా యేసును ముద్దు పెట్టుకొనుట వలన అప్పగించెను. [లూకా 22:47]

8. యూదా యేసును ముద్దుపెట్టుకొనుటకు ఆయన యుద్దకురాగా, యేసు అతనితో ఏమి అడిగెను ?

యూదా యేసును ముద్దుపెట్టుకొనుటకు ఆయన యుద్దకురాగా, యేసు యూదాను చూచి "నీవు ముద్దు పెట్టుకొని మనుష్యకుమారుని అప్పగించుచున్నావా" అని అడిగెను [లూకా 22:48]

9. యేసుని పట్టుకొనిన తరువాత ఎచ్చటికి తీసుకొని వెళ్లిరి ? దూరమున ఆయనకు వెనుక వచ్చుచున్న శిష్యుడు ఎవరు ?

యేసుని పట్టుకొనిన తరువాత ఆయనను ప్రధానయాజకును ఇంటిలోనికి తీసుకొనిపోయిరి. పేతురు దూరమున ఆయన వెనుక వచ్చుచుండెను. [లూకా 28:54]

10. యెసును అప్పగించిన యూదా ఎప్పుడు పశ్చాత్తాపపడెను ? పశ్చాత్తాపపడి అతడు ఏమి చెప్పెను ?

యేసుకు శిక్ష విధింపబడినది చూచి పశ్చాపపడెను. అతడు పశ్చాత్తాపపడి "నేను నిరపరాధ రక్తమును అప్పగించి పాపము చేసితిని" అని చెప్పెను. [మత్తయి 27:3,4]

11. నిరపరాధ రక్తమును అప్పగించునది ఎవరు ? అతడు ఎ విధముగా చనిపోయెను ?

ఇస్కరియోతు యూదా నిరపరాధ రక్తమును అప్పగించెను. అతడు ఉరి పెట్టుకొని చచ్చెను. [మత్తయి 27:4,5]

12. యూదా దేనికొరకు యేసుని అప్పగించెను ? దానిని ఏమి చేసెను ?

యూదా ముప్పది వెండి నాణెములకు యేసును అప్పగించెను. అతడు వెండినాణెములను దేవాలయములో పారవేసెను. [మత్తయి 27:5]

13. యేసును అప్పగించెదనని చెప్పినప్పుడు సంతోషించినవారు ఎవరు ? నిరపరాద రక్తమును అప్పగించి పాపము చేసితినని చెప్పినప్పుడు, వారు చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

యేసును అప్పగించెదనని యూదా చెప్పినప్పుడు ప్రధాన యాజకులు, అధిపతులు సంతోషించిరి. [లూకా 22:5]. నిరపరాద రక్తమును అప్పగించి పాపము చేసితినని యూదా చెప్పినప్పుడు, దానితో మాకేమి ? నీవే చూచుకొనుమని చెప్పెరి. [మత్తయి 27:5].

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:**

1. ఇస్కరియోతు యూదా ఎవడు ?

యూదా సీమోను కుమారుడు. అతడు పండ్రెండు శిష్యులలో ఒకడు. అతడు దొంగయైయుండి, తన దగ్గర డబ్బు సంచియున్నందున అందులో వేయబడినది దొంగలించు చుడెను. ముప్పది వెండినాణెముల కొరకు నిరపరాధ రక్తమైన యేసును ముద్దు పెట్టుకొని అప్పగించినవాడు [యోహాను 12:4,6;  మత్తయి 27:4]

2. యూదా యేసుని ఏ విధముగా అప్పగించెను ?

నేనెవరిని ముద్దు పెట్టుకొందునో ఆయనే యేసు ఆయనను పట్టుకొని బద్రముగా కొనిపోవుడని యూదా వారికి గురుతు చెప్పియుండెను. వాడు వచ్చి వెంటనే ఆయన యొద్దకు పోయి - బోధకుడా అని చెప్పి, ఆయనను ముద్దుపెట్టుకొనగా, వారు ఆయన మీద పడి ఆయనను పట్టుకొనిరి [మార్కు 14:44 - 46].

3 పాత నిబంధనలో ముప్పదితులముల వెండి [వెండి నాణెములు] కొరకు యేసు అప్పగింపబడును అనుట ప్రవచనముగా చెప్పిన  ప్రవక్త ఎవరు ? ఆయన చెప్పిన ప్రవచనమేమి ?

పవచనము చెప్పినది ప్రవక్తయైన జెకర్యా,  మీకు అనుకూలమైన యెడల నాకూలి నాకియ్యుడి, లేనియెడల మానిపేయుడని నేను వారితో అనగా వారు నాకూలికై ముప్పది తులముల వెండి తూచి ఇచ్చిరి. అని యేసు అప్పగింపబడును అని ప్రవచనముగా చెప్పెను.[జెకర్యా 11:12] .

4. తన్ను పట్టుకొన వచ్చిన వారితో యేసు ఏమి చెప్పెను ?.

యేసు, తన్ను పట్టుకొన వచ్చిన వారిని చూచి - మీరు బందిపోటు దొంగమీదికి వచ్చినట్టు కత్తులతోను గుదియలతోను బయలుదేరి వచ్చితిరా ?  నేను అనుదినము నీచెంత దేవాలయములో ఉన్నప్పుడు మీరు నన్ను పట్టుకొనలేదు. అయితే ఇది మీ గడియయు అంధకార సంబంధమైన అధికారమును అనెను [లూకా 22:52,53]

5. యూదా యొక్క ఆలస్యమైన పశ్చాత్తాపము వలన అతనికి కలిగిన సంభవమును గూర్చి వ్రాయుము ?

యేసును అప్పగించిన యూదా, ఆయనకు శిక్ష విధింపబడగా చూచి పశ్చాత్తాపపడి, ఆ ముప్పది వెండి ప్రధానయాజకుల యొద్దకును పెద్దలయొద్దకును మరల తెచ్చి నేను నిరపరాధ రక్తమును అప్పగించి పాపము చేసితినని చెప్పెను. అందుకు వారు

దానితో మాకేమి ? నీవే చూచుకొనుమని చెప్పగా, యూదా ఆ వెండి నాణెములను దేవాలయములో పారవేసి పోయి ఉరిపెట్టుకొనెను [మత్తయి 27:3-5]

VIII. **<u>వివరించి వ్రాయుము</u>**:

1. సాతాను ఎప్పుడు యూదాలో ప్రవేశించెను ? అతడు ప్రవేశించిన వెంటనే యూదా ఏమి చేసెను ?

పస్కా అనబడిన పులియని రొట్టెల పడుగ సమీపించెను. ప్రధాన యాజకులును శాస్త్రులును ప్రజలకు భయపడిరి గనుక ఆయనను ఏలాగు చపింతుమని ఉపాయము వెదకుచుండిరి. అంతట పండ్రెండు మంది శిష్యులలో చేరిన ఇస్కరియోతు అనబడిన యూదాలో సాతాను ప్రవేశించెను. గనుక వాడు వెళ్లి, ఆయనను [యేసును] ఏలాగు అప్పగించవచ్చునో దానిని గూర్చి ప్రధాన యాజకులతోను అధిపతులతోను మాటలాడెను. అందుకు వారు సంతోషించి వానికి ద్రవ్యమివ్వ సమ్మతించిరి. యూదా అందుకు ఒప్పుకొని జనసమూహము లేనప్పుడు యేసును వారికి అప్పగించుటకు తగిన సమయము వెదకుచుండెను. [లూకా 22:1-6]

**IX. <u>నీతిబోధ</u>: క్షయమగు భూసంబంధమైన వాటికొరకు అక్షయమగు పరలోక సంబంధమైన వాటిని మనము పోగొట్టుకొనకూడదు.**

\- - - - - -

Standard - 6 పాఠము - 12

## యేసు మల్కు చెవి ముట్టి బాగుచేయుట

[మత్తయి 26:52; లూకా 22:51; యోహాను 18:1-11]

**I. <u>కంఠత వాక్యము</u>:**

**<u>మత్తయి 5:44,45</u>:-** నేను మీతో చెప్పున దేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించువారికొరకు ప్రార్థన చేయుడి.

ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతుల మీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు.

**II.** **జతపరచుము**:

1. కెద్రోను - వాగు [యోహాను 18:1]
2. యూదా - యేసును అప్పగించినవాడు [యోహాను 18:2]
3. మల్కు - ప్రధాన యాజకుని దాసుడు [యోహాను 18:10]

**III.** **ఖాళీలను పూర్తిచేయుము**:

1. యేసు తన శిష్యులతో కూడ ________________ వాగు దాటిపోయెను. [కెద్రోను]
2. ____________ యేసును అప్పగించెను. [యూదా]
3. _________________ నొద్ద కత్తి యుండినందున అతడు దానిని దూసి, ప్రధానయాజకుని దాసుని కొట్టి అతని కుడి చెవి తెగనరికెను. [సీమోనుపేతురు}
4. ___________ ప్రధానయాజకుని దాసుడై యుండెను. [మల్కు]

**IV.** **ఒక్క మాటతో జవబు వ్రాయుము:**

1. తమకు సంభవింపబోవునవన్నియు ఎరిగినవాడై యూదాను ఎదుర్కొనవెళ్లిన వాడు ఎవరు ?

యేసు [యోహాను 18:4]

2. సీమోనుపేతురు ఎవరి కుడి చెవి తెగనరికెను ?

ప్రధాన యాజకుని దాసుని [మల్కు] [యోహాను 18:10]

**V.** **ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1 "మీరెవరిని వెదకుచున్నారు?". [యోహాను 18:4] **ఎవరు** - యేసు **ఎవరితో** - యూదా, సైనికులను, ప్రధాన యాజకులు,పరిసయ్యులు పంపిన బంట్రౌతులను చూచి చెప్పెను.

2. "నజరేయుడైన యేసును వెదకు చున్నాము" [యోహాను 18:5]

**ఎవరు** - సైనికులను, ప్రధాన యాజకులు,పరిసయ్యులు పంపిన బంట్రౌతులు
**ఎవరితో** - యేసుతో

3. "కత్తి ఒరలో ఉంచుము" [యోహాను 18:11]

**ఎవరు** - యేసు **ఎవరితో** - పేతురుతో

**VI.** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:**

1. యేసు కెద్రోను వాగుదాటి అక్కడయున్న తోటలోనికి వెళ్లినది యూదా ఏ విధముగా తెలుసుకొనెను ?

యేసు తన శిష్యులతో పలుమారు అక్కడికి వెళ్లుచుండువాడు గనుక, ఆయనను అప్పగించు యూదాకు ఆ స్థలము తెలిసియుండెను. [యోహాను 18:1]

2. యేసును అప్పగించుటకు యూదా ఎవరిని తీసుకొని వచ్చెను ?

సైనికులను, ప్రధానయాజకులను, పరిసయ్యులు పంపిన బంట్రౌతులను యూదా తీసుకొనివచ్చెను. [యోహాను 18:2]

3. యేసును పట్టుకొనుటకు వచ్చినవారు తెచ్చిన వస్తువులు ఏవి ?

యేసును పట్టుకొనుటకు వచ్చినవారు దివిటీలు, దీపములు, ఆయుధములతో వచ్చిరి. [యోహాను 18:3]

4. యేసు తనను పట్టుకొనుటకు వచ్చినవారిని చూచినప్పుడు ఏమి చేసెను ?

యేసు తనకు సంభవింపబోవునవన్నియు ఎరిగినవాడై వారి యొద్దకు వెళ్లెను.[యోహాను 18:4]

5. యేసు తనను పట్టుకొనుటకు వచ్చిన వారియొద్దకు వెళ్లి వారిని ఏమని అడిగెను ? వారు చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

యేసు తనను పట్టుకొనుటకు వచ్చినవారిని చూచి మీరెవరిని వెదకుచున్నారని అడిగెను, అందుకు వారు నజరేయుడైన యేసును వెదకుచున్నామని చెప్పిరి..[యోహాను 18:4,5]

6. యేసును పట్టుకొనుటకు వచ్చినవారు ఎప్పుడు వెనుకకు తగ్గి నేలమీద పడిరి ?

యేసు "నేనే ఆయనననని" వారితో చెప్పగా వారు వెనుకకు తగ్గి నేలమీద పడిరి.[యోహాని 18:5,6] .

7. "నీవు నాకు అనుగ్రహించిన వారిలో ఒకనినైనను నేను పోగొట్టుకొనలేదని" యేసు చెప్పిన మాట ఎప్పుడు నెరవేరెను ?

యేసు తనను పట్టుకొనుటకు వచ్చినవారితో "నేనే ఆయనననని మీతో చెప్పితిని గనుక మీరు నన్ను వెదకుచున్నయెడల వీరిని [శిష్యులను] పోనీయ్యుడి" అని చెప్పినప్పుడు ఈ వాక్యము నెరవేరెను.. [యోహాని 18:8,9]

8. సైనికులు, ప్రధానయాజకులు, పరిసయ్యులు పంపిన బంట్రౌతులు యేసును పట్టుకొనుటకు వచ్చినప్పుడు సీమోనుపేతురు ఏమి చేసెను ?

సీమోను పేతురు నొద్ద కత్తియుండినందున అతడు దానిని దూసి, ప్రధాన యాజకుని దాసుని కొట్టి అతని కుడి చెవి తెగనరికెను. [యోహాను 18:10]

9. ప్రధానయాజకును దాసుని పేరేమి ? అతని చెవిని నరికినదెవరు ?

ప్రధానయాజకును దాసుని పేరు మల్కు. సీమోను పేతురు అతని కుడి చెవి నరికెను. [యోహాను 18:10]

10. సీమోను పేతురు ప్రధాన యాజకును దస్సని కుడి చెవి తెగనరికినప్పుడు, యేసు పేతురుకు చెప్పిన బుద్ధి మాటలు ఏమి ?

యేసు పేతురును చూచి - నీ కతి తిరిగి ఒరలో పెట్టుము. కత్తిపట్టుకొనినవారందరు కత్తిచేతనే నశింతురు అని బుద్ధి మాటలు పలికెను. [మత్తయి 26:52]

11. యేసు మల్కు యొక్క చెవిని ఏవిధముగా స్వస్థపరచెను ?

యేసు "ఈ మట్టుకు తాలుమని" చెప్పి వాని చెవి ముట్టి బాగుచేసెను. [లూకా 22:51]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:**

1. యేసు శత్రువులను ప్రేమించవలెను అని ప్రసంగించిన దానిని ఏ విధముగా అనుభవరీతిలో తెచ్చెనో నిరూపించు ఒక సందర్భమును వ్రాయుము ?

యేసును పట్టుకొనుటకు వచ్చిన ప్రధానయాజకుని దాసుడైన మల్కుయొక్క కుడి చెవిని సీమోను పేతురు తెగనరికెను. అప్పుడు యేసు పేతురును చూచి, నీ కత్తి తిరిగి ఒరలో ఉంచుమని చెప్పి మల్కు చెవిని ముట్టి స్వస్థపరచెను. ఈ సందర్భముద్వారా యేసు శత్రువులను ప్రేమించవెను అను తాను ప్రసంగించినది అనుభవరీతిలో తెచ్చెనని మనము నిరూపించవచ్చును. [లూకా 22:51]

**VIII. నీతిబోధ : మనము ఇతరులచేత హింసింపబడునప్పుడు లేక అబద్ధముగా నేరారోపణ చేయ బడునప్పుడు, దానికి బదులుగా మనము వారికి కీడు చేయకూడదు. గాని యేసు చేసిన విధముగా వారికి మనము మేలుచేసి ఆయనయొక్క ప్రేమను బయలుపరచవలెను.**

- - - - -

Standard - 6 పాఠము - 13

# పేతురు యేసుని ఎరుగనని చెప్పుట

[మత్తయి 26:30-35; 69-75; లూకా 22:31-33; 60-62]

**I. కంఠత వాక్యము:**

**యోహాను, 15:5 :-** ద్రాక్షావల్లిని నేను, తీగలు మీరు,ఎవ్డు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచి యుందునో వాడు బహుగా ఫలించును. నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు.

**పిలిప్పీయులకు 4:13**:- నన్ను బలపాచువానియందే నేను సమస్తము చేయగలను.

**II. జతపరచుము**:

1. యేసు - గలిలయుడు [మత్తయి 26:69]
2. యేసు - నజరేయుడు [మత్తయి 26:71]
3. పేతురు - యేసును ఎరుగననిన శిష్యుడె [మత్తయి 26:72]

**III. ఖాళీలను పూర్తిచేయుము**:

1. యేసు, ఆయన శిష్యులు ________________ పాడి ఒలీవ కొణ్ణకు వెళ్లిరి.

[కీర్తనలు]

2. యేసు, నేను లేచిన తరువాత మీ కంటె ముందుగా ________________ వెళ్లననెను. [గలిలయ]
3. యేసు పేతురుతో నీవు నన్ను ఎరుగనని _______________ చెప్పెదవనెను.

[ముమ్మారు]

4. యేసు పేతురుతో నీ _____________ తప్పిపోకుండునట్లు నేను నీ కొరకు వేడుకొంటిని.
5. యేసు తనతో చెప్పినమాట జ్ఞాపకము చేసికొని _______________ సంతాపపడి యేడ్చెను. [పేతురు]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము**:

1. యేసు ఆయన శిష్యులు కీర్తన పాడిన తరువాత ఏ కొండకు వెళ్ళిరి ?

   ఒలీవ కొండకు [మట్టయి 26:30]

2. నీ విషయమై అందరు అభ్యంతరపడినను నేను ఎప్పుడును అభ్యంతరపడనని యేసుతో చెప్పినదెవరు ?

   పేతురు [మత్తయి 26:33]

3. మొదట పేతురు ఎవరితో యేసును ఎరుగనని చెప్పెను ?

   ఒక చిన్నదానితో [మత్త 26:69]

4. యేసును ఎరుగనని చెప్పి శపించుకొనుటకును ఒట్టుపెట్టుకొటకును మొదలు పెట్టిన శిష్యుడు ఎవరు ?

    పేతురు [మత్తయి 26:74]

5. చెరలోనికిని మరణమునకును వెళ్లుటకు సిద్ధముగా యున్నాను అని యేసుతో చెప్పినదెవరు?

    పేతురు [లూకా 22:33]

## V. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి</u> ?

1, [a] "మీరందరు నా విషయమై అభ్యంతరపడెదరు"

[b] "గొర్రెల కాపరిని కొట్టెదరు,మందలోని గొర్రెలు చెదరిపోవును" [మత్తయి 26:31]

**ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

2. "నీ విషయమై అందరు అభ్యంతరపడినను నేను ఎప్పుడును అభ్యంతరపడను" [మత్తయి 26:33]

**ఎవరు** - పేతురు **ఎవరితో** - యేసుతో

3. "ఈ రాత్రి కోడి కూయక మునుపే నీవు నన్ను ఎరుగనని ముమ్మారు చెప్పెదవు" [మత్తయి 26:34]**ఎవరు** :- యేసు **ఎవరితో** - పేతురుతో

4. "నీవు చెప్పు సంగతి నాకు తెలియదు" [మత్తయి 26:70] "ఈ మనుష్యుని నేనెరుగను" [మత్తయి 26:72]

**ఎవరు** - పేతురు **ఎవరితో** - ఒక చిన్నదానితో

5. [a] "నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను నీ కొరకు వేడుకొంటిని:

[b] "నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుము" [లూకా 22:32]

**ఎవరు** - యేసు **ఎవరితో** - సీమోనుతో

## VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>:

1. యేసు కీర్తన పాడిన తరువాత ఎచ్చటికి వెళ్లెను ? పునరుత్థానుడైన తరువాత ఎచ్చటికి వెళ్లెదనని యేసు తన శిష్యులతో చెప్పెను ?

    యేసు కీర్తన పాడిన తరువాత ఒలీవ కొండకు వెళ్లెను. యేసు పునరుత్థానుడైన తరువాత గలిలయకు వెళ్లెదనని తన శిష్యులతో చెప్పెను. [మత్తయి 26:30,32]

2. యేసు ఒలీవ కొండలో తనకు సంభవింపబోవు దానిని గురించి తన శిష్యులతో ఏమి చెప్పెను ?

యేసు తన శిష్యులతో - ఈ రాత్రి మీరందరు నా విషయమై అభ్యంతరపడెదరు ఏలయనగా - గొర్రెల కాపరిని కొట్టుదును, మందలోని గొర్రెలు చెదరిపోవును అని వ్రాయబడి యున్నదిగదా. నేను లేచిన తరువాత మీకంటే ముందుగా గలిలయకు వెళ్లెదను అని చెప్పెను [మత్తయి 26:31,32]

3. పేతురును శిష్యులను "గోదుమలవలె జల్లించుటకు" కోరుకొనినదిఎవరు ? పేతురుయొక్క నమ్మిక తప్పిపోకుండునట్లు.అతని కొరకు వేడుకొనినదెవరు ?

సాతాను కోరుకొనెను. యేసు పేతురుయొక్క నమ్మిక తప్పిపోకుండునట్లు వేడుకొనెను.[లూకా 22:31,32]

4. ఈ రాత్రి కోడి కూయక మునుపే నీవు నన్ను ముమ్మారు ఎరుగనని చెప్పెదవని యేసు ఎవరితో చెప్పెను? అందుకు అతడు చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

యేసు పేతురుతో ఛేప్పెను. అందుకతడు నేను నీతో కూడ చావవలసి వచ్చినను, నిన్ను ఎరుగనని చెప్పననెను. [మత్తయి 26:34,35].

5. మొట్టమొదటిగా పేతురు యేసును ఎచ్చట ఎవరితో ఎప్పుడు ఎరుగననెను ?

పేతురు వెలుపటి ముంగిట కూర్చుండియుండగా ఒక చిన్నది అతనియొద్దకు వచ్చి "నీవును గలిలయుడగు యేసుతోకూడ ఉంటివిగదా అని చెప్పినప్పుడు, యేసును ఎరుగననెను. [మత్తయి 26:69]

6. రెండవ మారు పేతురు యేసును ఎచ్చట ఎప్పుడు ఎరుగననెను ?

పేతురు నడవలోనికి వెళ్లిన తరువాత మరియొక చిన్నది అతనిని చూచి - వీడును నజరేయుడగు యేసుతో కూడ ఉండెనని అక్కడ వారితో చెప్పగా, యేసును ఎరుగనని చెప్పెను. [మత్తయి 26:71,72]

7. ముమ్మారు యేసును ఎరుగనని చెప్పినదెవరు ? అతడు మూడవ మారు ఎరుగనని చెప్పినప్పుడు ఏమి సంభవించెను ?

పేతురు ముమ్మారు యెసును ఎరుగననెను. మూడవమారు ఎరుగనని చెప్పినప్పుడు కోడి కూసెను. [మత్తయి 26:74]

8. కోడి కూయక మునుపు నీవు ముమ్మారు ఎరుగనందువని ప్రభువు తనతో చెప్పినమాట పేతురు ఎప్పుడు జ్ఞాపకము చెసుకొనెను ? జ్ఞాపక చేసికొని ఏమి చేసెను ?

పేతురు ముమ్మారు యేసును ఎరుగనని చెప్పినప్పుడు కోడి కూసెను. అప్పుడు ప్రభువు తిరిగి పేతురు వైపు చూచెను. వెంటనే ప్రభువు తనతో చెప్పిన మాటను జ్ఞాపకము చేసికొని వెలుపలికిపోయి సంతాపపడి యేడ్చెను. [లూకా 22:61,62]

9. మనము మన తీర్మానమును నెరవేర్చుటకు అవసరమైననది ఏది ? దానిని మనము ఏవిధముగా పొందగలము ?

మనము మన తీర్మానములను నెఅవేర్చుటకు దేవుని కృప మనకవసరమై యున్నది . మనలను మనము తగ్గించుకొనుటవలనను, దేవుని సన్నిధిలో. కనిపెట్టుట వలనను ఆ కృపను పొందుదుము. [నీతిబోధ]

**VII.** **క్లుప్తముగా జవాబులు వ్రాయుము**:

1. యేసు పేతురును హెచ్చరించి చెప్పిన మాటలు ఏవి ?

యేసు పేతురుతో "సాతాను మిమ్మును పట్టి గోదుమలవలె జల్లించుటకు కోరుకొనెనును గాని నీ నమ్మక పోకుండునట్లు నేను నీ కొరకు వేడుకొంటిని". నీ మనసు తరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమనెను [లూకా 22:31,32].

2. పేతురు అన్ని సందర్భములయందు యేసు వెంబదింతునను తీర్మానమును బయల్పరచునట్టి మాటలు ఏవి ? [లేక] పేతురుఉఒక్క స్థిరమైన ఒప్పుకోలు ఏమి ? [లేక] యేసు పేతురును హెచ్చరించిన సందర్భములందు అతడు చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

[i]. పేతురు - ప్రభువా నీతోకూడ చెరాలోనికిని మరణమునకు వెళ్లుటకు సిద్ధముగా ఉన్నాననెను. [లూకా 22:33}

[ii] నీ విషయమై అందరు అభ్యంతరపడినను నేను ఎప్పుడును అభ్యంతరపడను. [మత్తయి 26:33]

[iii] పేతురు మరొక సందర్భమందు "నేను నీతో కూడ చావవలసి వచ్చినను, నిన్ను ఎరుగనని చెప్పెను". [మత్తయి 2635].

యేసు పేతురు హెచ్చరించిన సందర్భములయందు అతడు ఈ విధముగా ప్రత్యుత్తర మిచ్చెను.

**VIII.** **నీతిబోధ: మన స్వంత బలము ఆధారము చేసుకొని మన తీర్మానములను నెరవేర్చలేము. దేవుని కృప మనకవసరమై యున్నది. మనలను మనము తగ్గించుకొనుట వలనను దేవుని సన్నిధిలో కనిపెట్టుట వలనను ఆ కృపను పొందగలము.**

- - - -

Standard - 6 పాఠము - 14

# యేసు విమర్శింపబడుట.

[మత్తయి 26:57-68; 27:1,2, 11-31]

**I. <u>కంఠత వాక్యము</u>:**

**<u>I పేతురు 2:20,21</u>**:- తప్పిదముకై దెబ్బలు తినినప్పుడు మీరు సహించిన యెడల మీకేమి ఘనము ? మేలు చేసి భాదపడునప్పుడు మీరు సహించినయెడల అది దేవునికి హితమగును, ఇందుకు మీరు పిలువబడితిరి. క్రీస్తుకూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగు జాడలజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరియుంచిపోయెను.

**II. <u>జతపరచుము</u>:**

1. యేసు - దేవుని కుమాఢుడైన క్రీస్తు [మత్తయి 26:63]
2. యేసు - యూదుల రాజు [మత్తయి 27:11]
3. యేసు - నీతిమంతుడు [మత్తయి 27:19]
4. కయప - ప్రధాన యాజకుడు [మత్తయి 26:57]
5. మనుష్యకుమారుడు - సర్వ శక్తుని కుడి పార్శ్వమున కూర్చుండువాడు [మత్త 26:64]
6. పొంతిపిలాతు - అధిపతి [మత్తయి 27:2]

**III. <u>ఖాళీలను పూర్తి చేయుము</u>:**

1. యేసును పట్టుకొనినవారు మొట్టమొదటిగా ప్రధాన యాజకుడైన __________ యొద్దకు ఆయనను తీసుకొనిపోయిరి. [కయప]
2. ప్రధాన యాజకులును, మహాసభవారందరును, యేసును చంపవలెనని ఆయనకు విరోధముగా___________________ వెదకు చుండిరి. [అబద్ధ సాక్ష్యము]
3. ___________________సర్వశక్తుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, ___________ మేఘూరూడుడై వచ్చుటయు మీరు చూతురు. [మనుష్యకుమారుడు, ఆకాశ]

4. యేసును బంధించి, తీసుకొనిపోయి అధిపతియైన ____________________ నకు అప్పగించిరి. [పొంతి పిలాతు]

5. యేసు ఒక మాటయైన అతనికి ఉత్తరముయ్యలేదు, గనుక ________________ మిక్కిలి ఆశ్చర్యపడెను. [అధిపతి]

6. యేసును సిలువ వేయుటకు నసు లేనివాడై _________________పొంతి పిలాతు నీళ్లు తీసుకొని తన చేతులు కడుగుకొనెను. [అధిపతియైన]

**IV. ఒక్కమాటతో జవాబు వ్రాయుము:**

1 తుదకు యేసుకు విరోధముగా వచ్చిన అబద్ధపు సాక్షులు ఎంతమంది ?

ఇద్దరు [మత్తయి 26:60]

2. యేసు దేవ దూషణ చేసెనని చెప్పి తన వస్త్రములను చింపుకొనినదెవరు ?

ప్రధానయాజకుడు [మత్తయి 26:60]

3. "యూదా రాజవు నీవేనా" అని యేసు యొద్ద అడిగినదెవరు ?

అధిపతి [మత్తయి 27:11]

4. యేసును బట్టి కలలో మిక్కిలి బాధపడినదెవరు ?

పిలాతు భార్య [మత్తయి 27:19]

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "నీవు ఉత్తరమేమియు చెప్పవా ? వీరు నీమీద పలుకుచున్న సాక్ష్యమేమి ?" [మత్తయి 26:62] **ఎవరు** - ప్రధానయాజకుడు **ఎవరితో** - యేసుతో

2. "నీవు దేవుని కుమారుడైన క్రీస్తువైతే" [మత్తయి 26:63]

**ఎవరు** - ప్రధానయాజకుడు **ఎవరితో** - యేసుతో

3. "నీ వన్నట్టే" [మత్తయి 26:63]

**ఎవరు** - యేసు **ఎవరితో** - ప్రధానియాజకునితో

4. "యూదుల రాజవు నీవేనా ?" [మత్తయి 27:11]

**ఎవరు** - అధిపతియైన పొంతిపిలాతు **ఎవరితో** - యేసుతో

5, "నీమీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీకు వునబడలేదా ?" [మత్తయి 27:13]

**ఎవరు** - పొంతి పిలాతు **ఎవరితో** - యేసుతో

6. "నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు". ఈ ప్రొద్దు ఆయననుగూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితిని" [మత్తయి 27:19]

**ఎవరు** - పిలాతుభార్య **ఎవరితో** - వర్తమానము ద్వారా పిలాతుతో

7. "ఎందుకు ? ఇతడు ఏ దుష్కార్యము చేసెను" [మత్తయి 27:23]

**ఎవరు** - అధిపతియైన పొంతి పిలాతు **ఎవరితో** - ప్రజలతో

8. "ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడి" [మత్తయి 27:24]

**ఎవరు** - పిలాతు **ఎవరితో** - ప్రజలతో

**VI.** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. యేసును పట్టుకొనినవారు మొట్టమొదటిగా ఆయనను ఎవరియొద్దకు తీసుకొని వెళ్లిరి ?

యేసును పట్టుకొనినవారు ప్రధానయాజకుడైన కయప యొద్దకు తీసుకొని వెళ్లిరి. [మత్తయి 26:57]

2. యేసుకు విరోధముగా అబద్ధ సాక్ష్యములను వెదకు చుండినవారు ఎవరు ? ఎందుకు వెదకిరి ? ఆయనకు విరోధముగా వచ్చిన అబద్ద సాక్షులు చెప్పినదేమి ?

[i] ప్రధాన యాజకులును, మహా సభవారందరును యేసుని చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధ సాక్షము వెదకు చుండిరి. [మత్తయి 26:59]

[ii] యేసుకు విరోధముగా వచ్చిన సాక్షులు 'దేవాలయమును పడగొట్టి, మూడు దినములలో దానిని కట్టగలనని" చెప్పెననిరి, [మత్తయి 26:61]

3. యేసు తనకు విరోధముగా అబద్ద సాక్షులు చెప్పినది వినినప్పుడు ఏమి చేసెను ? నీవు దేవుని కుమారుడైఅన క్రీస్తువేనా అని ప్రధాన యాజకుడు అడిగినప్పుడు ఏమి చేసెను ?

[i] యేసు ఊరకుండెను.

i] యేసు నీవన్నట్టే. ఇది మొదలుకొని మనుష్యకుమారుడు సర్వశక్తుని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, ఆకాశ మేఘరూడుడై వచ్చుటయు మీరు చూతురని చెప్పెను [మట్టయి 26:63,64]

4. యేసు దేవదూషణ చేసెనని చెప్పినది ఎవరు ? యేసు మరణమునకు పాత్రుడని చెప్పినది ఎవరు ?

ప్రధానయాజకుడు తన వస్త్రములను చింపుకొని, యేసు దేవదూషణ చేసెనని చెప్పెను.ధర్మశాస్త్రోపదేశకులు, పెద్దలు, మహా సభవారందరు యేసు మరణమునకు పాత్రుడని చెప్పిరి. [మత్తయి 26:65,66]

5. యేసును ఏవిధముగా హింసించిరి ?

వారు ఆయన ముఖముమీద ఉమ్మివేసి, ఆయనను గుద్దిరి. కొందరు ఆయనను అరచేతులతో కొట్టి, నిన్ను కొట్టినవాడెవడో ప్రవచింపుమనిరి. ఈ విధముగా యేసును హింసించిరి. [మత్తయి 26:67,68]

6. యేసును చంపవలెనని ఆలోచన చేసినదెవరు. ? వారు యేసును ఎవరియొద్ద అప్పగించిరి ?

ప్రధానయాజకులును, ప్రజల పెద్దలందరును యేసుని చంపవళెనని ఆయనకు విరోధముగా ఆలోచనచేసిరి.వారు యేసును బంధించి, తీసుకొనిపోయి అధిపతియైన పొంతి పిలాతునకు అప్పగించిరి. [మత్తయి 27:1,2]

7. "యూదుల రాజవు నీవేనా" అని యేసును అడిగినదెవరు ? దానికి యేసు చెప్పిన జవాబు ఏమి ?

అధిపతియైన పొంతి పిలాతు. అందుకు యేసు "నీవన్నట్టే" అనెను [మత్తయి 27:11]

8. పండుగలలో అధిపతికి వాడుకగాయున్న కార్యమేమి ?

జనులు కోరుకొనిన ఒక ఖైదీని పండుగలో విడుదల చేయుట అధిపతికి వాడుకగాయుండెను. [మత్తయి 27:15]

9. అసూయచేత యేసును అప్పగించిరని పిలాతు ఎరిగి, జనులయొద్ద అడిగినదేమి ?

పిలాతు జనులను చూచి - నేనెవనిని విడుదలచేయవలెనని మీరు కోరుచున్నారు ? బరబ్బానా లేక క్రీస్తు అనబడిన యేసునా అని అడిగెను. [మత్తయి 27:17,18]

10. యేసును తీర్పుతీర్చుటకు న్యాయపీఠముమీద కూర్చుందినదెవరు ? అతని భార్య అతనికి ఏమని వర్తమానము పంపెను ?

యేసును తీర్పుతీర్చుటకు అధిపతియైన పొంతిపిలాతు న్యాయపీఠముమీద కూర్చుండెను.అప్పుడు అతని భార్య "నీవు ఆ నీతిమంతుని జోలికిపోవద్దు." ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితినని అతని యొద్దకు వర్తమానము పంపెను. [మత్తయి 27:19].

11. జనులు ఎవరిని విడుదల చేయవలెనని పిలాతుయొద్ద అడిగిరి ? ఎవరిని సిలువ వేయవలెనని మరి ఎక్కువగా కేకలు వేసిరి ?

జనులు బరబ్బాను వుడుదల చేయవలెనని కోరిరి.

యేసును సిలువ వేయమని మరి ఎక్కువగా కేకలు వేసిరి. [మత్తయి 27:21-23]

12. యేసును సిలువ వేయుటకు మనసులేనివాడై పిలాతు ఏమి చేసెను ?

పిలాతు తన వలన ప్రయోజనమేమియు లేదని గ్రహించి, నీళ్లు తీసుకొని జనసమూహము ఎదుట చేతులు కడుగుకొని - ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడని చెప్పెను. [మత్తయి 27:24]

13. జనులు కోరినట్లు పిల్తు ఏమి చేసెను ?

జనులు కోరినట్లు బరబ్బాను విడుదలచేసి, యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయ నప్పగించెను. [మత్తయి 27:26]

14. యేసును సిలువ వేయవళెనని మరి ఎక్కువగా కేకలు వేసినది ఎవరు ? యేసును సిలువ వేయుటకు అప్పగించిన దెవరు ? యేసును సిలువలో కొట్టుటకు తీసుకొపెళ్లినడెవరు ?

[i] జనులు యేసును సిలువ వేయలనని మరి ఎక్కువగా కేకలు వేసిరి.

[ii] అధిపతియైన పొంతి పిలాతు యేసును సిలువ వేయుటకు అప్పగించెని

[iii] సైనికులు యేసును సిలువ వేయుటకు తీసుకొని వెళ్లిరి. [మత్తయి 27:21-23, 26,27,31]

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. యేసును విచారించిన ప్రధానయాజకుడు ఎప్పుడు తన వస్త్రములను చింపుకొనెను ?

ప్రధాన యాజకుడు యేసును చూచి - నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట మాతో చెప్పుమని జీవముగల దేవుని తోడని నీకు ఆనబెట్టుచున్నాననెను. అందుకు యేసు - నీవన్నట్టే. ఇది మొదలుకొని మనుష్యకుమారుడు సర్వశక్తిని కుడిపార్శ్వమున కూర్చుండుటయు, ఆకాశ మేఘరూడుడై వచ్చుటయు మీరు చూతురని చెప్పెను. అప్పుడు ప్రధానయాజకుడు తన వస్త్రములను చింపుకొనెను. [మట్టయి 27:63,64].

2. యేసును న్యాయము విచారించుచున్నప్పుడు ఆయనను చూచి మిక్కిలి ఆశ్చర్యపడనది ఎవరు ? ఎందుకు ?

అధిపతియైన పొంతిపిలాతు మిక్కిలి ఆశ్చర్యపడెను. ఎందుకనగా ప్రధాన యాజకులును, పెద్దలును యేసు మీద నేరము మోపినప్పుడు ఆయన ప్రత్యుత్తరమేమియు ఇయ్యలేదు. కాబట్టి పిలాతు, నీమీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా అని ఆయనను అడిగెను, అయితే ఆయన ఒక మాటయైనను ఉత్తరముయ్యలేదు. [మత్తయి 27:12-14]

**VIII. <u>వివరించి వ్రాయుము</u>:**

1. సైనికులు యేసును ఏవిధముగా అపహసించి హింసించిరి ?

అధిపతియొక్క సైనికులు యేసును అధికారమందిరములోనికి తీసుకొనిపోయి, ఆయన యొద్ద సైనికులందరిని సమకూర్చిరి.వారు ఆయన వస్త్రములను తీసివేసి, ఆయనకు ఎర్రని అంగీని తొడిగించి, ముండ్ల కిరీటమును అల్లి ఆయన తలకు పెట్టి, ఒక రెల్లు ఆయన కుడు చేతిలోనుంచి, ఆయ్న యెదుట మోకాళ్లూని,
యూదుల రాజా నీకు శుభమని ఆయనను అపహసించి, ఆయనమీద ఉమ్మివేసి, ఆరెల్లును తీసుకొని దానితో ఆయన తలమీద కొట్టిరి.ఆయనను అపహసించిన తరువాత ఆయన మీదనున్న ఆ అంగీని తీసివేసి ఆయన వస్త్రములు ఆయనకు తొడిగించి సిలువ వేయుటకు ఆయనను తీసుకొనిపోయిరి. [మత్తయి 27:27-31]

**IX. <u>నీతిబోధ</u>: యేసు హింసకును, నిందకును తన్ను అప్పగించుకొని వాటిని ఓపికతో సహించెను. మనము ఆయన అడుగుజాడలను వెంబడించవలెను.**

\- - - - - -

Standard - 6 పాఠము - 15

# యేసుయొక్క మరణము మరియు పునరుత్థానము

[మత్తయి 27:32-44, 50-54, 60-66; 28:1-6; లూకా 23:27-46; యోహాను 19:26-30; 38-42; కీర్త 22:18]

**I. <u>కంఠత వాక్యము</u>:**

**<u>యోహాను 3:16,17</u>:-** దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.

**II.** **<u>జతపరచుము</u>**:

| | | | |
|---|---|---|---|
| 1. | యేసు | - ఇశ్రాయేలు రాజు | [మత్తయి 27:42] |
| 2. | యేసు | - దేవుడేర్పరచుకొనిన క్రీస్తు | [మత్తయి 23:35] |
| 3. | సీమోను | - కురేనీయుడు | [మత్తయి27:32] |
| 4. | యోసేపు | - అరిమతయియ | [యోహాను 19:38] |
| 5. | యోసేపు | - రహస్యముగా యేసు శిష్యుడు | [యోహాను 19:38] |
| 6. | కురేని | - ఊరు | [మత్తయి27:32] |
| 7 | .అరిమతయియ | - ఊరు | [యోహాను 19:38] |
| 8. | గొల్గొతా | - కపాల స్థలము | [మత్తయి 27:33] |

**III.** **<u>ఖాళీలను పూర్తి చేయుము</u>**:

1. యేసును సిలువలో కొట్టబడుటకు తీసుకొని వెళ్లునప్పుడు_____________________________ ఆయన సిలువను మోయుటకు బలవంతము చేసిరి. [కురేనీయుడైన సీమోనును]
2. యేసును ______________ అను స్థలమున సిలువపై కొట్టిరి. [గొల్గొతా]
3. యేసును సిలువవేసిన పిమ్మట చీట్లు వేసి ఆయన వస్త్రములు ________________ పంచుకొనిరి. [సైనికులు]
4. యేసు బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచినప్పుడు దేవాలయపు _______పైనుండి క్రిందివరకు రెండుగా చినిగెను. [తెర]
5. యేసు ______________ రాజని పైవిలాసముకూడ ఆయనకుపైగా వ్రాయబడెను. [యూదుల]
6. శతాధిపతియు అతనితోకూడ కావలియున్నవారు యేసు నిజముగా ___________________________ చెప్పుకొనిరి. [దేవుని కుమారుడని]
7. ___________ యేసు దేహమును తీసుకొనిపోవుటకు పిలాతునొద్ద సెలవడిగెను. [యోసేపు}

8. దూత స్వరూపము _____________ వలె నుండెను. అతని వస్త్రము _____________________ తెల్లగా ఉండెను. [మెరుపు, హిమమంత]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము**:

1. సైనికులు యేసుకు త్రాగుటకు ఏమి ఇచ్చిరి ?

   చేదు కలిపిన ద్రాక్షారసము [మత్తయి 27:34]

2. యేసును వస్త్రములను పంచుకొనుటను గూర్చి పాత నిబంధనలో ఏ పుస్తకమందు వ్రాయబడి యున్నది ?

   కీర్తనల గ్రంధము [కీర్తనలు 22:18]

3. నీవు దేవుని కుమారుడవైతే సిలువమీదనుండి దిగుమని యేసును దూషించెనదెవరు ?

   మార్గమున వెళ్లుచుండినవారు [మత్తయి 27:39]

4. యేసు దేహమును పాతిపెట్టుటకు బోళముతో కలిపిన అగరు నూట ఏబది సేర్లు తెచ్చినది ఎవరు ?

   నికొదేము [మత్తయి 19:39]

5. యేసును ఉంచిన సమాది ద్వారముననున్న రాయిని పొర్లించి దానిమీద కూర్చుండినదెవరు ?

   దూత [మత్తయి 28:2]

V. **ఎవరు ? ఎవరితో చెపిరి ?**

1. "నిజముగా ఈయన దేవుని కుమారుడు" [మత్తయి 27:54]

   **ఎవరు** - శతాధిపతియు అతనితో కూడ కావలియున్నవారు.

   **ఎవరితో** - తమలో చెప్పుకొనిరి.

2. "నా నిమిత్తము మీ నిమిత్తమును మీ పిల్లల నిమిత్తమును ఏడ్వుడి" [లూకా 23:28]

   **ఎవరు** - యేసు **ఎవరితో** - గొప్ప జనసమూహమును, ఆయనను గూర్చి రొమ్ముకొట్టుకొనుచు ద:ఖించుచున్న చాలామంది స్త్రీలను చూచి

3. "నీవు క్రీస్తువుగదా ? నిన్ను నీవు రక్షించుకొనుము, మమ్మును కూడ రక్షించుము" [లూకా 23:39]

   **ఎవరు** - యేసుతో సిలువలో వ్రేలాడవేయబడిన నేరస్థులలో ఒకడు

**ఎవరితో** - యేసుతో

4. "నీవు అదే శిక్షావిధిలో ఉన్నావు గనుక దేవునికి భయపడవా ? [లూకా 23:40]

**ఎవరు** - యేసుతోకూడ సిలువలో వ్రేలాడవేయబడిన నేరస్థులలో ఒకడు,

**ఎవరితో** - యేసుని దూషించిన నేరస్థునితో

5. "నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుము" [లూకా 23:42]

**ఎవరు** - యేసుతో సిలువలో వ్రేలాడ వేయబడిన నేరస్థులలో ఒకడు

**ఎవరితో** - యేసుతో

6. "నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువు" [లూకా 23:43]

**ఎవరు** - యేసు

**ఎవరితో** - మారుమనస్సు పొందిన సిలువలో కొట్టబడిన నేరస్థులలో ఒకడు.

7. :"మీరు భయపడకుడి, సిలువ వేయబడిన యేసును మీరు వెదకు చున్నారని నాకు తెలియును" "ఆయన ఇక్కడ లేడు" [మత్తయి 28:5,6]

**ఎవరు** - దూత **ఎవరితో** - స్త్రీలతో

..**VI.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>**:

1. యేసుయొక్క సిలువను మోయుటకు సైనికులు ఎవరిని బలవంతము చేసిరి ? యేసును ఎచ్చట సిలువలో కొట్టిరి ?

 సైనికులు యేసుని సిలువను మోయుటకు కురేనీయుడైన సీమోనును బలవంతము చేసిరి. కపాలస్థలమను అర్థమిచ్చు గొల్గొతా అను స్థలమందు యేసును సిలువ వేసిరి. [మత్తయి 27:32,33,35]

2. చేదు కలిపిన ద్రాక్షారసమును యేసుకు త్రాగనిచ్చినదెవరు ? దానిని ఆయన ఏమి చేసెను ?

 సైనికులు చేదు కలిపిన ద్రాక్షారసమును యేసుకు త్రాగనిచ్చిరి. ఆయన దానిని రుచి చూచి త్రాగనొల్లక పోయెను. [మత్తయి 27:34]

3. యేసు సిలువను మోయుచు వెళ్లుచున్నప్పుడు ఆయనను వెంబడించిన స్త్రీలు ఎవరికొరకు రొమ్ము కొట్టుకొనుచు దు:ఖించిరి ? యేసు వారిని ఎవరికొరకు ఏడ్వమని చెప్పెను?

 యేసు వెంబడి వెళ్లిన స్త్రీలు యేసుకొరకు రొమ్ము కొట్టుకొని దు:ఖించిరి. యేసు వారి వైపు తిరిగి - యేరుషలేము కుమార్తెలారా. నా నిమిత్తము ఏడ్వకుడి. మీ నిమిత్తమును మీ పిల్లల నిమిత్తమును ఏడ్వుడి అనెను. [లూకా 23:27,28]

4. యేసుతో కూడ సిలువలో కొట్టబడినదెవరు ?

యేసుయొక్క కుడి వైపున ఒకడును ఎడమవైపున ఒకడును ఇద్దరు బందిపోటు దొంగలు ఆయనతో కూడ సిలువ వేయబడిరి.[మత్తయి 27:38]

5. యేసును సిలువలో కొట్టిన తరువాత సైనికులు ఆయన వస్త్రములు ఏమి చేసిరి ? దానిని గూర్చి ప్రవచన మేమి ?

సైనికులు ఆయనను సిలువ వేసిన పిమ్మట చీట్లువేసి ఆయన వస్త్రములు పంచుకొనిరి. దీనిని గూర్చి **కీర్తనలు 22:18** లో నా వస్త్రములు వారు పంచుకొనుచున్నారు. నా అంగీకొరకు చీట్లువేయుచున్నారు అని చెప్పబడియున్నది. [మత్తయి 27:35]

6. యేసును సువలో వేయబడియున్నప్పుడు ఆ మార్గమున వెళ్లుచుండినవారు ఆయనను ఏవిధముగా దూషించిరి ?

యేసు సిలువలో వేయబడియున్నప్పుడు ఆ మార్గమున వెళ్లుచుండినవారు తలలూపుచు, దేవాలయమును పడగొట్టి మూడు దినములలో కట్టువాడా, నిన్ను నీవే రక్షించుకొనుము. నీవు దేవుని కుమార్డవైతే సిలువమీదనుండి దిగుమని చెప్పుచూ ఆయనను దూషించిరి. [మత్తయి 27:39,40]

7. సిలువలో వేయబడిన యేసును చూచి అధికారులు ఏవిధముగా అపహసించిరి ?

అధికారులు - వీడు ఇతరులను రక్షించెను. వీడు దేవుడేర్పరచుకొనిన క్రీస్తు అయిన యెడల తన్నుతాను రక్షించుకొనునని అపహసించిరి. [లూకా 23:35]

8. సిలువలో వేయబడిన యేసును సైనికులు ఏవిధముగా అపహసించిరి ?

నీవు యూదల రాజువైతే నిన్ను నీవు రక్షించుకొనుమని ఆయనను అపహసించిరి. [లూకా 23:37]

9. సిలువలో వ్రేలాడవేయబడిన నేరస్థులలో ఒకడు యేసును ఏ విధముగా దూషించెను ?

సిలువలో వ్రేలాడవేయబడిన నేరస్థులలో ఒకడు "నీవు క్రీస్తువు గదా? నిన్ను నీవు రక్షించుకొనుము. మమ్మును కూడ రక్షించుము" అని దూషించిరి. [లూకా 23:39]

10. సిలువలో మరణించిన యేసును చూచి "నిజముగా ఈయన దేవుని కుమారుడని" చెప్పుకొనినదెవరు ? ఎందుకు ఆవిధముగా చెప్పిరి ?

శతాధిపతియు అతనితో కూడ కావలియున్నవారును నిజముగా ఈయన దేవుని కుమారుడని చెప్పుకొనిరి. యేసు ప్రాణము విడిచినప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది

వరకు చినిగెను. భూమి వణకెను. బండలు బ్రద్దలాయెను. సమాదులు తెరువబడెను. నుద్రించిన అనేక పరిశుద్ధుల శరీరములు లేచెను. జరిగిన ఈ కార్యము లన్నిటిని చూచి మిక్కిలి భయపడి ఈ విధముగా చెప్పిరి. [మత్తయి 27:51-54]

11. యేసు దేహమును పాతిపెట్టినదెవరు ?

[i] యూదుల భయము వలన రహస్యముగా యేసు శిష్యుడైన అరిమతయియ, యోసేపును.

[ii] మొదటి రాత్రివేళ యేసు యొద్దకు వచ్చిన నికోదెమును యేసు దేహమును పాతిపెట్టిరి. [యోహాను 19:38-40]

12. యేసును ఎచ్చట పాతిపెట్టిరి ?

యేసును సిలువ వేసిన స్థలములో ఒక తోట యొండెను. ఆ తోటలో ఎవడును ఎప్పుడును ఉంచబడని క్రొత్త సమాధి యొకటి యుండెను. అందులో యేసును పెట్టిరి. [యోహాను 19:41,42]

13. యేసుయొక్క సమాధిని ఎవరు ఏవిధముగా భద్రపరచిరి ?

ప్రధానయాజకులు పరిసయ్యులు సమాధి ద్వారమునకు ఉంచిన పెద్ద రాతికి ముద్రవేసి సమాధిని భద్రము చేసిరి. [మత్తయి 27:62-66]

14. ప్రభువైన యేసు ఎప్పుడు లేచెను [పునరుత్థానుడాయెను] ?

ప్రభువైన యేసు మరణించి మూడవ దినమున [విశ్రాంతి దినము గడచిపోయిన తరువాత ఆదివారమున తెల్లవారుచుండగా సమాధినుండి లేచెను. [మత్తయి 28:1-6]

15. యేసుయొక్క సమాధిని కావలికాయుచున్న కావలివారు ఎందుకు భయపడి చచ్చినవారివలె యుండిరి ?

విశ్రాంతి దినము గడచిపోయిన ఆదివారమున తెల్లవారుచుండగా దూత పరలోకమునుండి దిగి వచ్చి రాయి పొర్లించి దామీద కూర్చుండెను. అప్పుడు మహా భూకంపము కలిగెను కావలివారు అతనుకి భయపడుట వలన వణకి చచ్చినవారి వలెనుండిరి. [మత్తయి 28:2-4]

**VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:**

1. యేసును సిలువలో కొట్టుటకు తీసుకొని పోవునప్పుడు, ఆయనను వెంబడించిన బహుజనసమూహమును స్త్రీలను చూచి ఏమి చెప్పెను ?

గొప్ప జనసమూహము ఆయనను గూర్చి రొమ్ముకొట్టుకొనుచు దు:ఖించుచున్న చాలామంది స్త్రీలును ఆయనను వెంబడించిరి. యేసు వారివైపు తిరిగి - యెరుషలేము కుమార్తెలారా నా నిమిత్తము ఏడ్వకుడి. మీ నిమిత్తమును మీ పిల్లల నిమిత్తమును ఏడ్వుడి. ఇదిగో గొడ్రాండ్రును, కనని గర్భములును, పాలియ్యని స్తనములును ధన్యులైనవని చెప్పు దినములు వచ్చుచున్నవి. అప్పుడు మామీద పడుడని పర్వతములతోను మమ్ము కప్పుడని

కొండలతోను జనులు చెప్పసాగుదురు.వారు పచ్చి మ్రానుకే ఈలాగు చేసిన యెడల ఎండిన దానికేమి చేయుదురో అని చెప్పెను. [లూకా 23:27-31]

2. యేసు సిలువలో కొట్టబడినప్పుడు, శాస్త్రులును, పెద్దలును, ప్రధానయాజకులును ఆయనను ఏవిధముగా అపహసించిరి ?

వీడు ఇతరులను రక్షించెను, తన్ను తానే రక్షించుకొనలేడు. ఇశ్రాయేలు రాజుగదా, ఇప్పుడు సిలువ మీదనుండి దిగినయెడల వాని నమ్ముదుము. వాడు దేవునియందు విశ్వాసముంచెను. నేనే దేవుని కుమారుడనని చెప్పెను గనుక ఆయనకిష్టుడైతే ఆయన ఇప్పుడు వానిని తప్పించునని చెప్పిరి. [మత్తయి 27:43,44]

3. యేసు బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచినప్పుడు జరిగిన సంభవములేవి ?

యేసు మరల బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను. అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను. బండలు బ్రద్దలాయెను. భూమి వణికెను.సమాదులు తెరవబడెను. నిద్రించిన అనేక పరిశుద్ధుల శరీరములు లేచెను. [మత్తయి 27:50-52]

4. విశ్రాంతి దినము గడచిపోయిన తరువాత ఆదివారమున తెల్లవారుచుండగా, యేసుయొక్క సమాధిని చూచుటకు వచ్చినవారు ఎవరు?

[i] మగ్దలేనే మరియయు వేరొక మరియయు యేసును ఉంచిన సమాధిని చూడవచ్చిరి.

[ii] అప్పుడు మహా భూకంపము కలిగెను. ప్రభువు దూత పరలోకమునుండి దిగివచ్చి రాయి పొర్లించి దానిమీద కూర్చుండెను

[iii] దూత స్త్రీలను చూచి - మీరు భయపడకుడి. సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును. ఆయన ఇక్కడ లేడు. తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడు. ప్రభువు పండు కొనిన స్థలము చూడుడి [మత్త 28:1-6]

**VIII.** **వివరించి వ్రాయుము**:

1. యేసు సిలువలో పలికిన యేడు మాటలు వ్రాయుము ?

   1. తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము. [లూకా 23:34]
   2. నేడు నూవు నాతోకూడ పరదైసులో ఉందువు [లూకా 23:43]
   3. అమ్మా ఇదిగో నీ కుమారుడు. ఇదిగో నీ తల్లి. [యోహాను 19:26,27]
   4. ఏలీ, ఏలీ, లామా సబక్తానీ [నా దేవా, నాదేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి]. [మత్తయి 27:46]
   5. నేను దప్పిగొనుచున్నాను. [యోహాను19:28]
   6. సమాప్తమైనది. [యోహాను 19:30]
   7. తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను. [లూకా 23:46]

**IX.** **నీతిబోధ**:- **యేసు మన పాపముల కొరకు సిలువవేయబడెను. యేసు మన కొరకు మరణించిరని మనము నమ్మిన యెడల, మనము రక్షించబడి నిత్యజీవము గలవారమగుదుము.**

- - - - -

Standard - 6 పాఠము - 16

## యేసు పునరుత్థానుడైన తరువాత - ఆరోహణమగుటకు ముందు ఆయనను దర్శించినవారు

[మత్తయి 28:5-10, 16-26; మార్కు 16:9-14; లూకా 24:13-51; యోహాను 20:11-29; 21:2-14; అపో 1:3-12; I కొరిందీ 15:5-7]

**I.** **కంఠత వాక్యము**: **హెబ్రీయులకు 12:14 :-** అందరితో సమాదానమును పరిశ్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధతలేకుండ ఎవడును ప్రభువును చూడడు.

**I యోహాను 3:2 :-** ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లమైయున్నాము. మనమిక ఏమౌదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము,

**II.** **జతపరచుము** :

| | | | |
|---|---|---|---|
| 1. | యేసు | - శక్తిగల ప్రవక్త | [లూకా 24:19] |
| 2. | యేసు | - ఇశ్రాయేలీయులను విమోచించువాడు | [లూకా 24:21] |
| 3. | ఎమ్మాయు | - గ్రామము | [లూకా 24:13] |
| 4. | రబ్బూనీ | - బోధకుడు | [యోహాను 20:16] |
| 5. | దిదుమ | - తోమా | [యొహాను 21:2] |
| 6. | నతనయేలు | - కానా అనుఊరివాడు | [యొహాను 21:2] |
| 7. | యాకోబు | - జబదయి కుమారుడు | [మార్కు 3:17] |
| 8. | యోహాను | - జబదయి కుమారుడు | [మార్కు 3:17] |
| 9. | యోహాను | - యేసును ప్రేమించిమ శిష్యుడు | [యోహాను 21:7] |

**III.** **ఖాళీలను పూర్తిచేయుము**:

1. _______________________ తెల్లవారినప్పుడు యేసు లేచెను. [ఆదివారము]

2.. యేసు మగ్దలేనే మరియలోయున్న _____________ దయ్యములను వెళ్లగొట్టెను. [ఏడు]

3. ______________________యేసు నిలిచియుండుట చూచెనుగాని ఆయన యేసు అని గుర్తు పట్టలేదు.[మగ్దలేనే మరియ]

4. లేఖనములు గ్రహించినట్లుగా ________________ వారి మనసు తెరచెను. [యేసు]

5. యేసు _________________ వరకు తన శిష్యులను తీసుకొనిపోయి చేతులెత్తి వారిని ఆశీర్వదించెను. [బేతనీయ]

6. పదనొకండుమంది శిష్యులు యేసు తమకు నిర్ణయించిన __________________ లోని కొండకు వెళ్లిరి. [గలిలయ]

7. ప్రభువైన యేసు శ్రమ పడిన తరువాత _______________ దినముల వరకు వారి కగపడెను. [నలువది]

8. పభువైన యేసు అనేక రుజువులను అపోస్తులకు చూపి తన్నుతాను _______________కనుపరచుకొనెను [సజీవునిగా]

9. _________దేవును యెదుటను ప్రజలందరి యెదుటను క్రియలోను వాక్యములోను శక్తిగల ప్రవక్తయై యుండెను. [యేసు]

10. శిష్యులు చూచుచుండగా ఒక _______________ ఆయనను కొనిపోయెను.

[మేఘము]

11. యేసు మాటలాడినప్పుడు ఎమ్మా ఊరికి వెళ్లుచున్న శిష్యుల హృదయము
________________ . [మండెను]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**

1. ఆదివారము తెల్లవారినప్పుడు యేసు లేచి మొదట ఎవరికి కనబడెను ?
   మగ్దలేనే మరియకు [మార్కు 16:9]

2. యేసును తోటమాలి అని అనుకొనినదెవరు ?
   మగ్దలేనే మరియ [యోహాను 20:15]

3. భయముతోను మహానందముతోను యేసుయొక్క సమాధినుండి వెళ్లినది ఎవరు ?
   స్త్రీలు [మత్తయి 28:5,8]

4. యెరుషలేమునకు ఆమడ దూరమున్న ఎమ్మాయి అను గ్రామమునకు ఎంతమంది శిష్యుల వెళ్లిరి ?
   ఇద్దరు [లూకా 24:13]

5. పునరుత్థానుడైన యేసును చూచిన తరువాత "నేను చేపలు పట్టబోదును" అని చెప్పి వెళ్లినదెవరు ?
   సీమోను పేతురు [యోహాను 21:3]

6. సీమోను పేతురు చేపలు పట్టబోదునని చెప్పినప్పుడు ఇతర శిష్యులు అతనితో ఏమి చెప్పిరి

?

   మేము నీతోకూడ వచ్చెదము. [యోహాను 21:3]

7. తండ్రియొక్క వాగ్దానము నెరవేరునట్లు ఎచ్చట కనిపెట్టవలెనని యేసు అపోస్తులులకు ఆజ్ఞ ఇచ్చెను ?
   యెరుషలేములో [అపొ 1:5]

8. యేసు ఏ కొండ మీదనుండి ఆరోహణమాయెను ?
   ఒలీవ కొండ [అపొ 1:9-12; మత్తయి 28:16]

V. **ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. [a] నా ప్రభువును ఎవరో ఎత్తుకొనిపోయిరి"

[b] "ఆయనను ఎక్కడ ఉంచిరో నాకు తెలియలేదు" [యోహాను 20:13]

**ఎవరు** - మగ్దలేనే మరియ **ఎవరితో** - దూతలతో

2. "అమ్మా ఎందుకు ఏడ్చుచున్నావు ? ఎవరిని వెదకుచున్నావు ?" [యోహాను 20:15]

**ఎవరు** - యేసు **ఎవరితో** - మగ్దలేనే మరియతో

3. "నేను ఆయనను ఎత్తికొని పోవుదును" [యోహాను 20:15]

**ఎవరు** - మగ్దలేనే మరియ **ఎవరితో** - యేసుతో

4. "ఈ దినములలో యెరుషలేములో జరిగిన సంగతులు నీ వొకడవే యెరుగుదువా ?" [లూకా 24:18] **ఎవరు** - క్లెయొపా **ఎవరితో** - యేసుతో

5. "సాయంకాలము కావచ్చినది ప్రొద్దు గ్రుంకినది, మాతో కూడ ఉండుము." [లూకా 24:29]

**ఎవరు** - ఎమ్మాయు ఊరికి వెళ్లుచున్న ఇద్దరు శిష్యులు **ఎవరితో** - యేసుతో

6. [a] "మీరెందుకు కలవరపడుచున్నారు" [లూకా 24:38]

**ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

7. "ఇక్కడ మీయొద్ద ఏమైన ఆహారము కలదా ?" [లూకా 24:38]

**ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:

1. యేసును ఉంచిన సమాధిలో మరియ వంగి చూచినప్పుడు, అందులో చూచిన దృశ్యమేమి ?

తెల్లని వస్త్రములు ధరించిన ఇద్దరు దూతలు యేసు దేహము ఉంచబడిన స్థలములో తల వైపున ఒకడును కాళ్లవైపున ఒకడును కూర్చొనియుండుట చూచెను. [యోహాను 20:12]

2. పునరుత్థానుడైన యేసును దర్శించిన వెంటనే మగ్దలేనే మరియ ఏమి చేసెను ?

మగ్దలేనే మరియ వచ్చి, నేను ప్రభువును చూచితిని, ఆయన నాతో ఈ మాటలు చెప్పెనని శిష్యులకు తెలియజేసెను. [యోహాను 20:18]

3. సమాధిని చూడ వచ్చిన స్త్రీలతో దూత ఏమని చెప్పెను ?

దూత ఆ స్త్రీలను చూచి - మీరు భయపడకుడి. సిలువ వేయబడిన యేసును మీరు వెదకుచున్నారని నాకు తెలియును. ఆయన ఇక్కడ లేడు. తాను చెప్పినట్టే ఆయన లేచియున్నాడని చెప్పెను. [మత్తయి 28:5,6]

4. యేసు లేచెనని దూతల ద్వారా తెలుసుకొనిన స్త్రీలు ఏమి చేసిరి ? అప్పుడు ఏమి సంభవించెను ?

దూతల ద్వారా యేసు లేచెనని తెలుసుకొనిన స్త్రీలు, ఆయన శిష్యులకు ఈ వర్తమానము తెలుప పరుగెత్తుచుండగా, యేసు వారిని ఎదుర్కొని మీకు. శుభము అని చెప్పెను వారు ఆయన వద్దకు వచ్చి, ఆయన పాదములు పట్టుకొని ఆయనకు మ్రొక్కిరి. [మత్తయి 28:8,9]

5. నజరేయుడైన యేసును గురించి ఎమ్మాయి గ్రామమునకు వెళ్లుచుండిన శిష్యులు చెప్పినది ఏమి ?

నజరేయుడైన యేసు దేవుని యెదుటను ప్రజలందరి యెదుటను క్రియలోను వాక్యములోను శక్తిగల ప్రవక్తయై యుండెను. ఇశ్రాయేలును విమోచింపబోవువాడు ఈయనే అని మేము నిరీక్షించియుంటిమి అని చెప్పిరి. [లూకా 24:19,21]

6. ఎమ్మాయి గ్రామమునకు వెళ్లుచుండిన శిష్యుల హృదయము ఎప్పుడు మండెను ?

మోషెయు సమస్త ప్రవక్తలును మొదలుకొని లేఖనములన్నిటిలోను తన్ను గూర్చిన వచనముల భావము వారికి తెలిపినప్పుడు వారి హృదయము మండెను. [లూకా 24:27,32]

7. ఎమ్మాయి గ్రామమునకు వెళ్లుచున్న శిష్యులు త్రోవలో తనతో మాట్లాడుచున్నది యేసు అని ఎప్పుడు గుర్తు పట్టిరి ?

యేసు శిష్యులతో భోజనమునకు కూర్చున్నప్పుడు, ఒక రొట్టెను పట్టుకొని స్తోత్రము చేసి దాని విరిచి వారికి పంచిపెట్టగా, వారి కన్నులు తెరువబడి ఆయనను గుర్తు పట్టిరి. [లూకా 26:31]

8. పునరుత్థానుడైన యేసు పదునొకండుమంది శిష్యులను ఎందుకు గద్దించెను ?

యేసు పునరుత్థానుడైన తరువాత తన్ను చూచినవారి మాట నమ్మనందున వారి అపనమ్మకము నిమిత్తమును హృదయ కాఠిన్యము నిమిత్తమును వారిని గద్దించెను. [మార్కు 16:14]

9. ప్రభువన యేసు తోమాకు చూపించినదేమి ? అతనికి ఏమని బుద్ధి చెప్పెను ?

[i] ప్రభువైన యేసు తోమాకు తనయొక్క గాయములను మేకులతో కొట్టబడిన గుర్తులను చూపెను.

[ii] అవిశ్వాసివికాక విశ్వాసివైయుండుమని బుద్ధి చెప్పెను. [యోహాను 20:27]

10. ఎవరు ధన్యులని యేసు తోమాతో చెప్పెను ?

నీవు నన్ను చూచి నమ్మితివి. చూడక నమ్మినవారు ధన్యులని యేసు తోమాతో చెప్పెను.[యోహాను 20:29]

11. ప్రభువుయొక్క మాటనుబట్టి వలను వేసి విస్తారముగా చేపలు పట్టిన శిష్యులు తిబెరియ సముద్రతీరమునకు వచ్చి దిగినప్పుడు వారు ఏమి చూచిరి ?

వారి దిగి దరికి రాగానే అక్కడ నిప్పులును వాటిమీద ఉంచబడిన చేపలును రొట్టెయు కనబడెను. [యోహాను 21:9]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:**

1 యేసు పునరుత్థానుడైన తరువాత మగ్దలేనే మరియ ద్వారా శిష్యులకు చెప్పిపంపిన వర్తమానము ఏమి ?

నేను ఇంకను తండ్రి యొద్దకు ఎక్కిపోలేదు గనుక నన్ను ముట్టుకొనవద్దు, అయితే నా సహోదరుల యొద్దకు వెళ్లి - నా తండ్రియు మీ తండ్రియు, నా దేవుడును మీ దేవుడు నైన వాని యొద్దకు ఎక్కి పోవుచున్నానని వారితో చెప్పుమనెను [యోహాను 20:17] యేసు ఇతర స్త్రీల ద్వారా "భయపడకుడి, మీరు వెళ్లి, నా సహోదరులు గలిలయుకు వెళ్లవలె ననియు వారక్కడ నన్ను చూతురనియు శిష్యులతో చెప్పూడని" చెప్పెను. [యోహాను 28:10]

2. పునరుత్థానుడైన యేసు తిబెరియ సముద్రతీరమున ఎంతమంది శిష్యులకు ప్రత్యక్షపరచుకొనెను ?.

[i] ఏడుగురు శిష్యులకు ప్రత్యక్షపరచుకొనెను.

[ii] సీమోను పేతురు, తోమా, నతనయేలు, యాకోపు, యోహాను మరియు పేరు ఇద్దరు శిష్యులు. [యోహాను 21:2]

**VIII. వివరించి వ్రాయుము:**

1. యేసు పునరుత్థానుడైన తరువాత ఆయన ఆరోహణమగుటకు ముందు ఆయనను దర్శించువారు ఎవరు ?

1. మగ్దలేనే మరియ [మార్కు 16:9]    2. ఇతర స్త్రీలు [మత్తయి 28:5-10]

3. పేతురు [లూకా 24:34]

4. ఎమ్మాయు గ్రామమునకు వెళ్లుచున్న ఇద్దరు శిష్యులు [మార్కు 16:12,13]
5. పదిమంది శిష్యులు [యోహా 20:19-25]
6. పదుననొకండు శిష్యులు [యోహా 20: 26-29]
7. ఏడుగురు శిష్యులు [యోహాను 21:2-14]
8. గలిలయలోని ఒక కొండమీద పదునొకండు మంది శిష్యులు [ఐదు వందల ఎక్కువ గుంపుతో ఉండి యుండవచ్చును] [మత్తయి 28:16-20; I కొరింథీ 15:6].
9. యాకోబు [I కొరిథీ 15:7]
10. పదునొకండుగురు శిష్యులు. [అపొ 1:3-12]

2. యేసు పది మంది శిష్యులకు ఎప్పుడు, ఎక్కడ ప్రత్యక్షమాయెను ? వారితో చెప్పినదేమి ?

ఆదివారము సాయంకాలమున శిష్యులు యూదులకు భయపడి, తాము కూడియున్న ఇంటి తలుపులు మూసివేసి యుండగా యేసు వచ్చి వారి మధ్య నిలిచి - మీకు సమాదానము కలుగును గాక అని వారితో చెప్పెను.

యేసు వారితో తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను [యోహాను 20:19-23] మీరు ఎవరి పాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును. ఎవరి పాపములు ఉండనిత్తురో అవి నిలిచి యుండునని వారితో చెప్పెను.

**IX.** <u>నీతిబోధ</u> :- **యేసు తనను ప్రియపరచినవారికిని, వెంబడించిన వారికిని ప్రత్యక్షమయ్యెను. మనము ఆయనను ప్రియపరచి, ఆయనను వెంబడించిన యెడల, ఆయన మరల వచ్చినప్పుడు మనము కూడ ఆయనను ముఖాముఖిగా దర్శించెదము.**

- - - - -

Standard - 6 పాఠము - 17

## యేసు క్రీస్తు ఆరోహనమగుట

**I,** **<u>కంఠత వాక్యము</u>:**

**<u>అపోస్తులుల కార్యయము 1 : 11</u>:-** గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశము వైపు చూచుచున్నారు ? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన ఈయేసే, ఏరీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పెను.

**హెబ్రీయులకు 9:28 :-.** ఆలాగుననే క్రీస్తుకూడ అనేక పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి, తన కొరకు కనిపెట్టుకొనియుండు వారి రక్షణ నిమిత్తము పాపము లేకుండ రెండవ సారి ప్రత్యక్షమగును.

**II. జతపరచుము:**

| | | | |
|---|---|---|---|
| 1. | నమ్మినవారివలన | - దయ్యములను వెళ్లగొట్టుదురు. | [మార్కు 16:17] |
| 2. | నమ్మినవారివలన | - క్రొత్త భాషలు మాటలాడుదురు | [మార్కు 16:17] |
| 3. | యేసు | - పరలోకమునకు చేర్చుకొనబడినవాడు | [మార్కు 16:19] |
| 4. | యేసు | - దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడైనవాడు | [మార్కు 16:19] |
| 5. | పరిశుద్ధాత్మయొక్క బాప్తీస్మము | - తండ్రి వాగ్దానము | [అపో 1:5] |
| 6. | పరిశుద్ధాత్మ | - పరలోక శక్తి | [లూకా 24:49; అపో 1:5,8] |

**III. ఖాళీలను పూర్తిచేయుము:**

1. పరలోకమందును భూమిమీదను నాకు ________________________ ఇయ్యబడియున్నది. [సర్వాధికారము]
2. తండ్రి, కుమారుని, పరిశుద్ధాతయొక్క నామములోనికి వారికి_______________ ఇయ్యుడని యేసి శిష్యులకు ఆజ్ఞాపించెను. [బాప్తీస్మము]
3. యేసు శిష్యులతో, నేను మీకు ఏఏ సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి _____________ . [బోధించుడి]
4. మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి__________________ ప్రకటించుడి.

[సువార్తను]

5. నమ్మి ___________________ పొందినవాడు రక్షింపబడును.
6. యేసు పరలోకమునకు చేర్చుకొనబడి, దేవుని _________________________

ఆసీనుడయ్యెను. [కుడిపార్శ్వమున}

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**

1. పరలోకమందును భూమిమీదను సర్వాధికారము ఎవరికి ఇయ్యబడెను ?

   ప్రభువైన యేసుకు [మత్తయి 28:18]

2. యేసు ఎవరికి సువార్త ప్రకటించవలెనని శిష్యులకు చెప్పెను ?

సర్వసృష్టికి [మార్కు 16:15]

3. యేసు శిష్యులతో, మీరు పైనుండి శక్తి పొందువరకు ఏ పట్టణములో ఉండుడని చెప్పెను ?

యెరుషలేము పట్టణము [లూకా 24:49]

## V. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>

1. "యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ యున్నాను" [మత్తయి 28:10]

**ఎవరు** - యేసు **ఎవరితో** - పదనొకండు శిష్యులతో

2. "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి" [మార్కు 16:15]

**ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

3. "ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీ మీదికి పంపుచున్నాను" [లూకా 24:49]

**ఎవరు** - యేసు **ఎవరితో** - శిష్యులతో

4. "ఈ కాలమందు ఇశ్రాయేలునకు రాజయమును మరల అనుగ్రహించెదవా ?" [అపో 1:6]

**ఎవరు** - కూడి వచ్చిన శిష్యులు **ఎవరితో** - యేసుతో

5. "కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొనియున్నాడు, వాటిని తెలుసుకొనుట మీ పని కాదు." [అపో 1:7]

**ఎవరు** - యేసు **ఎవరితో** - కూడి వచ్చిన శిష్యులతో

6. "గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశము వైపు చూచుచున్నారు?" [అపో 1:11] **ఎవరు** - తెల్లని వస్త్రములు ధరించుకొనిన ఇద్దరు మనుష్యులు

**ఎవరితో** - యేసు ఎత్తబడుటను చూచుచున్నవారితో

## VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>:

1 ప్రభువైన యేసు ఎవరి నామమున బాప్తీస్మము ఇవ్వవలెనని శిష్యులకు ఆజ్ఞా పించెను ?

తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ నామమున బాప్తీస్మము ఇవ్వవలెనని శిష్యులకు ఆజ్ఞాపించెను. [మత్తయి 28:19]

2. ప్రభువైన యేసు ఆరోహణమగుటకు ముందు తన శిష్యులకు యిచ్చిన వాగ్దానమేమి ?

"ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను" అను వాగ్ధానమును యేసు శిష్యులకు ఇచ్చెను. [మత్తయి 28:20].

3. ప్రభువైన యేసు ఎచ్చటికి వేళ్లి, ఎవరికి సువార్త ప్రకటించమని చెప్పెను ?

సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించమని యేసు శిష్యులకు చెప్పెను. [మార్కు 16:15]

4. ఎవరు రక్షింపబడుదురు ? ఎవరికి శిక్ష విధింపబడును ?

[i] ప్రభువైన యేసుక్రీస్తు యొక్క సువార్తను విని, నమ్మి బాప్తీస్మము పొందినవాడు రక్షింపబడును.

[ii] నమ్మనివానికి శిక్ష విధింపబడును. [మార్కు 16:16]

5. యేసు తన శిష్యులను ఎచ్చటికి తీసుకొనిపోయి ఆశీర్వదించెను ? వారిని ఆశీర్వదించు నప్పుడు జరిగిన సంభవమేమి ?

[i] యేసు బేతనియ వరకు వారి తీసుకొనిపోయి చేతులెత్తి వారిని ఆశీర్వదించెను. [లూకా 24:50]

[ii] వారిని ఆశీర్వదించుచుండగా పరలోకమునకు ఎత్తబడి దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడయ్యెను [మార్కు 16:19]

6 పునరుత్థానుడైన యెసు తన శిష్యులను ఎంత వరకు యెరుషలేములో కనిపెట్టుడని ఆజ్ఞ ఇచ్చెను ?

యేసు తన శిష్యులతో - మీరు పైనుండి శక్తి పొందువరకు యెరుషలేము పట్టణములో కనిపెట్టుడని ఆజ్ఞ ఇచ్చెను.. [లూకా 24:49]

7. యేసు శ్రమ పడిన తరువాత ఎన్ని దినములు అపోస్తులులకు కనబడెను ? ఏ విధముగా తన్ను తాను సజీవునిగా కనుపరచెను ?

[i] యేసు శ్రమ పడిన తరువాత నలువది దినముల వరకు అపోస్తులులకు అగపడెను.

[ii] దేవుని రాజ్యములను గూర్చి బోధించుచు, అనేక రుజువులను చూపి వారికి తన్ను తాను సజీవునిగా కనుపరచుకొనెను. [అపో 1:3]

8. యేసు క్రీస్తు ఏవిధముగా పరలోకమునకు ఆరోహనమాయెను ?

యేసు క్రీస్తు తన శిష్యులతో మాట్లాడిన తదుపరి శిష్యులు చూచుచుండగా ఆరోహనమాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను. [అపో 1:9]

9. యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి గలిలయ మనుష్యులతో చెప్పినది ఎవరు ? ఏమి చెప్పిరి ?

[i]  తెల్లని వస్త్రములు ధరించుకొనిన ఇద్దరు మనుష్యులు యేసు క్రీస్తుయొక్క రెండవ రాకడను గూర్చి చెప్పిరి.[అపో 1:10]

[ii]  మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీయేసే, ఎరీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆరీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పెరి. [అపో 1:11]

## VII. క్లుప్తముగా జవాబు వ్రాయుము:

1. ప్రభుపైన యేసు పునరుత్థానుడైన తరువాత  తన శిష్యులకు ఇచ్చిన ఆజ్ఞ ఏమి ?

ప్రభుపైన యేస్య తన శిష్యులతో, మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచ్చుచు, నేను మీకు ఏఏ సంగతులను ఆజ్ఞాపించితినో వాటన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి అని ఆజ్ఞాపించెను. [మత్తయి 28:19,20]

2. ప్రభుపైన యేసు పరిశుద్ధాత్మను గూర్చి శిష్యులకిచ్చిన వాగ్ధానమేమి ? ఆజ్ఞ ఏమి ?

1. ప్రభుపైన యేసు శిష్యులను చూచి, "ఇదిగో నా తండ్రి వాగ్ధానము చేసినది మీ మీదికి పంపుచున్నాను .[లూకా1:5]

2  యోహాను నీళ్లతో బాప్తీస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తీస్మము పొందుదురు.[అపో 1:5].

3. మీరు యెరుషలేమునుండి వెళ్లక, నావలన వినిన తండ్రియొక్క వగ్ధానము కొరకు కనిపెట్టుడని ఆజ్ఞాపించెను. [అపో 1:4]

3. యేసుయొక్క శిష్యులు ఎప్పుడు శక్తినొందెదరు ? ఎవరికి సాక్షులైయుందురు ? ఎచ్చట సాక్షులుగా యుందురు ?

1. పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందుదురు.

2. ప్రభుపైన యేసుకు సాక్షులుగా యుందురు.

3. యెరుషలేములోను, యూదయ సమరయ దేశమందంతటను భూదిగంతముల వరకు సాక్షులైయుందురు.  [అపొ 1:8]

4. శిష్యులు పునరుత్థానుడైన యేసుతో "ప్రభువా, యీకాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా  అని అడిగి నప్పుడు యేసు వారికి ఏమి ప్రత్యుత్తరమిచ్చెను ?

1. యేసు వారితో కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచు కొనియున్నాడు. వాటిని తెలుసు కొనుట మీ పని కాదు.

2. పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు. గనుక మీరు యెరుషలేములోను, యూదయ సమరయ దేశమందంతటను భూదిగంతముల వరకు సాక్షులైయుందురు అని చెప్పెను. [అపో 1:7,8]

**VIII.** **వివరించి వ్రాయుము**:

1. నమ్మిన వారి వలన కలుగు చూచన క్రియలు ఏవి ? వాక్యాధారముతో వ్రాయుము ?

   1. నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు.
   2. క్రొత్త భాషలు మాటలాడుదురు.
   3. పాములను ఎత్తి పట్టుకొందురు.
   4, మరణకరమైనదేది త్రాగినను అది వారికి హానిచేయదు
   5. రోగులమీద చెతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురు అని వారితో చెప్పెను. [మార్కు 16:17,18]

**IX.** **నీతిబోధ**:-: **యేసు పునరుత్థానుడై పరలోకమునకు కొనిపోబడెను. సంపూణసిద్ధిపొందిన ఒక గుంపు పరిశుద్ధులను చేర్చుకొనుటకై ఆయవ మరల వచ్చెదరు. కాబట్టి ఆయనను ఎదుర్కొనుటకై మనలను మనమే సిద్ధాపరచుకొనవలెను.**

- - - - -

Standard - 6 పాఠము - 18

# క్రొత్త నిబంధన పస్కాయైన క్రీస్తు

**I.** **కంఠత వాక్యము:**

**యోహాను 6:53,54 :-** కావున యేసు ఇట్లనెను - మీరు మనుష్యకుమారుని శరీరము తిని ఆయన రక్తము త్రాగితేనే కాని, మీలో మీరు జీవము కలవారుకారు. నా శరీరము తిని నా రక్తము త్రాగినవాడే నిత్య జీవము గలవాడు. అంత్య దినమున నేను వాని లేపుదును.

**II.** **జతపరచుము**:

| | | | |
|---|---|---|---|
| 1. | యేసు | - లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల | [యోహాను 1:29] |
| 2. | యేసు | - క్రొత్త నిబంధన పస్కా | [I కొరింధీ 5:7] |

3. పులిపిండి - దుర్మార్గతయు, దుష్టత్వము [I కొరింథీ 5:8]

4. యేసు శరీరము - నిజమైన ఆహారము [యోహాను 6:55]

5. యేసు రక్తము - నిజమైన పానము :[యోహాను 6:55]

III. **ఖాళీలను పూర్తిచేయుము**:

1. ____________________ యేసును ఇదిగో లోక పాపమును మోసికొనుపోవు దేవుని గొర్రెపిల్ల అనెను. [యోహాను]

2. అంతేకాక ____________ అను మన పస్కా పశువు వధింపబడెను. [క్రీస్తు]

3. మనము____________________ యు, _____________________ నను పులిపిండితో పస్కాను ఆచరించకూడదు. [దుర్మాగత, దుష్టత్వము]

4. మనము _____________________ ను ______________నను పులియని రొట్టెతో పస్కా పండుగను ఆచరింతము. [నిష్కాపట్యము, సత్యము]

5. ఐగుప్తు దేశములో దాసత్వములోనున్న ఇశ్రాయేలీయులకు______________________ వధింపబడుట వలన విడుదల దొరికెను. [పస్కా గొర్రె పిల్ల]

6. ఇశ్రాయేలీయుల ఐగుప్తు యొక్క దాసత్వము, ఒక మనుష్యుడు ______________ యొక్క దాసత్వములో నుండుట చూపుచున్నది. [పాపము]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము**:

1. పిలియని రొట్టెతో ఏ పండుగను ఆచరించవలెను ?

   పస్కా పండుగ [I కొరింథీ 5:7,8]

2. పౌలు తన సేవను ఎవరి యొద్దనుండి పొందెను ?

   ప్రభువు యొద్దనుండి [I కొరింథీ 11:23]

V. **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**:

1. ఐగుప్తు యొక్క దాసత్వము దేనిని చూపుచున్నది ? ఐగుప్తు దేశములో దాసత్వములో నున్న ఇశ్రాయేలీయులకు దేవలన విడుదల దొరికెను ?

   [i] పాపముయొక్క దాసత్వములోనుండుట చూపుచున్నది. [సిలబస్]

   [ii] పస్కా గొర్రె పిల్ల వధించుట వలన విడుదల దొరికెను. [సిలబస్]

2. యోహాను యేసును గూర్చి చెప్పిన సాక్ష్యమేమి ?

"ఇదిగో లోక పాపమును మోసికొనుపోవు దేవుని గొర్రె పిల్ల" అని యోహాను యేసును గూర్చి సాక్ష్యము చెప్పెను [యోహాను 1:29].

3. క్రొత్త నిబంధన పస్కా ఎవరు ? పాపము యొక్క దాసత్వములోనుండి విడుదల పొందవలెననిన యెడల మొదటిగా ఏమి చేయవలెను ?

    [i] క్రొత్త నిబంధన పస్కా ప్రభువైన యేసు క్రీస్తు. [I కొరింధీ 5:7,]

    [ii] పాపముయొక్క దాసత్వములోనుండి విడుదల పొందవలెననిన యెడల మనము మొట్ట మొదటిగా యేసును రుచి చూడవలెను. [సిలబస్]

4. పాతదైన పులిపిండి దేనిని సూచించుచున్నది ?

    పాతదైన పులిపిండి అనునది దుర్మార్గతము దుష్టత్వమును సూచించుచున్నది. [I కొరింధీ 5:7,]

5. మన జీవితములో కనబడుచున్న ఏ పులిపిండిని మనము తీసివేయవలెను ? ఏ విధముగా తీసివేయవలెను ?

    మన జీవితములో కనబడుచున్న దుర్మార్గతయు, దుష్టత్వమునను పులిపిండిని యేసు యొద్ద ఒప్పుకొనుట ద్వారా మనము తీసివేయవలెను. [సిలబస్, [I కొరింధీ 5:8]

6. దుర్మార్గతయు, దుష్టత్వమునను పాతదైన పులిపిండిని మనము ఎందుకు తీసి పారవేయవలెను ?

    మనయొక్క పస్కాయైన క్రీస్తు మనకొరకు వధింపబడినందున మనము క్రొత్తగా పులియని పిండిగా నుండుటకు దుర్మార్గతయు, దుష్టత్వమునను పాతదైన పులిపిండిని తీసి పారవేయవలెను. [I కొరింధీ 5:7,]

7. మనము క్రొత్త నిబంధనయైన క్రీస్తుని ఏ విధముగా సమీపించవలెను ?

    దుర్మార్గతయు, దుష్టత్వమునను పులిపిండిని యేసుయొద్ద ఒప్పుకొనుట ద్వారా వీటిని మన జీవితములోనుండి తీసివేసి నిష్కాపట్యమును, సత్యమునను పులియని జీవితముతో యేసును సమీపించగలము.[I కొరింధీ 5:8]

8. క్రొత్త నిబంధన సంఘమైన మనము పస్కా పండుగను ఏ విధముగా ఆచరించవలెను ?

    క్రొత్త నిబంధన సంఘమైన మనము నిష్కాపట్యమును, సత్యమునను పులియని రొట్టెతో పస్కా పండుగను ఆచరించవలెను..[I కొరింధీ 5:8]

9. ప్రభువు రాత్రి భోజనము ఆచరించుట మూలముగా మనము దేనిని ప్రచురించుచున్నాము ?

ప్రభువు రాత్రి భోజనము ఆచరించుట మూలముగా ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రచురించుచున్నాము. [I కొరింథీ 11:26]

10. ప్రభువు రాత్రి భోజనము సంఘములో ఆచరించుట వలన బయలుపరచు సత్యమేమి ?

యేసుశరీరము నిజమైన ఆహారము. ఆయన రక్తము నిజమైన పానమునై యున్నది. అను సత్యమును బయలుపరచుటకే ప్రభువు రాత్రి భోజనము సంఘములో ఆచరించుచున్నాము. [యోహాను 6:55; సిలబస్]

**VI.** <u>వివరించి వ్రాయుము</u>:

1. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి తనను జ్ఞాపకము చేసికొనుటకు రొట్టెను, పాత్రను ఎత్తుకొని ఏమి చేసెను ?

ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి ఒక రొట్టెను ఎత్తుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, దాని విరిచి, ఇది మీకొరకైన నా శరీరము. నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తుకొని యీ పాత్ర నా రక్తము వలననైన క్రొత్తనిబంధన. మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీని చేయుడని చెప్పెను.[I కొరింథీ 11:23-25]

2. క్రింది ఇవ్వబడిన వాటికి ఆత్మీయ అర్థములు వ్రాయుము ?

1. ఐగుప్తు యొక్క దాసత్వము - పాపము యొక్క దాసత్వము [సిలబస్]
2. పులిపిండి - దుర్మార్గతయు, దుష్టత్వము .[I కొరింథీ 5:8]
3. పులియని రొట్టె - నిష్కాపట్యమును, సత్యము. [I కొరింథీ 5:8]
4. క్రొత్త నిబంధన పస్కా - ప్రభువైన యేసు క్రీస్తు [I కొరింథీ 5:7]
5. నిజమైన భోజనము - యేసు యొక్క మాంసము [యోహాను 6:55]
6. నిజమైన పానము - యేసు యొక్క రక్తము [యోహాను 6:55]

**VII.** <u>నీతిబోధ</u>:- **మనము యేసు యొక్క మరణమును జ్ఞాపకము చేసుకొని, ప్రభువు రాత్రి భోజనములో పాలుపొంది, ఆయన ప్రేమతో నింపబడి, ఆయన మార్గములో నడచిన యెడల, మనము కూడా అంత్య దినమున నిత్య జీవమునకై పునరుత్థానము చెందెదము.**

- - - - -

Standard - 6 పాఠము - 19

# అననీయ మరియు సప్పీరా

[అపో 2:44,45; 4:32-35; 5:1-11]

**I.** **కంఠత వాక్యము** :

**సామెతలు. 28:13,14 :-** అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు. వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును, నిత్యము భయము కలిగి ప్రవర్తించువాడు ధన్యుడు. హృదయమును కఠినపరచుకొనువాడు కీడులో పడును.

**II.** **జతపరచుము**:

| | | | |
|---|---|---|---|
| 1. | అననీయా | - పరిశుద్ధాత్మను మోసగించినవాడు | [అపో 5:3] |
| 2. | అననీయా | - దేవునియొద్ద అబద్దమాడిన వాడు | [అపో 5:4] |
| 3. | అననీయా | - ధనాపేక్షగలవాడు | [అపో 5:2] |
| 4. | సప్పీరా | - అననీయా యొక్క భార్య | [అపో 5:1] |
| 5. | విశ్వసించినవారు | - ఏక హృదయము | [అపో 4:32] |
| 6. | విశ్వసించినవారు | - ఏకాత్మ | [అపో 4:32] |
| 7. | సాతాను | - మోసపుచ్చుటకు హృదమును ప్రేరేపించువాడు | [అపో 5:3] |

**II.** **ఖాళీలను పూర్తిచేయుము**:

1. మొదటి శతాబ్దములో ____________________________ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి [విశ్వసించినవారందరు]
2. విశ్వసించినవారందరును ____________________________, ______________ యు గలవారైఅ యుండిరి. [ఏక హృదయమును, ఏకాత్మ}
3. _________________ బహు బలముగా ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి సాక్ష్యమిచ్చిరి. [అపోస్తలులు]
4. మొదటి శతాబ్దములో అపోస్తులందరియందు _________________ అధికముగా యుండెను.

   [దైవ కృప]

5. మొదటి శతాబ్దములోయున్న విశ్వసించినవారు భూములను ఇండ్లను అమ్మి, అమ్మిన వాటి వెల తెచ్చి అపోస్తులుల ____________ యొద్ద పెట్టుచు వచ్చిరి [పాదముల]

6. అననీయా, సప్పీరా ఏకమై _______________ అమ్మిరి. [పొలము]

7. అననీయా, సప్పీరా మరణించినది వినినవారందరికిని మిగుల _____________ కలిగెను. {భయము]

## III. <u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u>:

1. ప్రభువైన యేసు పునరుత్థానమును గూర్చి బలముగా సాక్ష్య మిచ్చినదెవరు ?

   అపోస్తులులు [అపో 4:32]

2. పొలము అమ్మిన వెలలో కొంత దాచుకొనినదెవరు ?

   అననీయా [అపో 4:5]

3. పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎవరి హృదయమును ప్రేరేపించెను?

   అననీయా [అపో 5:3]

4. దేవునితో అబద్ధమాడితివని అననీయాను గద్దించినదెవరు ?

   పేతురు [అపో 5:4]

5. ప్రభువు యొక్క ఆత్మను శోధించుటకు ఏకీభవించినవారు ఎవరు ?

   అననీయా, సప్పీరా [అపో 5:9]

## IV. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి</u> ?

1. [a] "పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను ?" [అపో 5:3]

   [b] "అది నీయొద్దనున్నప్పుడు అది నీదే గదా"

   [c] "అమ్మిన పిమ్మట అది నీ వశమై యుండలేదా"

   [d] "ఎందుకు ఈ సంగతి నీ హృదయములో ఉద్దేశించుకొన్నావు"

   [e] "నీవు మనుష్యులతో కాదు దేవునితోనే అబద్ధమాడితివి" [అపో 5:4]

   **ఎవరు** - పేతురు **ఎవరితో** - అననీయాతో

2. "మీరు ఆ భూమిని ఇంతకే అమ్మితిరా నాతో చెప్పుము" [అపో 5:8]

   **ఎవరు** - పేతురు **ఎవరితో** - సప్పీరాతో

3. [a] "ప్రభువుయొక్క ఆత్మము శోధించుటకు మీరెందుకు ఏకీభవించితిరి?"

[b] "ఇదిగో నీ పెనిమిటిని పాతిపెట్టినవారి పాదములు వాకిటనే యున్నవి, వారు నిన్నును మోసికొని పోవుదురు" [అపో 5:9]

**ఎవరు** - పేతురు **ఎవరితో** - సప్పీరాతో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:

1 మొదటి శతాబ్దములో విశ్వసించినవారు దేనియందు ఎడతెగక యుండిరి ?

అపోస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి. [అపో 2:42]

2. మొదటి శతాబ్దములో ఎవరు సమష్టిగా యుండిరి ?

మొదటి శతాబ్దములో విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగిన దంతయు సమష్టిగా ఉంచుకొనిరి.[అపో 2:44]

3. మొదటి శతాబ్దములో దైవ కృప ఎవరిపై అధికముగా యుండెను ? ఎందుకు ?

అపోస్తలుల అందరిపైన దైవ కృప అధికముగాయుండెను. ఎందుకనగా వారు ప్రభువైన యేసుయొక్క పునరుత్థానమును గూర్చి బహు బలముగా సాక్షమిచ్చిరి. [అపో 4:33]

4. మొదటి శతాబ్దమందు భూములను, ఇండ్లను, కలిగినవారందరు ఏమి చేసిరి ? అప్పుడు ఏమి సంభవించెను ?

భూములైనను ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటి వెల తెచ్చి అపోస్తలుల పాదముల యొద్ద పెట్టుచువచ్చిరి.. వారు ప్రతివానికి వానివాని అక్కర కొలది పంచిపెట్టిరి. [అపో 4:34,35]

5. అననీయా సప్పీరా చేసిన మోసమైన కార్యము ఏమి ?

అననీయా సప్పీరా తమ పొలమును అమ్మి, దాని వెలలో కొంత దాచుకొని కొంతతెచ్చి అపోస్తలుల పాదములయొద్ద పెట్టిరి. ఇదే వారు చేసిన మోసము. [అపో 5:1,2]

6, పొలముయొక్క వెలలో ఒక భాగము దాచుకొనిది ఎవరు ? పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు అతని హృదయమును ప్రేరేపించినదెవరు ?

అననీయా పొలముయొక్క వెలలో కొంతదాచుకొనెను. పరిశుద్ధాత్మను మోస పుచ్చుటకు వాని [అననీయా] హృదయమును సాతాను ప్రేరేపించెను. [అపో 5:3]

7. వెలలో కొంత దాచుకొనిన అననీయాను గద్దించినదెవరు ? అప్పుడు ఏమి సంభవించెను ?

పేతురు అననీయాను గద్దించెను. ఆ మాటలు వినిన అననీయా పడి ప్రాణము విడిచెను. [అపో 5:5]

8. సప్పీరా ఎప్పుడు పేతురును చూచుటకు వచ్చెను ? పేతురు ఆమె యొద్ద ఏమి అడిగెను ?

అననీయా మరణించి ఇంచుమించు మూడు గంటల సేపటికి అతని భార్య సప్పీరా జరిగినది ఎరుగక పేతురును చూచుటకు వచ్చెను. పేతురు ఆమెతో, మీరు ఆ భూమిని ఇంతకే అమ్మితిరా నాతో చెప్పుమని అడిగెను. [అపో 5:7,8]

9. పేతురు సప్పీరాను ఏవిధముగా గద్దించెను ? అప్పుడు ఏమి సంభవించెను ?

పేతురు సప్పీరాతో - ప్రభుయొక్క ఆత్మను శోధించుటకు మీరెందుకు ఏకీభవించితిరి ? ఇదిగో నీ పెనిమిటిని పాతిపెట్టినవారి పాదములు వాకిటనే యున్నవి వారు నిన్ను మోసికొనిపోవుదురని గద్దించెను. [అపో 5:9]

10. అననీయా సప్పీరా మరణము వలన ఎవరికి మిగుల భయము కలిగెను ?

సంఘమంతటికిని, ఈ సంగతి వినినవారి కందరికిని మిగుల భయము కలిగెను. [అపో 5:11]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:**

1. పొలముయొక్క వెలలో కొంత దాచుకొనిన అననీయాను పేతురు ఏవిధముగా గద్దించెను ?

పేతురు అననీయాను చూచి - అననీయా, నీ భూము వెలలో కొంత దాచుకొని పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను ? అది నీ యొద్ద ఉన్నప్పుడు నీదేగదా ? అమ్మిన పిమ్మట అది నీ వశమైయుండలేదా ? ఎందుకు ఈ సంగతి నీ హృదయములో ఉద్దేశించుకొన్నావు ? నీవు మనుష్యులతో కాదు దేవునితోనే అబద్ధమాడితివని వానితో చెప్పెను. [అపో 5:3,4]

**VIII. వివరించి వ్రాయుము:**

1. మొదటి శతాబ్దములో విశ్వసించినవారు ఏవిధముగా జీవించిరి ?

[i] విశ్వసించినవారు అపోస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి. [అపో 2:42]

[ii] విశ్వసించినవారందరు ఏక హృదయమును ఏకాత్మయు గలవారైయుండిరి, [అపో 4:32]

[iii] ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదని అనుకొనలేదు. [అపో 4:32]

[iv] విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమష్టిగా ఉంచుకొనిరి.[అపో 2:44]

[v] భూములైనను ఇండ్లయినను కలిగినవారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటి వెల తెచ్చి అపోస్తలుల పాదముల యొద్ద పెట్టుచువచ్చిరి.. [అపో 4:34]

[vi] వారు ప్రతివానికి వానివాని అక్కర కొలది పంచిపెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువ లేకపోయెను. [అపో 5:35]

**IX. నీతిబోధ :- మనము దేవుని యెదుటను, పరిశుద్ధులల యెదుటను అన్ని విషయములలోను నమ్మకస్థులుగాను, మోసములేని వారముగాను యుండవలెను. ఆ విధముగా లేనియెడల , మనకు గొప్ప కీడు సంభవించును.**

- - - - -

Standard - 6 పాఠము - 20

## స్తెఫను [అపో. అద్యా. 6,7]

**I. కంఠత వాక్యము:**

**మత్తయి 5:10-12:-** నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు. పరలోక రాజ్యము వారిది. నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోక రాజ్యమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండిన ప్రవక్తలను హింసించిరి.

**II. జతపరచుము:**

| | | | |
|---|---|---|---|
| 1. | స్తెఫను | - మంచి పేరు పొందినవాడు | [అపో 6:3] |
| 2. | స్తెఫను | - విశ్వాసముతో నిండినవాడు | [అపో 6:5] |
| 3. | స్తెఫను | - పరిశుద్ధాత్మతో నిండినవాడు | [అపో 6:5] |
| 4. | స్తెఫను | - బలముతో నిండినవాడు | [అపో 6:8] |
| 5. | స్తెఫను | - హత సాక్షి | [అపో 7:59] |

**III. ఖాళీలను పూర్తిచేయుము:**

1. _________కృపతోను బలముతోను నిండినవాడై ప్రజలమధ్య మహత్కార్యములను గొప్ప సూచక క్రియలు చేయుచుండెను **[స్తెఫను]**

2. మాటలాడుటయందు స్తెఫను అగపరచిన_______________ అతనిని ప్రేరేపించిన __________వారెదిరింపలేకపోయిరి. **[జ్ఞానమును,ఆత్మను]**

3. స్తెఫను_________________________పలుకగా మేము వింటిమని అబద్ధముగా నేరము మోపిరి. **[దూషణ వాక్యములు]**

4. స్తెఫను ఈ ______________________ నకును మన ____________________ నకును విరోధముగా మాటల్లుచ్నాడని అబద్ధ సాక్షులను నిలివ బెట్టిరి. **[పరిశుద్ధ స్థలము, ధర్మ శాస్త్రము]**

5. సభలో కూర్చున్నవారందరు అతని వైపు తేరిచూడగా అతని ముఖము_______________ ముఖమువలె వారికి కనబడెను. **[దేవదూత]**

6. _____________ ఆకాశము తెరువబడుటయు మనుష్యకుమారుడు దేవుని కుడి పార్శ్వమందు నిలిచియుండుటయు చూచెను. **[స్తెఫను]**

7. యేసు ప్రభువా నా ______________చేర్చుకొనుమని ____________ పొకుచుండగా వారు అతనిని రాళ్లతో కొట్టిరి. **[ఆత్మను, స్తెఫను]**

**IV. <u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u>**

1. హెబ్రీయులమీద సణుగుకొనినవారు ఎవరు ?

   గ్రీకు భాష మాట్లాడు యూదులు [అపో 6:1]

2. ప్రార్ధన యందును వాక్యపరిచర్యయందును ఎడతెగక యుండినవారు ఎవరు ?

   అపొస్తలులు [అపొ 6:4]

3. మొదటి శతాబ్దములో ఆహారము పంచిపెట్టుటకు ఎంత మందిని ఏర్పరచుకొనిరి ?

   ఏడుగురు [అపొ 6;3,5]

4. శిష్యుల సంఖ్య ఎచ్చట బహుగా విస్తరించెను ?

   యెరుషలేములో [అపొ 6:7]

5. స్తెఫనును పట్టుకొని ఎవరియొద్దకు తీసుకొనిపోయిరి ?

   మహా సభయొద్దకు [అపొ 6:12]

6. సభలో కూర్చున్నవారందరు ఎవరి ముఖము దేవ దూత ముఖమువలె నుండుట చూచిరి

?

స్తెఫనుయొక్క ముఖము [అపొ 6:15]

7. స్తెఫనును రాళ్లతో కొట్టివారు తమ వస్త్రములను విప్పి ఎవరి పాదములయొద్ద పెట్టిరి ?

సౌలుయొక్క పాదములయొద్ద [అపొ 7:58]

## V. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి</u> ?

1. [a] "మేము దేవుని వాక్యము బోధించుటమాని, ఆహారము పంచిపెట్టుట యుక్తము కాదు"

[b] "మేము వారిని ఈ పనికి నియమింతుము"

[c] "మేము ప్రార్ధనయందును వాక్యపరిచర్యయందును ఎడతెగక యుందుము" [అపొ 6:2,34]

**ఎవరు** - పండ్రెండు అపొస్తలులు **ఎవరితో** - శిష్యులతో

2. "ఈ మనుష్యుడెప్పుడును ఈ పరిశుద్ధ స్థలమునకును మన ధర్మశాస్త్రమునకు విరోధముగా మాటలాడుచున్నాడు" [అపొ 6:13]

**ఎవరు** - అబద్ధ సాక్షులు **ఎవరితో** - మహా సభవారితో

3. "ఈ మాట నిజమేనా ?" [అపొ 7:1]

**ఎవరు** - ప్రధాన యాజకుడు **ఎవరితో** - స్తెఫనుతో

4. [a] "మీ పితరులవలె మీరు ఎల్లప్పుడును పరిశుద్ధాత్మను ఎదిరించుచున్నారు"

[b] "ఆ నీతిమంతుని రాకను గూర్చి ముందు తెలిపిన వారిని చంపిరి"

[c] "దేవ దూతల ద్వారా నియమింపబడిన ధర్మశాస్త్రమును మీరు పొందితిరిగాని దానిని గైకొనలేదు" [అపొ 7:51-53]

**ఎవరు** - స్తెఫను **ఎవరితో** - మహా సభలోయున్న ప్రధాన యాజకుని, సహోదరులను, తండ్రులను చూచి చెప్పుట."

5. "ఆకాశము తెరుచబడుటయు, మనుష్యకుమారుడు దేవుని కుడి పార్శ్వమందు నిలిచియుండుటయు చూచుచున్నాను," [అపొ 7:56]

**ఎవరు** - స్తెఫను **ఎవరితో** - మహా సభతో

6. "యేసు ప్రభువా, నా ఆత్మను చేర్చుకొనుము" [అపొ 7:59]

**ఎవరు** - స్తెఫను **ఎవరితో** - యేసుతో

7. "ప్రభువా వారి మీద ఈ పాపము మోపకుము" [అపొ 7:60]

**ఎవరు** - స్తెఫను **ఎవరితో** - ప్రభువైన యేసుతో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:

1 మొదటి శతాబ్దములో అపోస్తలులు ఎటువంటి సేవ ఎడతెగక చేయుచుండిరి ?

అపోస్తలులు ప్రార్ధనయందును. వాక్య పరిచర్యయందును ఎడతెగకయుండిరి. [అపో 6:4]

2. మొదటి శతాబ్దమందు ఆహారము పంచిపెట్టుటకు ఎంతమంది ఏర్పరచుకొనబడిరి ? వారిలో మొదటిగాయున్నవాడు ఎవరు ?

మొదటి శతాబ్దమందు ఆహారము పంచిపెట్టుటకు ఏడుమందిని ఏర్పరచుకొనిరి. వారిలో స్తెఫను మొదటి వాడుగా యుండెను [అపో 6:3,6]

3. మొదటి శతాబ్దమందు శిష్యులు విస్తరించినప్పుడు, ఆహారము పంచిపెట్టుటకు ఎటువంటి వారిని ఏర్పరచుకొనిరి ?

మొదటి శతాబ్దమందు ఆత్మతోను జ్ఞానతోను నిండుకొని మంచి పేరు పొందిన వారిని ఆహారము పంచిపెట్టుటకు ఏర్పరచుకొనిరి. [అపో 6:3]

4. స్తెఫను ఎటువంటివాడై యుండెను ?

స్తెఫను కృపతోను, బలముతోను, విశ్వాసముతోను, పరిశుద్ధాత్మతోను నింపబడినవాడై ప్రజల మధ్యమహత్కార్యములను గొప్ప సూచక క్రియలను చేయుచుండెను. అతడు అగపరచిన జ్ఞానమును, ఆత్మను వారెధిరింపలేక పోయిరి. [అపో 6:8,10]

5. మొదటి శతాబ్దమందు ఆహారము పంచిపెట్టుటకు ఏర్పరచుకొనినవారిని ఎవరికిముందు నిలువబెట్టిరి ? వారు వారికి ఏమి చేసిరి ?

మొదటి శతాబ్దమందు ఆహారము పంచిపెట్టుటకు ఏర్పరచుకొనినవారిని అపొస్తలుల యెదుట నిలువ బెట్టిరి. వారు ప్రార్ధన చేసి వారిమీద చేతులుంచి ఆ పనికొరకు వారికి అధికారమిచ్చిరి. [అపో 6:6]

6. స్తెఫను మాటలాడిన జ్ఞానమును ఆత్మను ఎవరు ఎధిరింపలేకపోయిరి ?

లిబెర్తీనుల దనబడిన సమాజములోను, కురేనీయుల సమాజములోను, అలెక్సెంద్రియుల సమాజములోను, కిలికియనుండియు, ఆసియనుండియు వచ్చిన

వారిలోను కొందరు వచ్చి స్తెఫనుతో తర్కించిరి. వారు స్తెఫను మాటలాడిన జ్ఞానమును ఆత్మను ఎధిరింపలేక పోయిరి. [అపొ 6:9]

7. ఎవరి ముఖము దేవ దూత ముఖమువలె నుండెను ?

స్తెఫను ముఖము దేవ దూత ముఖమువలె యుండెను. మహా సభలో కూర్చుండిన వారందరు దానిని చూచిరి. [అపొ 6:15]

8. స్తెఫను ముఖము ఎప్పుడు దేవ దూత ముఖమువలె యుండెను ?

ప్రజలును, పెద్దలును,శాస్త్రులను రేపి అతని మీదికి వచ్చి, అతని పట్టుకొని మహా సభయొద్దకు తీసుకొనిపోయి అబద్దపు సాక్షులను నిలువబెట్టిరి. అప్పుడు అతను ముఖము దేవ దూత ముఖమువలె యుండెను. [అపొ. 6:12,13]

9. స్తెఫను ఎవరిని గద్ధించెను ?

ముష్కరులను,హృదయములను, చెవులను దేవుని వాక్యమునకు లోపరచనొల్లని వారిని, సున్నతి పొందనివారిని, ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎధిరించువారిని స్తెఫను గద్ధించెను. [అపొ. 7:51]

10. వంచని మెడగలవారైన ఇశ్రాయేలీయులు ఎవరిని హింసించిరి ? ఎవరిని చంపిరి ?

వంచని మెడగలవారైన ఇశ్రాయేలీయులు ప్రవక్తలను హింసించిరి. నీతిమంతుని రాకను గూర్చి ముందు తెలిపిన వారిని చంపిరి. [అపొ. 6:52]

11. జనులు స్తెఫనును చూచి పండ్లుకొరికినప్పుడు అతడు చూచిన దర్శనమేమి ?

జనులు స్తెఫనును చూచి పండ్లుకొరికినప్పుడు, అతడు దేవుని మహిమను, యేసు దేవుని కుడి పార్శ్వమందు నిలిచియుండుటను చూచెను. [అపొ. 7:55].

12. స్తెఫను తాను చూచిన దర్శనమును చెప్పినప్పుడు జనులు ఏమి చేసిరి ?

జనులు పెద్ద కేకలువేసి చెవులు మూసుకొని ఏకముగా అతనిమీద పడి పట్టణమునకు వెలుపలికి అతని వెళ్లగొట్టి రాళ్లు రువ్విరి. [అపొ 7:58]

13. స్తెఫను ఏమి చేయుచున్నప్పుడు జనులు అతనిపై రాళ్లు రువ్విరి ?

యేసు ప్రభువా నా ఆత్మను చేర్చుకొనుమని పలుకుచుండగా వారు అతనిని రాళ్లతో కొట్టిరి [అపొ. 7:59]

14. జనులు తనపై రాళ్లు రువ్వుచున్నప్పుడు స్తెఫను ఏమి చేసెను ?

స్తెఫను మోకాళ్లూని - ప్రభువా, వారిమీద ఈ పాపము మోపకుమని గొప్ప శబ్దముతో పలికెను. ఈ మాట పలికి నిద్రించెను. [అపో. 7:60]

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. మొదటి శతాబ్దములో ఆహారము పంచిపెట్టుటకు ఏర్పరచబడిన వారి పేర్లను వరుస క్రమముగా వ్రాయుము ?విశ్వాసముతోను పరిశుద్ధాత్మతోను నిండుకొనినవాడైన **స్తెఫను, ఫిలిప్పు, ప్రొకోరు, నీకానోరు, తీమోను, పర్మెనాసు**. యూదుల మతప్రవిష్టుడును అంతియొకయవాడును అగు **నీకొలాసు** అను వారిని ఆహారము పంచి పెట్టుటకు ఏర్పరచుకొనిరి. [అపో. 6:5]

2. స్తెఫనుపై మోపిన అబద్ధపు నేరము ఏమి ?

   అబద్ధపు సాక్షులు లేచి, ఈ మనుష్యుడు ఎప్పుడును ఈ పరిశుద్ధ స్థలమునకును మన ధర్మ శాస్త్రమునకును విరోధముగా మాటలాడుచున్నాడు. ఈ నజరేయుడైన యేసు ఈ చోటును పాడుచేసి, మోషే మనకిచ్చిన ఆచారములను మార్చునని వీడు చెప్పగా మేము వింటిమని స్తెఫనుకు విరోధముగా లేచి అబద్ధముగా నేరము మోపిరి. [అపో. 6:13,14]

3. స్తెఫను చూచిన దర్శనమేమి ?

   స్తెఫను పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై ఆకాశమువైపు తేరిచూచి, దేవుని మహిమను, యేసు దేవుని కుడి పార్శ్వమందు నిలిచియుండుటను చూచి, ఆకాశము తెరువబడుటయు, మనుష్యకుమారుడు దేవుని కుడి పార్శ్వమందు నిలిచియుండుటయు చూచుచున్నానని చెప్పెను. [అపో. 7: 55,56]

4. రాళ్లు రువ్వినప్పుడు స్తెఫను ఏవిధముగా ప్రార్థించెను ? ఏవిధముగా నిద్రించెను ?

   యేసు ప్రభువా నా ఆత్మను చేర్చుకొనుమని పలుకుచుండగా వారు అతనిని రాళ్లతో కొట్టిరి. స్తెఫను మోకాళ్లూని - ప్రభువా, వారిమీద ఈ పాపము మోపకుమని గొప్ప శబ్దముతో పలికెను. ఈ మాట పలికి నిద్రించెను [అపో. 7:59,60]

## VIII. <u>వివరించి వ్రాయుము</u>:

1. స్తెఫను మహా సభలోయున్న జనులను ఏవిధముగా గద్దించెను ?

   స్తెఫను మహా సభలోయున్న జనులతో, ముష్కరులను, హృదయములను, చెవులను దేవుని వాక్యమునకు లోపరచనొల్లని వారిని, సున్నతి పొందనివారిని, ఎల్లప్పుడు

పరిశుద్ధాత్మను ఎధిరించుచున్నారు. మీపితరులు ప్రవక్తలలో ఎవరిని హింసింపక యుండిరి ? ఆ నీతి మంతుని రాకను గూర్చి ముందుతెలిపిన వారినిచంపిరి. ఆయనను మీరు ఇప్పుడు అప్పగించి హత్యచేసినవారైతిరి.. దేవదూతల ద్వారా నియమింపబడిన ధర్మ శాస్త్రమును

మీరు పొందితిరిగాని దానిని గైకొనలేదని చెప్పెను. [అపొ. 7:51-53]

2. స్తెఫనుయొక్క సద్గుణములను గూర్చి వ్రాయుము ?

1. స్తెఫను కృపతోను, బలముతోను, విశ్వాసముతోను, పరిశుద్ధాత్మతోను జ్ఞానముతోను నింపబడినవాడై మంచి పేరు పొందెను. [అపొ. 6:3,5,8]

2. స్తెఫను అగపరచిన జ్ఞానమును, ఆత్మను వారెధిరింపలేక పోయిరి [అపొ. 6:10]

3. అబద్ధముగా నేరము మోపినప్పుడు స్తెఫను శాంతిగా యుండినందున, అతని ముఖము దేవ దూత ముఖమువలె యుండెను. .[అపొ. 6:15]

4, జనులు అతనికి విరోధముగా కోపముతో మడిపడి, అతని చూచి పండ్లుకొరికున సమయమందు అతడు దేవుని దర్శనము చూచువాడైయుండెను. [అపొ 7:56]

5. తనపై రాళ్లు రువ్వినవారిని క్షమించి, ప్రభువా, వారిమీద ఈ పాపము మోపకుము అని వారి కొరకు విజ్ఞాపన చేసి ప్రార్థించువాడై యుండెను. [అపొ. 7:60]

6. జనుల మధ్య గొప్ప అద్భుతములు, సూచక క్రియలు చేసెను.

**IX.** **నీతిబోధ :-** మనలను ద్వేషించువారిని హింసించువారిని మనము క్షమించి వారికొరకై మనము ప్రార్ధన చేయవలెను.

- - - - -